
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY

25 నయాపైసలు
10-9-58



అందని మ్రాని ఆకులు

ఫొటో: నందగోపాల్—హైదరాబాదు.


బాధను
ఆపి
లాభము
లేదు
దానిని
లాగివేయడానికి
అమృతాంజనము
వాడండి
అనుభవమే విజ్ఞానము!
అమృతాంజనము కోట్లకొలది జనులకు బాధనుంచి విముక్తి నిచ్చింది. ఈ అనుభవము యొక్క విలువను మీరే తెలుసుకోండి.
అమృతాంజనమునే వాడి చూడండి.
9 లో 7 రకాల బాధలను లాగివేస్తుంది.
అమృతాంజనము బాధలను లాగి వేస్తుంది. అమృతాంజనము 65 సంవత్సరములుగా పేరొందినది. తలనొప్పి, కీళ్ల నొప్పి మొదలైనవాటన్నిటికి అమోఘంగా పని చేస్తుంది. బాధగా ఉండేచోట మాత్రం వాడటంవల్ల అమృతాంజనం మీకేమాత్రం హాని కలిగించదు.
AMRUTANJAN
Pain Balm
Amrutanjan Limited
MADRAS · BOMBAY
అమృతాంజన్
లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1
కలకత్తా-1
AL. 58.2 TL
EVEREST

సంవత్సర చందా
రు. 13-0-0
విడిప్రతిక 25న.పై.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంపుటము 52
సంచిక 55
10-9-58

Founder : K. NAGESWARA RAO

విలంబి శ్రావణ బహుళ ద్వాదశి బుధవారం

విషయానుక్రమణిక

ఆంధ్ర రాజధానిలో నాటక ప్రదర్శనలు; ఒక సమీక్ష

★ ప్రవీణ్ ★



కుమారి లక్ష్మి

'భయం'లో మేనేజరు భార్యగా అద్భుతంగా నటించి ప్రేక్షకుల మన్ననలందింది. హైదరాబాదు పరిషత్తులో ఇదే పాత్రకు బహుమతి స్వీకరించింది.


ప్రేక్షకులు, విమర్శకులు—వీరు రెండు వేరు వేరు తరగతులకు చెందిన మనుష్యులని, ప్రేక్షకులు, సామాన్య ప్రేక్షకులు-చౌకబారు నాటకాలతో తృప్తిపడతారని, చౌకబారు విమర్శలు చేస్తారని, విమర్శకులనే వ్యక్తులు తమ మేధస్సుల అంతరాలలో నుంచి బ్రహ్మాండమైన విమర్శనా సూత్రాల పట్టికలు తెచ్చి, నాటకాల పొడవు వెడల్పులను కొలిచి, నిర్ణయాలు చేస్తారని ఆంధ్రదేశపు ప్రఖ్యాత నాటకకర్తలలో పేరు సంపాదించుకొన్న నటీనటులలో ఒక అభిప్రాయం ఉంది. తెలుగు నాటకరంగానికి ఈ అభిప్రాయం చేసిన, చేస్తూన్న నష్టం ఇంతా అంతా కాదు.

మెలోడ్రామాలు, ఫార్సులు చౌకబారు సాహిత్యంగా పరిగణించే మిత్రుల భావాలకు ఈ అభిప్రాయమే ప్రాతిపదిక. "అవి 'లోబ్రో' నాటకాలు; మేం 'హైబ్రోలం'" అంటూ ఈ మిత్రులు బాధాసర్పదష్టుల్లా మొహంపెట్టి.

విమర్శకులు ప్రతిపాదించే సిద్ధాంతాలు తరతరాల నాటకాల అనుభవాలపై ఆధారపడినవనడంలో సందేహం లేదు. ఈ ప్రాథమిక సిద్ధాంతాలను దృష్టిలో ఉంచుకోకపోతే ఉత్తమ నాటక రచన సాధారణ పరిస్థితులలో సాధ్యం కాదనడంలో కూడా సందేహం లేదు. కాని సిద్ధాంతాలు చరిత్రపై ఆధారపడినవి; నాటకాలు భవిష్యత్తును నిర్మించవలసినవి. తమ సిద్ధాంతాల పరిధిలోనికి రాని నాటకాలను నాటకాలుగా పరిగణించరు 'కంట్రాక్టు విమర్శకులు.' అరిస్టాటిల్ సిద్ధాంతాలపై ఆధారపడి షేక్స్పియర్ నాటకాలను త్రోసిరాజన్న విమర్శకులు, తుప్పుపట్టిన సిద్ధాంతాలను చేయూతగా తీసుకొని కీట్సు కవిత్వంపై ఎదురు నడిచిన సమీక్షకులు; "రంగస్థలంతో మాకు సంబంధం లేదు; మేము మేధావులం, కవులం" అంటూ మబ్బుల్లో ప్రయాణాలు చేస్తూ నాటకాలు రాసిన షెల్లీ, కీట్సు ఇత్యాదులు—ఇటువంటి పొరపాట్లు చేశారు. మనం మళ్ళీ ఈ పొరపాట్లు చేయవలసిందేనా?

నాటకరంగంలో విప్లవం రావాలి. నాటకకర్తలు, నటీనటులు తమ మనస్సుల చుట్టూ నిర్మించుకొన్న గోడలు బద్దలు కొట్టుకోనంతవరకు, నాటకీయులందరు తమ మనసుల అంతరాలను నిశితంగా పరిశీలించుకోనంతవరకు తెలుగు నాటకరంగానికి అభివృద్ధి లేదు. ఫ్లడ్ లైట్లు, స్పాట్ లైట్లు ప్రసరించవలసింది రంగస్థల వేదికపై కాదు; తెలుగు నాటకకర్తల మనస్సుల్లోని చీకటిపై.

ఇక్కడ ఒక్కమాట. ప్రేక్షకుల అభిప్రాయాలనే వేదంగా పరిగణించమని గాని, ప్రేక్షకుల మన్ననలందినదే ఉత్తమ నాటకమౌతుందని గాని పై వాక్యాలకు అర్థం కాదు. పరిషత్తు నాటక ప్రదర్శనలనుంచి పాఠశాలా విద్యార్థుల ప్రదర్శనల వరకు ప్రేక్షకులందరికీ సర్వజ్ఞతను ఆపాదించడం నా ఉద్దేశ్యం కాదు. "నా నాటకం బహుదొడ్డది; ప్రేక్షకుల మెదళ్ళు చెడ్డవి. లేకుంటే నా నాటకం



'భయం' నాటక ప్రదర్శనానికి అధ్యక్షత వహించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి ప్రసంగిస్తున్నారు

ఆంధ్రరాజధానిలో నాటక ప్రదర్శనలు

ఏంతో విజయం సాధించేది" అన్న దృక్పథం నాటక కర్తలు విడనాడాలి అన్నది మాత్రమే నా అభిప్రాయం.

గతవారం రాజధాని ప్రజలకు మూడు నాటకాలు చూసే అవకాశం కలిగింది; మూడు శ్రవ్యనాటికలు వినే అవకాశం కలిగింది. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ పక్షాన సరోజినీ నాయుడు హాలులో 16, 17, 18 తేదీలలో వరుసగా 'పాండవోద్యోగ విజయాలు', 'భయం', 'గయోపాఖ్యానం' నాటకాలు ప్రదర్శించబడ్డాయి. యూనివర్సిటీ విద్యార్థులకోసం ఆకాశవాణి నిర్వహించిన నాటకరచనా పోటీలో ద్వితీయ తృతీయ బహుమతులనందిన 'దృష్టి' 'పరిచయం' నాటికలు 18-వ తేదీ సాయంత్రం జూబిలీహాలులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమక్షంలో ప్రదర్శించబడ్డాయి. ఈ నాటికలను 19, 20వ తేదీలలో హైదరాబాదు, విజయవాడ కేంద్రాలు ప్రసారం చేశాయి. 21వ తేదీరాత్రి 'ఆకాశవాణి' హైదరాబాదు కేంద్రం 'మానవుడు' అనే జాతీయ కార్యక్రమ నాటకాన్ని ప్రసారం చేసింది.

ఆరు నాటకాలు. అందులో మూడు రంగస్థల నాటకాలు. మూడింట రెండు పౌరాణిక నాటకాలు; ఒకటి సాంఘిక నాటకం. మరి మూడు శ్రవ్యనాటికలు. అందులో ఒకటి ఊహామాత్ర విషయమైనది. మరొకటి హాస్యప్రధాన మయినది.

మృత్యుశయ్యపై పరున్న డాక్టరొకడు మైకంకమ్మిన క్షణాల్లో కాలంతో, మరణంతో, మృత్యువుతో వాదానికి దిగుతాడు. డాక్టరు కొబట్టి శాస్త్రజ్ఞుడికి, అతని భౌతికవాదానికి, హేతువాదానికి చిహ్నం ఈ మానవుడు. జాగ్రదవస్థలో నున్నప్పుడు క్షణక్షణానికి ఆసన్నమౌతూన్న మృత్యువును తలచుకొని మధనపడినా, మైకం కమ్మిన సమయంలో మానవునిలో తరతరాలుగా కరడుకట్టుకొని పోతూన్న దర్పాన్ని ప్రతిబింబిస్తూ మాట్లాడతాడు. కాలాన్ని, మరణాన్ని, మృత్యువుని మానవుడి బానిసలుగా వాదిస్తాడు. మరణం విషయంలో అతని వాదం, హేతువాద సాధారణ స్వరూపాన్ని బట్టి, సమంజసంగా కనబడ్డా, కాలం విషయంలో మృత్యువు విషయంలో అతని వాదన రచయిత మనసులో గందరగోళానికి చిహ్నంగా నిలుస్తుంది. "మానవుడు" ఆకాశవాణి ప్రసారం చేసిన ఉత్తమ నాటికలో ఒక్కటి. నేపథ్య సంగీతం చక్కగా ఉంది. దీనికి ప్రయోక్త అభినందనీయుడు. డాక్టరు, నర్సులు సంభాషణాపద్ధతి సముచితంగా ఉంది. మిగిలిన పాత్రలన్నీ ఈ స్థాయికి లేకగలిగినప్పుడు ప్రసారం దోషరహితంగా ఉండేది. హిందీనుంచి శ్రీ దండమూడి మహీధర్ చేసిన అనువాదం ఈ నాటిక. అనువాదకుడు మూలానికి అన్ని విధాలా న్యాయం చేకూర్చాడు.

రంగస్థల నాటకాలకున్న అవకాశాలు ప్రసార నాటికల కుండవు. రంగస్థల నాటకం ఎదుర్కొనే పరిమితులు కూడా ప్రసార నాటికకు లేవు. ప్రసార నాటిక ప్రకృతి విప్లవాత్మకమైన ప్రయోగాలను అనుకూలంగా ఉంటుంది. "మానవుడు" నాటికలో రచయిత వ్యక్తం చేసిన భావపరంపర ఎంత లోపభూయిష్టమైనా, ఉత్తేజకరమైన భావాల ఉనికికి సాక్ష్యంగా నిలబడుతుంది ఆ నాటిక. రంగస్థల నాటకాల అనుభవంపై దశాబ్దాలు, శతాబ్దాలక్రితం విమర్శకులు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ప్రసారనాటికలను బంధించవలసిన అవసరం లేదనడానికి "మానవుడు" నాటిక ఒక నిదర్శనం. మనుష్యులను మొదట ఆలోచించనివ్వండి. సరిగ్గా ఆలోచించడం తర్వాత నేర్చుకొంటారు.

'ఆకాశవాణి' హైదరాబాదు కేంద్ర ప్రయోక్తలు "మానవుడు" నాటికా ప్రసారంలో వ్యక్తంచేసిన నేర్పు "దృష్టి" నాటికలో కూడా వ్యక్తంచేసి బాగుండేది. యూనివర్సిటీ విద్యార్థులకొరకు అన్ని భాషల్లోను నాటకరచనా పోటీ జరిపింది ఆకాశవాణి. మొత్తం నలభై రెండు నాటికలు పోటీకి వచ్చినా, ప్రథమ బహుమతికి అర్హమైన నాటిక ఏదీ లేకపోవడంవల్ల, ద్వితీయ తృతీయ బహుమతులనే ప్రసాదించారు న్యాయమూర్తులు. న్యాయమూర్తుల సాహసానికి అభినందనీయులు. 18వ తేదీ సాయంత్రం జూబిలీహాలులో పెద్దల సమక్షంలో ద్వితీయ తృతీయ బహుమాన గ్రహీతలు, శ్రీయుతులు ఎనోక్, శ్రీ సి. నరసింహంగారలను ముఖ్యమంత్రి బహుమానా లందచేశారు. కార్యక్రమం ఏమిటో తెలియకుండానే, ముఖ్యమంత్రి ఆనాడు చేసిన ఉపన్యాసం ప్రేక్షకులకు "విస్మయానందాన్ని"-విస్మయ జనితమైన ఆనందాన్ని కలుగచేసింది. స్త్రీలు రంగస్థలంపై నటన ద్వారానే కాక 'మరే విధంగానైనా' ఆకర్షించగలరు అన్నారు ముఖ్యమంత్రి. ఆకస్మాత్తుగా ఈ విధంగా వెలడైన ముఖ్యమంత్రి హాస్యప్రియత్వానికి సభికు లందరు కిలకిలా నవ్వి తమ విస్మయానందాన్ని మరోసారి వెలిబుచ్చారు. ఆకాశవాణి సాంకేతికశాఖ సమర్థతవల్లనైతే నేం, జూబిలీ హాలు నిర్మాతల దూరదృష్టి వల్ల



చిలకమర్తి "గయోపాఖ్యానం" నాటకంలో ఒక దృశ్యం: గయుడు (శ్రీ పెమ్మారి శేషగిరిరావు) అర్జునుడిని (శ్రీ పులిపాటి) శరణువేడుకొంటున్నాడు



పాండవోద్యోగ ప్రదర్శనానంతరం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీకృష్ణ శ్రీ పీసపాటిని అభినందిస్తున్నారు

ఐతే నేం, 'దృష్టి' నాటకంలోని సంభాషణలను ప్రేక్షకులకు అందిచేయడానికి శబ్ద ప్రసారక యంత్రాలు నిరాకరించాయి. పాత్రధారులు చిన్నగా పలికిన పలుకులు వినరాలేదు, పెద్దగా పలికినవి ధ్వనులు ప్రతిధ్వనులు పోసుకొన్నాయి. అర్థం కాని నాటికను చూడలేక ప్రేక్షకులు హాలునుంచి బయటకు పోయారు. బయటచేరిన శాసనమండలి సభ్యులు, ఒకరిద్దరు మంత్రులు, ఉచ్చస్వరంలో, ఉచ్చస్వరాలలో, జాతీయ అంతర్జాతీయ రాజకీయ సింహావలోకనం ప్రారంభించారు. నాటికను వినడానికి నోచుకోలేని భవదీయుడివంటి వారు మరునాడు నాటికను రేడియోలో వినవలసి వచ్చింది. శబ్దప్రసార యంత్రాలను అవలకు నెట్టి ప్రదర్శించిన "పరిచయం" నాటిక చక్కగానే వినవచ్చింది.

వ్యక్తుల, వ్యక్తుల అభిప్రాయల సంఘర్షణ నాటక రచనకు పునాది. సంఘర్షణ పరిణామాలు జీవితాలలో దారుణంగా పరిణమిస్తే నాటకం విషాదాంతం ఔతుంది. ఈ విశాల విశ్వంలో మానవుడనబడే వ్యక్తి ఒక చిన్న ఒకటంక. తను చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ ప్రదక్షిణం చేసే ఈ ప్రపంచానికి వ్యక్తుల బాధలతో, తపనలతో నిమిత్తం లేదు. ఉదాత్తుడైన వ్యక్తి జీవితంలో విఫలుడైనప్పుడే అతని చుట్టూ ఉన్న వేలాది ప్రజలు వ్యథ చెందుతారు. వ్యక్తుల బలహీనతలు గొప్ప విషాదాంత నాటకాలకు ప్రాతిపదికలు కాలేవు. ఈ సంగతి విస్మరించి, బలహీనులైన వ్యక్తులతో శక్తివిహీనమైన సంఘటనలతో విషాదాంత నాటకం కేవలం 'మెలోడ్రామా'గా మారిపోతుంది. 'దృష్టి' నాటిక విషయంలో జరిగినదే ఇది. ఇతివృత్తంలో నవ్యత లేదు; విధానంలో అసలే లేదు–పలువురు పాశ్చాత్యులు తడవిన ఇతివృత్తాన్ని స్వీకరించిన రచయిత, తెలుగు వాతావరణానికి నాటికను అనువుగా చేయలేకపోయాడు. అశ్లీలమైన–దాదాపు అశ్లీలమైన–సంభాషణలను పరిహరించలేకపోయాడు. రచనలో అసంతృప్తి వల్ల కాబోలు పాత్రధారులు ప్రాణం లేకపోయారు. ధన్యుడు రమేష్ ఒక్క ఏడాది మాత్రం లండన్‌లో ఉండి, మూడు నెలలు మాత్రం కష్టపడి 'థీసిస్' పూర్తిచేస్తాడు! లండన్ నుంచి, జనతా ఎక్స్‌ప్రెస్‌పై, స్వగ్రామం చేరుకొని, స్వంత కారులో ఇంటికి వస్తాడు! రేడియో చేసిన ధ్వనులవి అట్టి కారేదో పాతకారనిపించిందనుకోండి, అది వేరే విషయం. డాక్టర్ సుగుణసంపన్నుడు, సమర్థుడు అని ముందు సూచిస్తాడు రచయిత. ఈ సూచనలో అంగీకరించలేక కాబోలు, 'డాక్టర్' పాత్రధారి దానిని హాస్యపాత్రగా స్వీకరించి నటించాడు. 'ఆకాశవాణి' సమర్థులని నిర్ణయించిన పాత్రధారులుండికూడా విఫలమైన నాటిక 'దృష్టి'.

'పరిచయం' నాటికను విజయవాడకేంద్ర నటీనటబృందం సమర్పించింది. శ్రీయుతులు రామన్న పంతులు, రామచంద్ర కాశ్యప, సింగరాజు నాగభూషణరావు, సూచి నేని ప్రభృతులు అందరూ చక్కగా నటించారు. ప్రసార నాటికకు అవసరంలేని కొన్ని వ్యర్థ భంగిమలు ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందడానికి నటీనటులు యత్నించడం విచారకరమే! కాని ఈ అనవసర భంగిమలను అవతలకు నెట్టి పరిశీలిస్తే, విజయవాడ నటీనటుల కంఠాలన్నీ భావాలను సునాయాసంగా వ్యక్తం చేశాయి. నటనకు వెనుక అంతులేని శ్రమ ఉంటుంది. ఈ శ్రమను, పరిశ్రమను, నటన దాచివేయగలిగిన నాడే అది ఉత్తమ మనిపించుకొంటుంది. ఉత్తమ నటుడు నటించినా అది నటనగా గోచరించదు. అది విజయవాడ బృందం గమనించింది. హైదరాబాదు కేంద్రంవారు గుర్తించాలి. హైబ్రోలు, లోబ్రోలు మరచిపోండి. కళ ప్రధానంగా గల నాటకరంగానికి అవి అప్రస్తుతం. ఈ విషయం గమనించకపోతే, స్వాభావిక నటనకు అలవడ్డ పాత్రధారిణుల, పాత్రధారుల నటనాపద్ధతికి కూడా అన్యాయం జరుగుతుంది.

'దృష్టి' నాటకంలో రచయిత అందరాని ఒక భావాన్ని అందుకోడానికి తపనపడి విఫలుడైనాడు. 'పరిచయం' రచయిత అందిన భావాన్ని చేతపుచ్చుకొని చక్కని రచన చేశాడు. 'పరిచయం' కేవలం ఒక 'ఫార్స్' అని, అది చౌకబారు రచన అని పరిహసించడం, అది మనలను మనం అవహేళన చేసుకోడం ఔతుంది. ఆంధ్రులకు హాస్యధోరణి అందరానిది అని ఒక ప్రతీతి. న్యాయమూర్తులు ఈ ప్రతీతిని నిజం చేయాలని యత్నించారేమో అనిపిస్తున్నది. హాస్యం అంటే మన కింత అపహాస్యం ఐతే ఎలా? 'హసించడాన్ని' సహించలేరా మన వారు?

పై వాక్యాలు మరొక్కసారి చదివాను. చదివితే ద్వితీయ బహుమతినందిన విద్యార్థి రచయిత రచనను విమర్శించడంలో అనవసర తీవ్రత వ్యక్తం చేశానేమో ననిపిస్తుంది. ఈ విమర్శ కేవలం సహృదయతా పూర్వకమైనది. అతడు చేసిన పొరపాట్లు ప్రసిద్ధాంధ్ర నాటక కర్తలు పలువురు చేసే పొరపాట్లే. అతడే పొరపాట్లను సరిదిద్దుకొంటే ప్రఖ్యాతి సార్జించగలరు.

ఆచార్య ఆత్రేయ పేరు వినని వారు నాటకీయులలో పలువురుండరు. ప్రతీ పరిషత్తు

(56-వ పేజీ చూడండి)

కూచిపూడి నాట్యం

ఢిల్లీలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలి

కూచిపూడి నాట్యం శాస్త్రబద్ధం కాదని కేంద్ర నాట్యసదస్సు ఢిల్లీలో చేసిన నిర్ణయం ఆంధ్రదేశంమీద పిడుగుపాటుగా భావించదగినది.

దేశంలో ఏ ప్రాంతమునకు ఆ ప్రాంతీయ భాష గలదు. ఈ భాషలు మాట్లాడునపుడు ఒకటి మధురముగ నుండును; మరొకటి వీర రస ముట్టిపడునట్లుండును; వేరొకటి లలితముగ జోలపాట పాడినట్లుండును. ఇట్లు ప్రతి భాషకును ఒక ప్రత్యేకత గలదు. ఈ భాషలన్నియూ పుష్టిగ పెంపొందవలసినదే.

భాషలవలెనే ఆంధ్రదేశమున "కూచిపూడి నాట్యం," మలబారున "కథకళి," ఉత్తరాదిన "మణిపూర్" నృత్యములు ప్రసిద్ధములు. తంజావూరు నాట్యము కూచిపూడినాట్యమునఒక భాగముగ ఇంతవరకు పరిగణించబడుచున్నది. కూచిపూడి నాట్య శాస్త్ర రచయిత తపస్సంపన్నుడగు సిద్ధేంద్ర యోగి. ఆయనే ప్రథమ నాట్యబృందమునకు ఆదిగురువు.

నాట్యశాస్త్ర అధ్యయనం, అభ్యాసం మతవిధిగా భావించి, నిత్యానుష్ఠానమును, శిష్టసంప్రదాయముగ నిర్వహించుచున్న గ్రామము భారతదేశమున కూచిపూడి ఒకటియే అనుట సత్యము. ఈ గ్రామము "భాగవతుల కూచిపూడి" అని ప్రసిద్ధి నొందినది. ప్రతి బ్రాహ్మణుడు ఉపనయనము రోజున కాళ్ళకు గజ్జెలుకట్టి లక్ష్యలక్షణ బద్ధముగ ఉపదేశికుడగు ఆచార్యుని కనుసన్నల సాహిత్య సంగీత విద్వాంసుల ఆశీర్వచనములతో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయమున స్వామివారిని విద్యాభిక్ష నర్థించి ఈ భరత నాట్య అభ్యాసమునకు జీవిత మంకితము చేయుట జరుగుచున్నది. ఇట్టి ఆచార మెచ్చటనైన గలదా? ఆంధ్రదేశమున ఒక్క భాగవతుల కూచిపూడియందే ఈ ఆచారము గలదు.

కూచిపూడి భరతనాట్య.శాస్త్రవేత్తలను, ఈ గ్రామమునకు మూడుమైళ్ళలోగల మొవ్వ గ్రామస్థుడు మువ్వ గోపాలుని భక్తుడు, మువ్వగోపాల పదకర్త క్షేత్రయ్యను తంజావూరు ప్రభువులు ఆదరించి ప్రోత్సహించినట్లు పెద్దవల్ల వింటాము. తంజావూరు ప్రభుత్వ ఆదరణలో అభివృద్ధి చెందిన కూచిపూడి భరతనాట్యమే, తమిళ నాడులో తంజావూరు భరత నాట్యముగ ప్రసిద్ధిచెందినది. ఈ కళాప్రవంతి రెండు పాయలై కూచిపూడి తంజావూరుపాయలుగ ప్రసిద్ధినొందినది. రెంటికి మూలము, జన్మస్థానము ఒకటే.

స్వరాజ్యము, స్వరాష్ట్రము వచ్చినవి. లలితకళల అభివృద్ధికై రాష్ట్ర, కేంద్ర సాహిత్య-సంగీత, నాట్యకళా పరిషత్తులు ఈ ప్రాచీనకళను, కళోపాసకులను ఉద్ధరించ గలవని గంపెడాశతో వుంటిమి. ఇట్టి స్థితిలో కేంద్రపరిషత్తులోని పెద్దలు ఢిల్లీలోని ఒక ప్రదర్శనమును తిలకించి కూచిపూడినాట్యం శాస్త్రీయమైనది కాదని నిర్ణయించిరట. అంత పత్రికలలో గగోలు! అనాదిసిద్ధమైన ఈ భరతనాట్యమును శాస్త్రీయమైనది కాదని నిర్ణయించుటకు తగిన శాస్త్రవేత్తలు ఈ అఖిలభారత అకాడమీయందు గలరా?

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య [ఎం. ఎల్. సి.]

వారు ఈ కూచిపూడినాట్య సంప్రదాయములను జీర్ణించుకున్నవారేనా? అయినచో ఢిల్లీ ప్రదర్శనలలో పాల్గొన్నవారు శాస్త్రబద్ధముగ నేర్వనివారని వారు భావించెయెడల, ఆంధ్రదేశంలో ఆంధ్ర అకాడమీ సలహా సంప్రదింపులతో ఈ నాట్యశాస్త్రములో పరిశ్రమచేయుచున్న పెద్దలను సమావేశ పరచి, తమకుగల సందేహములను వెలిబుచ్చి, వారినుండి సమాధానములను విని, లోపములే వున్నయెడల వాటిని తీర్చిదిద్ది, ప్రశస్తి జూపుటకు వీలులేనిపంథాన కళాక్షేత్రమునకు మెరుగులుదిద్దుట కేంద్ర పరిషత్తువారి విధి, ధర్మము అయివున్నది. తామే సర్వజ్ఞులము అనుకొని ఒక కలముపోటుతో తర తరాలనుండి వచ్చుచున్న కళారాధనను అశాస్త్రీయమని తీర్పునిచ్చిన ఈ పెద్దధోరణికి ఎంతయు విచారించుచున్నాను.

పెద్దలు పెద్ద తప్పులను చేయుదురు; చిన్నలు చిన్న తప్పులను చేయుదురు. అయితే, పెద్దలు తమ తప్పులను దిద్దుకొని తమ పెద్దరికమును నిలబెట్టుకొందురను లోకోక్తి గలదు కాన ఇప్పటికిని మించి పోయినదిలేదు. ఆంధ్రప్రదేశ్ కళాక్షేత్రమునకు, కళారాధకులకు, తద్వారా ప్రజానీకమునకు కలిగిన అన్యాయమును సరిదిద్దుటకుగాను ఢిల్లీ అకాడమీవారిని, కూచిపూడి సంప్రదాయసిద్ధమైన నాట్యశాస్త్రములో పరిశ్రమచేయుచున్న పెద్దలను హైదరాబాదులో సమావేశపరచి ప్రదర్శనలు, చర్చలు సాగించి, ఆంధ్ర కళాలక్ష్మి భవిష్యత్తుకు రూపులు దిద్దవలసినదిగా రాష్ట్ర అకాడమీ పెద్దలను—ముఖ్యముగా అధ్యక్షులగు కళారాధకులు ఆర్. బి. రామకృష్ణ రాజుగారిని—ప్రార్థించుచున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమును ఇందులకు తగిన చర్య తీసుకోవలసినదిగా అర్థించుచున్నాను. ★



శ్రీకాకుళంజిల్లా మురపాకలో హైస్కూలు భవన నిర్మాణానికి భూరివిరాళం ఇచ్చిన శ్రీ గుంట్కు అప్పల నరసింహులు. వీరి విగ్రహాన్ని పాఠశాల భవనంలో స్థాపించారు.

ఆంధ్రసచిత్రవారపత్రిక బాలల సంఘం

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 1958 జులై 1-వ తేదీ నుంచి 'బాలలసంఘం' స్థాపించాము. జులై 1-వ తేదీ నాటికి 15 సంవత్సరాలవయస్సు నిండని, ఐదేళ్ళ వయస్సుకు తక్కువ గాని ప్రతి తెలుగుబాలుడూ, బాలికా సభ్యత్వం పొందవచ్చు. సభ్యత్వానికి రుసుమేమీ చెల్లించవలసిన పనిలేదు. తెలుగు బాలబాలిక లందరూ వెంటనే సభ్యులుగా చేరి సచిత్ర వారపత్రిక అప్పుడప్పుడు నిర్వహించే చిన్న చిన్న పోటీలలో పాల్గొని "సంఘం" ఆశయాలను జయప్రదం చేయడానికి సహాయపడతారని ఆశిస్తున్నాము.

గమనిక

పదకొండు మొదలు 15 సంవత్సరాలవరకూ వయస్సుగలవారిని 'A' వర్గంగానూ, ఆరు మొదలు 10 సంవత్సరాల వయస్సువరకూ గల వారిని 'B' వర్గంగానూ విభజించడం జరుగుతుంది

ముఖ్య విషయాలు

సభ్యులుగా చేరదలచిన బాలబాలికలు చేయవలసిం దొకటే. దీనితోపాటు ఒక సభ్యత్వపు దరఖాస్తును ముద్రిస్తున్నాము. అందులోని ఖాళీస్థలాలను మీ వివరాలతో జాగ్రత్తగా నింపి (కొట్టివేతలు, తుడుపులు వుండకూడదు.) ఆ అచ్చు దరఖాస్తును చక్కగా కత్తిరించి కవరులో:

సంపాదకుడు,

ఆంధ్ర పత్రిక సచిత్రవారపత్రిక,

తంబుచెట్టివీథి, మద్రాసు-1.

అనే చిరునామాకు పంపాలి. కవరుమీద వెనుకవైపు "సచిత్ర వారపత్రిక బాలల సంఘం" అని స్పష్టంగా వ్రాయాలి. మామూలు కాగితాలమీద వ్రాసిపంపే దరఖాస్తులను స్వీకరించము.

ఒక్కొక్క దరఖాస్తుమీదా ఒక్కొక్క సభ్యుని, లేదా, సభ్యురాలి పేరుమాత్రమే వుండాలి. సభ్యత్వపు దరఖాస్తును సచిత్ర వారపత్రికలో సాధ్యమైనంతవరకు వారం వారం ప్రచురిస్తుంటాము.

సభ్యులుగా చేర్చుకున్నట్లు ఒక్కొక్కరి పేరా విడివిడిగా ఒక్కొక్క సభ్యత్వపు కార్డును పంపుతాము. ఆ కార్డుమీద సభ్యత్వ క్రమాన్ని సూచించే ఒక సంఖ్య వుంటుంది. ముందు ముందు సభ్యులుగాని, సంఘంగాని జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలలో ఆసంఖ్యను ఉదహరిస్తూండడం జరుగుతుంది.

పదిహేనేళ్ళ వయస్సుపది పూర్తికాగానే, ఆతేదీతో బాలల సంఘంలో సభ్యత్వం దానంతటదే రద్దయిపోతుంది.

లక్ష్యాలు

(1) సభ్యులుగాచేరే బాలబాలికలను ఆరుమొదలు పదేళ్ళవరకూ ఒక వర్గంగానూ, (B), పదకొండు మొదలు పదిహేనేళ్ళ వరకూమరొకవర్గంగానూ (A), విభజించి ఉభయ వర్గాలకూ విడివిడిగా అప్పుడప్పుడు రెండురకాల పోటీలు నిర్వహించి ప్రథమశ్రేణిలో నెగ్గేవారికి మాకుతోచిన బహుమతుల నివ్వడం. (ఈ విషయంలో పోటీనిర్వహణకర్తలదే తుదినిర్ణయం)

(2) సభ్యులలో వారివయస్సుకు తగినట్లుగా రచనాసక్తినీ, పఠనాసక్తినీ, కళాభిమానాన్నీ యథాశక్తి పెంపొందచేయడం.

(3) చిత్రలేఖనం, నృత్యం, అభినయం, గాత్రం, వీణ, వయొలిన్ మొదలయిన లలితకళలలోనూ, వ్యాయామక్రీడలలోనూ ప్రత్యేక అభిరుచీ, ప్రవేశం కనబరిచే బాలబాలికలను బహుమతులద్వారానూ, తదితర విధంగానూ ప్రోత్సహించడం.

(4) ఏ ప్రాంతంలో నివసిస్తున్నవారైనప్పటికీ తెలుగు బాలబాలిక లందరిమధ్యా స్నేహసమైక్యభావాలను పెంపొందజేయడం.

(5) ఉన్నత పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఉచిత విద్యార్థివేతనాలను బహూకరించడం. (దీనికి సంబంధించిన వివరాలను ముందుముందు ప్రకటిస్తాము.) ★

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బాలల సంఘం

[సభ్యత్వపు దరఖాస్తు]

GROUP

A లేక B

సభ్యుని (సభ్యురాలి) పూర్తిపేరు (విడివిడి అక్షరాలలో) ....

పుట్టినతేదీ, నెల, సంవత్సరం : జులై 1 నాటికి వయస్సు — ఏండ్లు : నెలలు :

తండ్రి, లేక, సంరక్షకుని పూర్తి పేరు : ....

ఊరిపేరు, జిల్లా, తాలూకా, పోస్టు [వీథి: నెంబరు] ....

* చదువుతున్న తరగతి, లేక, ఫారము : ....

పాఠశాల పేరు : ....

ప్రధానోపాధ్యాయునిపేరు (తెలిస్తే) : ....

ఆర్యా :

ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలల సంఘములో నన్ను సభ్యునిగా/సభ్యురాలుగా చేర్చుకొన ప్రార్థన. పైన వ్రాసిన విషయాలన్నీ యదార్థములు.

ఇట్లు

[తేదీ : -1958]

(సంతకము)

* పరా : ఏ పాఠశాలలోనూగాక ఇంటివద్దనే ట్యూషన్ చెప్పించుకొనే బాలబాలికలు కూడా సభ్యులుగా చేర 'చదువుతున్న తరగతి' అనే విషయానికి ఎదురుగా 'ప్రైవేట్ స్టడీ' అని వ్రాయాలి.

సంచిక: **10-9-58** | ఈ దరఖాస్తు **13-9-58** నాటికి మాకు చేరాలి

★ కొందరు సభ్యుల పేర్లు ★

1. వెలగపూడి కోటేశ్వరరావు (విజయవాడ) 2. దామెర్ల లక్ష్మి (కలకత్తా) 3. కొలియారి బాబూరావు (ఏలూరు) 4. మాడుగుల అన్నపూర్ణాదేవి (గంగలకుర్రు తూ. గో. జిల్లా 5. వాసు రామచంద్రరావు (ఏలేశ్వరం తూ. గో. జిల్లా) 6. వి. వి వి. ఎస్. ఎస్. నారాయణమూర్తి (పలాసా శ్రీకాకుళంజిల్లా) 7. కట్టమూరి పులాజీ (విజయనగరము) బచ్చు స్వరాజ్యలక్ష్మి (తెనాలి) 9. గాదిరాజు రామకృష్ణంరాజు (గొల్లలకోడేరు ప. గో. జిల్లా) 10. కె. లక్ష్మిబాయి (మద్రాసు 21) 11. గుడిపాటి వరసయ్య (హైదరాబాదు) 12. దాసం సత్యనారాయణమూర్తి (పిఠాపురం తూ. గో. జిల్లా) 13. వి. వెంకటరామశాస్త్రి (బందరు) 14. బత్తినేని జగదీస్ (హైదరాబాదు) 15. చంద్రగిరి రామచంద్రారెడ్డి (కత్తెరపల్లి చిత్తూరు జిల్లా) 16. కందాళై అలివేలమ్మ (దొంతవరము ప. గో. జిలా) 17. వాడ్రేవు వెంకటేశ్వరరావు (విశాఖపట్నం) 18. దువ్వూరి శ్రీనివాసరావు (కాకినాడ) 19. గరికపాటి రామమోహన్‌రావు (గుంటూరు) 20 పరసా రామారావు (కొర్లపాటివారిపాలెం అమలాపురం తాలూకా.)

21. కనమర్లపూడి వెంకటరామబ్రహ్మం (తెనాలి, గుంటూరుజిల్లా) 22. గార్లపాటి వెంకటరమణ (మచిలీపట్నం) 23. కె. రాజేశ్వరి (మదరాసు 21) 24. చెన్నుపాటి సీతాకుమారి (నూజివీడు క్రిష్ణాజిల్లా) 25. తుమ్మల గంగావరప్రసాద్ (గుంటుపల్లి ప. గో. జిల్లా) 26. పున్నమరాజు వరదరాజు (అమలాపురము తూ. గో. జిల్లా) 27. బాదర్వాడ కృష్ణరాజు (గుండుగొలను ప. గో. జిల్లా) 28. కొండూరు లక్ష్మినారాయణ (ఉత్తరావల్లి (శ్రీకాకుళంజిల్లా) 29. పోలవరపు కృష్ణమూర్తి (రేపల్లె, గుంటూరుజిల్లా) 30. బి. ప్రతాపశింహ (మదరాసు 1) 31. బి. కాంచన (మదరాసు-1) 32. కొత్తపల్లి శశిబాబు (పెనమలూరు, క్రిష్ణాజిల్లా) 33. నడిమింటి రామచంద్రరావు (విశాఖపట్నం) 34. వంకాయల వెంకటరత్నం (నూడికలస, విశాఖజిల్లా) 35. చిత్రపు వెంకటరమణ (విజయవాడ) 36. మహమ్మదు జమాలుద్దీన్ (నిర్మల్, ఆదిలాబాదుజిల్లా) 37. కొక్కెరాల బసవరమణయ్య (పేటేరు, గుంటూరు జిల్లా) 38. ఎ. కస్తూరి రంగనాథరావు (ఏలూరు) 39. కె. సువర్ణలత (హైదరాబాదు) 40. కొదమహాదేవ ప్రసాదాచార్యులు (కొమరవపుకోట. ప. గో. జిల్లా)

41 బులుసు వెంకట క్రిష్ణశర్మ (బరంపురం, గంజాంజిల్లా) 42 శ్రీపాద భగవత్సుందరి (విశాఖపట్నం) 43 మాగంటి వేదవతి (విజయవాడ) 44 మల్లంపల్లి నాగరాజకుమారి (పమిడిముక్కల, కృష్ణాజిల్లా) 45 పెనుమర్తి శచీవిజయ (ముప్పాళ్ళ గుంటూరు జిల్లా) 46 తోలేటి సుబ్బలక్ష్మి కల్పవల్లి (పెనుగొలను కృష్ణాజిల్లా) 47 మద్దిపట్లమోహనరావు (భీమడోలు ప. గో. జిల్లా) 48 కొల్లారత్నకుమారి (దేవగుప్తము అమలాపురం తాలూకా) 49 రాచపూడి మేనకాదేవి (విజయవాడ) 50 ఉపాధ్యాయుల కృష్ణమూర్తి (హైదరాబాదు) 51 భాస్కరకుమార్ (అనంతపూర్) 52 పి. ఆర్. గిరిజామణి (కోయిలకుంట్ల కర్నూలుజిల్లా) 53 కాకరాల బేబీసరోజినీదేవి (రామాపురం, కృష్ణాజిల్లా) 54 పోంభట్ల భాస్కరమ్మ (విజయవాడ) 55 ఎస్. వివేకానందమూర్తి (విజయవాడ) 56 మూడుగుల గురుప్రసాద్ (న్యామద్దలఅనంతపురంజిల్లా)57 పెమ్మరాజు అలివేలు మంగ (ఉండి. ప. గో. జిలా) 58 పన్నాల రాధాకృష్ణవేణి (బందరు) 59 ఆదిభట్లరమాదేవి (మద్రాసు) 60 సి. నాగనాథం (బోధన్. నిజామాబాదుజిల్లా)

61. సి. స్వర్ణకుమారి (మద్రాసు-1) 62. ఎస్. వి. జయవంతి (హైదరాబాదు) 63. కె. ఎన్. సుభాష్ (చిత్తూరు) 64 కె. ఎన్. భారతి (చిత్తూరు) 65. కె. ఎన్. గీతాబాయి (చిత్తూరు 66. కోనేటి జ్యోతి (తిరుత్తణి) 67. సర్వేపల్లి సుబ్బారావు (సర్వేపల్లి, నెల్లూరుజిల్లా) 68. కొల్లి ప్రసాదరావు (తిరుపతిపురం ప. గో. జిల్లా) 69. బొడ్డుపల్లి వెంకటప్పయ్యశాస్త్రి (వెదుళ్ళపల్లి, గుంటూరుజిల్లా) 70. టి. ఎస్. రాజయ్య (మదనపల్లె (చిత్తూరుజిల్లా) 71. తుల్లూరి వెంకటరావు (క్రిష్ణాపురం ఖమ్మంమెట్టుజిల్లా) 72. విశ్వనాథం వెంకటవనజ (బందరు) 73. ఇజ్జిరౌతు సీతారాము (కోమటిపల్లి) శ్రీకాకుళంజిల్లా) 74. ములుగుట్ల వెంకటచక్రవర్తి (ఏలూరు) 75. మలిశెట్టి నాగమల్లేశ్వరయ్య (ఆకుమల కర్నూలు జిల్లా) 76. పిండిప్రోలు రాజేశ్వరి (కోమటిపల్లి శ్రీకాకుళంజిల్లా) 77. కె. ఎన్. కస్తూరిబాయి చిత్తూరు) 78. డి. హరిగోపాలక్రిష్ణారావు (సికింద్రాబాదు) 79. సి. హెచ్. మాధవరావు (బోధన్, నిజామాబాదుజిల్లా) 80. పున్నమరాజు వినాయక వెంకటరామదాసు (అమలాపురం తూ. గో. జిల్లా).

81 పి. చక్రపాణి (హైదరాబాదు) 82 కుందేటి సుబ్బరామలక్ష్మి (పేరాల బాపట్ల తాలూకా) 83 కిడాంబి ప్రమీల (గుంటూరు) 84 ఎస్. భానుమూర్తి (కాళహస్తి చిత్తూరుజిలా) 85 కొండిపర్తి భవాని (కిషన్‌పురా హనుమకొండ వరంగల్ జిల్లా) 86 పొట్టా మీననాథగుప్త (రాజాం, శ్రీకాకుళం జిల్లా) 87 కోనేటి శ్యామల (తిరుత్తణి) 88 కుమారి మోహన (ఖర్గపూర్ మిడ్నాపూర్ జిల్లా) 89 గొల్ల జయకృష్ణకుమారి (గుంటూరు) 90 గబ్బిటసత్య లక్ష్మిదేవి (తేలప్రోలు క్రిష్ణాజిల్లా) 91 శివరామ ఉపాధ్యాయ (విజయనగరం) 92 చాపరాల రణసేన్ (గుడవల్లేరు, కృష్ణాజిల్లా) 93 మేడవరపు విజయలక్ష్మి (బొమ్మిడి, ప. గో. జిల్లా) 94 మాదిరాజు రామలింగేశ్వరరావు (తెనాలి) 95 పున్నవ ప్రమీలాకుమారి (విజయవాడ) 96 ఆవంత్స వెంకటనరశింహారావు (హైదరాబాదు) 97 చిత్రపు విజయలక్ష్మి (తణుకు, ప. గో. జిల్లా) 98 కొండిపట్ల చంద్రశేఖరరావు (బందరు) 99 ఎమ్. ఫణీంద్రప్రసాద్ (విజయవాడ) 100 సుదర్శన్ రెడ్డి (హైదరాబాదు.)

101. మక్కడ ప్రభాకరరావు (మద్రాసు) 102. కోతా బుచ్చిరాంరెడ్డి (జక్కేపల్లి, ఖమ్మంజిల్లా) 103. చాపరాల రాణి (గుడ్లవల్లేరు క్రిష్ణాజిలా) 104. కోలవెన్ను సునందకుమారి (విజయవాడ) 105. చల్లా వెంకటరత్నం (కంభం. కర్నూలు జిల్లా) 106. చెరుకుపల్లి రాజ్యలక్ష్మి (అగిరిపల్లి, క్రిష్ణాజిల్లా) 107. శ్రీపెరుంబుదూరు శేషకుమారి (తాడుకాయ, క్రిష్ణాజిల్లా) 108. ఐ. అప్పారావు (కమ్మంమెట్టు) 109. వి. అరుణ (ఆవడి) 110. వి. మురళి (ఆవడి) 111. శోభారాణి (హిమయత్ నగర్, హైదరాబాదు) 112. మన్నవ హనుమాయమ్మ (విజయవాడ) 113. చింతలపాటి చెంచురామశర్మ (కొలూరు గుంటూరు జిల్లా) 114. ఈదరపావన వెంకటేశ్వర మిత్ర (ఏలూరు) 115. యాపావత్తం, హరిప్రియ (పొద్దుటూరు, కడపజిల్లా) 116. పైతరశకుంతల (నిజామాబాద్) 117. జి. వి. హరినాథ్ బాబు (విజయవాడ) 118. కె. శకుంతల (భిక్నూర్ నిజామాబాద్ జిల్లా) 119. క్రా శ్యామలాదేవి (యలమంచిలి విశాఖజిల్లా) 120. జమ్మి రవీంద్రనాథ్ (పెద్దాపురం తూ. గో. జిల్లా,)

127. చల్లా సీతారామశాస్త్రి (విజయవాడ) 122. కొల్వ వీరబ్రహ్మం (కంభం కర్నూలుజిల్లా) 123. హోవళిగి సుందరి (ఏలూరు) 124. ఘంటసాల విజయకుమార్ (మద్రాసు-17) 125. పార్నంది వెంకటప్రసాదరావు (అల్లిపురం, వాల్తేరు, విశాఖ జిలా) 126. పరిటాల వాసుదేవరావు (హైదరాబాదు) 127. నంద్యాల సుబ్బలక్ష్మి

(బందరు) 128. ఎస్. ఆచార్యక్రిష్ణ (మరిపెడ వరంగల్ జిల్లా) 129. కుమ్మమూరు ...ద్యులత (హైద్రాబాదు) 130. దేవులపల్లి జయదేవ్ (అగిరపల్లి క్రిష్ణాజిల్లా) 131. యం. జయంతి (మద్రాసు) 132. పుర్రింకల శివకుమార్ (విజయవాడ) 133. శాఖమూరి శోభ (హనుమకొండ వరంగల్లుజిల్లా) 134. కొమరాజు సదాశివప్రసాదరావు (విజయవాడ) 135. సిద్ధాంతం ప్రకాశరావు (నవ...ండ్రవాడ తూ. గో. జిలా) 136. యల్లా ...కోస్యుల హరగోపాల్ (అమలాపురం తూ. గో॥ జిల్లా) 137. ఎస్. ...బీరుదాసు (విజయవాడ) 138. కొసగంటి సువర్ణలత (హైద్రాబాదు) 139. కొడాలి సుబ్రహ్మణ్యం (పోతునూరు ప. గో. జిల్లా) 140. బోయనపల్లి ...రంగనాయకి (గుంటూరు).

141. చెల్లపిల్ల రామమూర్తి శాస్త్రి (నర్సారావుపేట; గుంటూరుజిల్లా) 142. విష్ణుభొట్ల వెంకటరామశాస్త్రి (బందరు) 143. ఇనుమర్తి రామక్రిష్ణారావు (రాజమండ్రి) 144. కోలా వెంకటసుబ్బాయమ్మ (నందిపాడు, గుంటూరుజిల్లా) 145. మావులేటి కాళీదేవి (గుండుగొలను, ప.గో. జిల్లా) 146. గోవాడ మాలతీదేవి (మచిలీపట్నం) 147. కొల్లిసాయిలీల (పెదపనగల్లు, క్రిష్ణాజిలా) 148. పింగళి వెంకటరమణారావు (ఈమని గుంటూరుజిల్లా) 149. పోలుదాసు సీతారామాంజనేయబాబు (చీరాల, గుంటూరుజిలా) 150. బొబ్బిళ్లపాటి సత్యవతి (కోనాయపాలెం క్రిష్ణాజిల్లా) 151. రాయప్రోలు శ్రీనివాసశర్మ (నెల్లూరు) 152. పున్నమరాజు సూర్యకుమారి (అమలాపురం) 153. పాలపర్తి దుర్గాప్రసాద్ (వరంగల్) 154. చెలంకూరి శ్రీరామారావు (వాల్తేరు) 155. మర్ల బాపూజీ (కాకినాడ) 156. కూరాళ్ల కేశవగుప్త (గుడివాడ-క్రిష్ణాజిల్లా) 157 మొవ్వా సాయిబాబు (వరహాపురం-గుంటూరుజిలా) 158. జె. జ్యోతి (హైద్రాబాదు) 159. బి. పృధ్వీరాజ్ (పల్లెపాడు మహబూబ్ నగర్ జిల్లా) 160. సంకేపల్లి ప్రతాప్ రెడ్డి (తిరుమలగిరి, నల్లగొండజిల్లా).

161. కిలారి ఝాన్సీరాణి (బుర్రిపాలెం గుంటూరుజిల్లా) 162. జి. రఘురామశర్మ (విజయవాడ) 163. ప్రభల సుబ్రహ్మణ్యశర్మ (వైరా ఖమ్మంజిల్లా) 164. డి. బాలా త్రిపురసుందరి (గూడూరు, నెల్లూరుజిల్లా) 165. కటకం శ్రీరాములు (పెనుగంచిప్రోలు క్రిష్ణాజిల్లా) 166. బుద్ధిరెడ్డి రామారావు (శ్రీకాకుళం) 167. ఎ. ఉదయశంకర్ శర్మ (తాడిపత్రి, అనంతపురంజిల్లా) 168. సమ్మెట భాగ్యశ్రీ (మద్రాసు. 7) 169. వామదేవు (మదనపల్లె చిత్తూరుజిల్లా) 170. పోణంగి రాధా రామకృష్ణమూర్తి (కొవ్వూరు ప.గో. జిల్లా) 171. బచ్చుపూర్ణేశ్వర ప్రసాద్ (మదరాసు-18) 172. వలివేటి ఆదిలక్ష్మి కామేశ్వరి (కాజ, గుంటూరుజిల్లా) 173. గంధం లక్ష్మీనారాయణ (జడచర్ల మహబూబ్ నగర్ జిల్లా) 174. తాడేపల్లి సీతారామశాస్త్రి (విజయవాడ) 175. నాళం వేణుగోపాల్ (కాకినాడ) 176 కన్నెగంటి లక్ష్మీకుమారి (ఈమని గుంటూరుజిల్లా) 177. ఓలేటి వెంకటాచలపతి (మదనపల్లె చిత్తూరు జిల్లా) 178. ముత్యాల కనకాంబ (కడియం తూ, గో. జిల్లా) 179 కొత్తకోలు వెంకటేశ్వరెడి (మహబూబ్ నగర్) 180. రంగిశెట్టి జయసూర్య (ప్రత్తిపాడు గుంటూరు జిల్లా.)


181. ఎమ్. చంద్రశేఖర్ (నరసన్నపేట శ్రీకాకుళం జిల్లా) 182. శీరం వెంకట ప్రేమనాథ్ (విజయవాడ) 183. అంగర వెంకట్రావు (విజయవాడ) 184. పట్టిపుల్లు త్రినాధ వెంకటసత్యనారాయణ (తాడేపల్లిగూడెం ప. గో. జిలా) 185. పెమ్మరాజు శ్రీ వెంకటసుబ్బారావు (ఉండి ప. గో. జిల్లా) 186. యమ్మనూరి ప్రియంవద (దాసిరెడ్డిపల్లె కడపజిల్లా) 187. కంచపు కస్తూరిబాయి (ఒంగోలు గుంటూరుజిల్లా) 188. బచ్చు సూర్యసుబ్రహ్మణ్యం (ముక్కామల తూ. గో. జిల్లా) 189. రామడుగుధవాని (గుంటూరు) 190. విట్టల క్రిష్ణమూర్తి (హైద్రాబాదు) 191. డి. ప్రేమరత్న (తరిగొండ చిత్తూరుజిలా) 192. మామిడిపూడి కస్తూరి (సికింద్రాబాదు) 193. షేక్ రహమత్ బీబి (కొ. గూడెం. కర్నూలు జిల్లా) 194. ధూళిపూడి భానుమతి (కాకినాడ) 195. రామాయణం సుబ్బారావు (కాకినాడ) 196. మండుల రమేష్ (కొవూ

(46- వ పేజీ చూడండి)

మీ సౌందర్యమే మీకు భూషణము...

మీ ముఖమును మృదువుగా మరియు మనోహరముగా ఉంచు

కొనుటకు పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును వాడండి!



తేలికైన మరియు మంచువలెనున్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ చర్మమునకు రక్షణనిచ్చి దానిని చక్కగా మరియు మనోహరముగా ఉంచుతుంది. పాండ్స్ వ్యానిషింగ్ క్రీము జిగురుగా ఉండదు. అది రాసుకొన్న మరు క్షణములోనే కనపడకుండా పోతుంది మరియు దానిని పౌడరు అద్దుకొనే ముందు వాడితే పౌడరును గంటల తరబడి అంటుకొని ఉండేలా ఉంచుతుంది.

చర్మమును శుభ్రపరచే క్రీమ్

ప్రతి రాత్రి మీ ముఖమునకు పాండ్స్ కోల్డ్ క్రీమును రుద్ది రాసుకోండి. అది చర్మమును పూర్తిగా శుభ్రపరుస్తుంది మరియు చర్మములోని సూక్ష్మ రంధ్రములు పొడిగా అగుటను అడ్డుటయే కాక చర్మముయొక్క మృదుత్వము పోకుండా కూడ కాపాడుతుంది.




ఉచిత పుస్తకము

"Lovelier with Pond's" అనె సౌందర్యమును గురించిన ఇంగ్లీషు పుస్తకము కావాలని వ్రాయండి. దానిలో ముఖవర్చస్సు మరియు సౌందర్య రక్షణను గురించి ఎన్నో ఉపయోగకరమైన సలహాలు ఉన్నాయి. 25 నయాపైసల తపాలా బిళ్లలు పంపుతూ ఈ ఎడ్రసుకు వ్రాయండి : పి. ఓ. బాక్సు 1612, డిపార్టుమెంట్ 28 వి, బొంబాయి 1.

చీస్‌బ్రా-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపింపబడినది)

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ



కేంద్ర ప్రభుత్వ ఆహార విధానం


రాజధానిలో ఇటీవల ప్రధానంగా చర్చింపబడిన సమస్య ఆహారసమస్య. భారతదేశంలో ఏటేటా అధికమవుతున్న జనాభాకు ఆహారం సప్లయిచేయటం అంతకంతకు కష్టమైపోతోంది. ఆహారం సరఫరామీద గాని, ఆహారోత్పత్తిమీదగాని కేంద్రప్రభుత్వానికి అధికారంలేదు. నిజానికి ప్రజలకు ఆహారం సరఫరాచెయ్యాల్సిన బాధ్యత రాజ్యాంగరీత్యా రాష్ట్రప్రభుత్వాలది. రాష్ట్రాల అధికారంక్రిందికి వచ్చేశాఖలకు సంబంధించినంతవరకూ కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొనే వీలులేదు. కాని కేంద్రశాఖలు ఒకరకమైన సామ్రాజ్యవాదం అనుసరిస్తున్నాయి. దీనివల్లనే ఇబ్బందులన్నీ కలుగుతున్నాయి. "అధికారాన్ని, సామ్రాజ్యాన్ని విస్తరించుకోవటాన్నే" సామ్రాజ్యవాదం అంటారు. ఈ విధానాన్ని అనుసరించి కేంద్రశాఖలు ఎప్పుడో 1921 లోనే రాష్ట్రాలకు అప్పగించబడిన విషయాల్లో అధికారం విస్తరించుకుంటూ తమ సామ్రాజ్యాన్ని వ్యాపింపజేసుకుంటున్నాయి.

విద్యావిషయం తీసుకుంటే — 63-వ సూత్రం, 46-వ సూత్రం నిర్వచిస్తున్న దాన్ని బట్టి—ఢిల్లీ, బెనారస్, అలీఘర్ విశ్వ విద్యాలయాలకు, జాతీయ ప్రాధాన్యం కలిగినవని పార్లమెంటు ప్రకటించిన ఇతర విద్యాలయాలకు, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా గాని, కొంత గాని ధనసహాయం చేస్తున్న వైజ్ఞానిక, సాంకేతిక విద్యాలయాలకు ధనసహాయం చేసేంతవరకే కేంద్ర ప్రభుత్వానికి జోక్యం ఉన్నది.

అయితే రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర విద్యాశాఖ యూనివర్సిటీ విద్యకే కాదు, సెకండరీల ప్రైమరీ విద్యకుకూడా, ధనసహాయం చేస్తోంది. రాజ్యాంగాన్ని తయారుచేసి దానిపై సంతకాలు పెట్టిన మూలపురుషులే ఇలా రాజ్యాంగ సూత్రాల్ని ఉల్లంఘిస్తున్నారు.

ఇదే విరుద్ధం ఆహార వ్యవసాయ రంగానికికూడా వర్తిస్తుంది. రాష్ట్రప్రభుత్వాల అలసతకు, ఆహారం సరఫరా విషయంలో వాటి నిర్లక్ష్యానికి కేంద్ర విధానమే కారణం.

కేంద్రప్రభుత్వం అనేక రకాలుగా ధనసహాయం చేస్తోంది. వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి అధికాహారోత్పత్తి గ్రాంట్లు మంజూరు చేస్తోంది. వర్షాలు లేకపోతే గ్రాంట్లు, వర్షాలు ఎక్కువ కురిసే గ్రాంట్లు; ధరలు ఒక స్థాయిని దాటిపడిపోతే గ్రాంట్లు, ధరలు ఒక స్థాయిదాటి పెరిగితే గ్రాంట్లు—ఇలాగ ఎన్నో రకాలుగా గ్రాంట్లు ఉన్నాయి. ఏదో సాకు చెప్పి, ఏదో మిషమీద రాష్ట్రప్రభుత్వాలు ఎంత కావలిసేఅంత కేంద్రంనుంచి తెచ్చుకోగలిగినప్పుడు ఇక రాష్ట్రాలకు ఏం శ్రద్ధ ఉంటుంది? అలాగే రైతు ఏది కావలిసే అది పని చేయకుండానే తెచ్చుకో గలిగినప్పుడు కష్టపడి ఎందుకు పని చేస్తాడు? పనిచేస్తేనేకాని జీతండబ్బులు రావనే పరిస్థితిపోయింది. జీతం ప్రతి వాడికీ ప్రాథమికహక్కు; పని చెయ్యటం చెయ్యకపోవటం మాత్రం పనివాడిఇష్టం. అలా తయారైంది పరిస్థితి.



'హాస్యబ్రహ్మ'

శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు అగస్టు 28 వ రాజమండ్రీలో పరమపదించారు.

కేంద్రశాఖల ఈ సామ్రాజ్య వాదం రాష్ట్రాలకు బాగానేఉంది. రైతు కష్టపడి పండించవలసినదాన్ని కేంద్రంనుంచి తెచ్చుకుని రాష్ట్రప్రభుత్వ శాఖలు వోటర్లదగ్గర తమ పలుకుబడిని పెంపొందించుకోవచ్చును. ఒకవేళ బొత్తిగా పరిస్థితి దుర్భరమైతే, ప్రజల బాధలన్నిటికీ కారణం కేంద్రమేనని తప్పుకోవచ్చును. కనుక ఇదంతా దృష్టిలో పెట్టుకుని ఆహారసమస్యపై జరిగిన చర్చను పరిశీలించాలి. ఈ చర్చలో ఆహారశాఖను విమర్శించటంలో కాంగ్రెసు వాదులు కమ్యూనిస్టులను మించిపోయారు. ప్రధాన మంత్రే ఆహారశాఖకూడా పుచ్చుకోవాలని సూచించి పండిట్ ఠాకూర్ దాస్ భార్గవా ఒక దెబ్బతోనే రెండుపిట్టల్ని కొట్టెయ్యాలని చూశారు. కాని ఆహారోత్పత్తిని అధికంచెయ్యాలని ఈ అసామీలందరూ తమ తమ రాష్ట్రప్రభుత్వాల్ని ఎందుకు ఒత్తిడి చెయ్యలేదని ప్రశ్న.

గడచిన పదేళ్లలో వేలాది అధికారులు, అనధికార ప్రముఖులు వివిధ దేశాలకువెళ్ళి వచ్చారు. భారతదేశపు ప్రతిష్ఠను పెంపొందించాలని వీరి ఉద్దేశ్యమై ఉండవచ్చును.

★ న్యూఢిల్లీ లేఖ ★

పరిశోధన వగైరాపనులమీద బీదభారతీయుల డబ్బు కోట్లకొలది రూపాయలు ఖర్చు చేశారు. అమెరికా లాంటి అభివృద్ధిఅయిన దేశాలతో పోల్చుకోకుండా స్పెయిన్ లాంటి చిన్న దేశాలతో పోల్చిచూసుకున్నా ఎకరానికి పండేపంటలో మనదేశంవెనుకబడే ఉంది. ఈ పరిస్థితిని అభివృద్ధి చేసేందుకు మన ప్రభుత్వం ఏం చేసింది?

ఈ విషయమై మాజీ ఆర్థికమంత్రి శ్రీ చింతామణ్ దేశ్ ముఖ్ అభిప్రాయాలు గమనించదగినవి. తమిళపత్రిక "కల్కి" సంపాదకునికి ఆయన ఇటీవల వ్రాసిన ఒక ఉత్తరంలో ఆయన ఇలా అన్నారు:

"ఆహారోత్పత్తికి సంబంధించి సంతవరకూ, పండేపంటను గూర్చి మనం తయారుచేసే అంచనాల లెక్కలు కూడా అంతసంతృప్తికరంగా లేవు. ప్రభుత్వం తన విధానాన్ని కచ్చితంగా నిర్ణయించుకునేందుకు వీలుగా పంట అంచనాలను సమగ్రంగా తయారుచేసేందుకు దేశ మంతటికీ ఒకేపద్ధతి లేదు. ఏ రాష్ట్రాని కారాష్ట్రంలో వేర్వేరు అంచనాలు తయారు చేస్తున్నారు. అధునికమూ, శాస్త్రీయమూ అని చెప్పబడే పద్ధతులలో ఈ అంచనాలను తయారుచేస్తున్నప్పటికీ (ఉదాహరణకు శాంపిల్ తనిఖీపద్ధతి) రాష్ట్రాలు తమకు అనుకూలంగాలేని అంచనాలను కప్పిపుచ్చటానికే ప్రయత్నిస్తాయి. ఉదాహరణకు అదనంగా పంటపండిందనే అంచనా గనక తయారుచేస్తే అదనపు ధాన్యాన్ని తీసుకుని కేంద్రప్రభుత్వం ఇతర రాష్ట్రాలలోని ప్రజలకు సరఫరా చేస్తుందనీ, దాని వలనఅదనపు పంట పండిన రాష్ట్రంలో ధరలు పెరుగుతాయనీ భయ్యం. "నేషనల్ శాంపిల్ సర్వేసంస్థ" పరోక్షపు అంచనా లేవో తయారుచేస్తున్నమాట నిజమే. కాని ఈ అంచనాలను చాలాకొద్ది శాంపిల్స్‌నే తీసుకుని తయారుచేస్తున్నారు. అంతేగాని విధానాన్ని నిర్ణయించటానికి సరిపడినంత సమగ్రమైన ఆధారాలతో తయారుచేయడం లేదు. అందుచేత కొలతలకు, అంచనాలకు మనం అనుసరించేపద్ధతి నిర్దుష్టంగా ఉంటేనే తప్ప, ఆహారోత్పత్తికి సరైన పథకాలను వేయటంగాని, ఈపథకాలు సరిగా అమలు జరుగుతున్నాయో లేదో తనిఖీ చేయటంగాని సాధ్యంకాదు.

ఇది అత్యంతావశ్యకంగా కనిపిస్తోంది. అసలు ఆహారోత్పత్తికి సంబంధించిన యావత్తువిషయాలను పునర్వ్యవస్థీకరించాలి. ఆహారోత్పత్తి పథకాలను నిరుత్సాహంగా, అసమర్థంగా ఉన్న ప్రభుత్వశాఖల నుంచి తీసేసుకుని, వాటిని సరిగా అమలు జరిపేందుకుగాను రాజకీయ సంఘటనలతో ప్రభావితంకాని సమర్థమైన పరిపాలనా వ్యవస్థకు అప్పగించాలి. దీనికోసం జాతీయ ఆహారోత్పత్తిసంస్థ నొకదాన్ని నెలకొల్పవలసిన సమయం ఆసన్నమైందని నాకు అనిపిస్తోంది. రాష్ట్రాలలో వ్యవసాయశాఖా మంత్రులసామర్థ్యం అంతచెప్పుకోదగినట్లుగా లేదు. అయినా, సాంకేతిక పరిపాలనా నిపుణులపనిలో అనవసరంగా జోక్యం చేసుకోవటంమాత్రం ఎక్కువవుతోంది. ఉత్పత్తిలక్ష్యాలను వేర్వేరుచోట్ల నిర్ణయించటానికిగాని, ఆహారోత్పత్తి విషయంలో ప్రతిగ్రామానికి, కుటుంబానికి బాధ్యతను అప్పగించటానికిగాని, ఎరువులు, ధనము, మంచి విత్తనాలు, పరికరాలు వగైరా సప్లయి చేయటానికిగాని క్రింది స్థాయిలో సరైన ఏర్పాట్లు ఏమీ లేనట్లుగా కనిపిస్తోంది. పెద్దచిన్న నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవటం లేదనికూడా ఈ మధ్య స్పష్టమైపోయింది. అనేక స్థలాల్లో రిజర్వాయిరు సిద్ధంగానే ఉంటుంది; కాని రైతుల అశ్రద్ధవల్లనో, అక్కడి ఉద్యోగులు సరిగ్గా పని చేయించకపోవటం వల్లనో రైతులు పంట కాలవలు త్రవ్వకోరు. అందుచేత వందలు, వేలు ఎకరాలు సాగు కాకుండా ఉండిపోతున్నాయి.

ఆహారోత్పత్తిని చర్చించేటప్పుడు ఇంకోటికూడా గుర్తుంచుకోవాలి. అవసరమైన సహాయంచేస్తే చాలు ప్రతివాడు ఉత్సాహంగా ఎగురుకుంటూవచ్చి పనిచేస్తాడనీ, తనకు ఏది మంచో ప్రతివాడికీ తెలిసిఉంటుందనీ అనుకోవటం ఉత్తభ్రమ. నిజానికి, చాలామంది రైతులు తమకు మంచి జరుగుతుందని, తమకు ఆదాయము వృద్ధిఅయి కుటుంబపోషణ తేలిక అవుతుందని తెలిసికూడా ఉత్సాహంగా ముందుకొచ్చి కష్టపడి పనిచెయ్యరని అనేక నిదర్శనాలవల్ల ఋజువైంది."

* * *

కనుక శ్రేయోరాజ్యసిద్ధాంతన్ని పునరాలోచించవలసిన అవసరం ఉంది. మనిషి ఉత్పత్తిశక్తి పెరిగిందా తరిగిందా? శ్రేయోరాజ్య సిద్ధాంతంవలన అధికంగా మంచి జరిగిందా, చెడు జరిగిందా? ఈ సిద్ధాంతం అటు తపాలాబంట్రోతులోను, ఇటు కర్షకునిలోను ఎటువంటి పరిణామాలు కలిగించింది? 1940 లో కంటే ఇప్పుడు తపాలా బంట్రోతు సామర్థ్యంగాని, రైతు ఉత్పత్తి శక్తిగాని పెరిగిందా తరిగిందా? అడిగినప్పుడల్లా అడిగినంతా రాష్ట్రాలకు ఇవ్వటం వలన మేలు జరిగిందా కీడు జరిగిందా? ఇవన్నీ పునరాలోచించవలసిన ప్రశ్నలు. ఏమైనా ప్రభుత్వవిధానం విఫలమైందని మొహం మీద తెలిసిపోతూనే ఉంది. ★

సీరియల్ నవల.......

జీవనలీల

...మూలం...
మానిక్ బంద్యోపాధ్యాయ
...అనువాదం...
మద్దిపట్ల సూరి



(గతసంచిక తరువాయి)

శ్రీనాథదాసు చిల్లరకొట్టుకి ఎదురుగా వెదురు బెంచిమీద ఎవరో కొందరు కూర్చుని మాట్లాడుకుంటున్నారు మాటల్లో పైనరచి ఉండటంవల్ల-వాసుదేవుని వెంట శశి వెళ్లటం వాళ్లెవరూ చూడలేదు. అప్పుడు శ్రీనాథ్ చూసి, అతణ్ణి పిలిచి, "కాసేపు కూర్చుని వెళ్ళండి చినబాబూ! బెంచీమీద కాస్త చోటు ఇవ్వండి నియోగిగారూ చినబాబుని కూచోనివ్వండి" అన్నాడు.

"ఎక్కడి కెళ్లావేం శశీ?" అని అడిగాడు పంచానన చక్రవర్తి.

"వాసుదేవ్ బెనర్జీగారింటికి. భూతో ఇప్పుడే పోయాడు" అని చెప్పాడు శశి.

"నిజమే? పాపం బ్రతికలేదన్నమాట కుర్రాడు? ఇదిగో నీ కొక్కమాట చెపుతా విను శశీ! భూతో చెట్టుమీది నుంచి పడినవాడు మంగళవారం—ఆ మాట వినే నా మనస్సేమిటో గతుక్కుమంది. ఇంటికి వెళ్ళి పంచాంగం చూసేసరికి, నా అనుమానం సరైనదే అయింది. పైగా పడింది వర్జ్యవేళ... ఆ, వారం ఏముంది? వర్జంలో ఏముంది అంటారుకాని-వర్జ సమయం ఎంత చెడదో తెలుసా? చినబాబు వర్జ్యవేళ కాలికి ముల్లు గుచ్చుకున్నా చాలు, కైలాసానికి వెళ్లాడన్నమాటే అనుకో. పవన్ పెద్దకొడుకుని మొసలి లాక్కునిపోయిందే—ఆ రోజునా ఇలాగే మంగళవారం. వర్జ్యంలో నేదిగాడు ఏట్లోకి అది వర్జ్యదోషం కాకపోతే గావాదియా ఏట్లోకి ఏమిటి? మొసలి రావట మేమిటి చెప్పు?"

ఒక్క మొసళ్లు—తాబేళ్ల సంగతేకాదు. భూతో చావుతో భూతాల ప్రసక్తికూడా వచ్చిపడింది. తర్వాత ఇహ బజారులో మకాం పెట్టిన సన్న్యాసి సంగతి, బజారు ధరల ప్రసక్తి, వెనకటి కాలానికి ఈ కాలానికీ ఉన్న తేడా, ఆడవాళ్ళని ఎత్తుకుపోవటం, పూర్ణ తాలూక్ దార్ కూతురు ఎవరితోనో లేచిపోవటం మొదలైన సంగతులన్నీ వాళ్ల చర్చలోకి వచ్చిపడ్డాయి. ఈ గ్రామ్యజనుల చర్చలన్నీ మనసు కెక్కవంతి పై స్థాయికి పోయాడా ఏం శశి, మెదలకుండా విని వెళ్లిపోవటానికి? అదేం లేదు. కాని ఇంతమంది మనస్సులు ఇలా ఒక్కటిగా ఎలా కలియగలిగాయా అని మాత్రం ఒక చెంప ఆలోచిస్తున్నాడు. స్వాతంత్ర్యం, సహజ వికాసం లేని వారందరి మనః ప్రవృత్తీ ఒకటే. వాళ్లి సుఖదుఃఖాలు, రసానుభూతులు, భయాలు, కుసంస్కారాలు, అన్నీ ఒకే విధంగా ఉంటాయి. ఒకళ్ళు ఎక్కువో ఒకళ్ళు తక్కువ అంటూ ఉండదు. పంచానన చక్రవర్తి సర్కారువారి నౌకరు. కీర్తి నియోగి పింఛను తీసుకుంటున్న హెడ్ ప్యూన్. శివనారాయణ ఊళ్లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు. వీళ్ల వృత్తులు వేర్వేరు అయినా, వీళ్ల మనః ప్రవృత్తు లన్నీ ఒక్కటెలా అయినాయా అని! వాళ్ళలో కొంచెం స్వతంత్రుడులా కన్పించేవాడు భుజంగధరు డొక్కడే. అతడు వాజత్‌పూర్ లో ఓ ప్లీడరుదగ్గర గుమాస్తాగా ఉండేవాడు. డబ్బేదో కొంతస్వాహా చెయ్యటంతో సంవత్సరంన్నర జైల్లో ఉండివచ్చాడు. అతడెక్కువ మాట్లాడడసలు. చింతాకులంతేసి కళ్ళు అతడూ—వంకరచూపులు చూసుకుంటూ తిరుగుతూంటాడు. చాటుగా ఏదో పథకం వేసుకున్నాడురా బాబో అనిపిస్తుంది చూసేవాళ్లకి. కీర్తి నియోగిది బట్టతల. ఒకప్పుడు ప్యూన్ పచ్చ తలగుడ్డ ఎప్పుడూ ఉండేదికనుక ఎవరికీ తెలిసేదికాదు. ఇప్పుడా బట్టతలమీద కోడిగుడ్డంత కంతీ అదీచూస్తే పొట్ట చెక్కలయేంత నవ్వు రాకమానదు. వీళ్లందరూ అంటే శ్రీనాథ్ కి ఎక్కడలేని గౌరవమూను. అది ఎందువలనో మాత్రం ఎవ్వరికీ తెలియదు. కీర్తినియోగి మాటలంటే శ్రీనాథ్ చెవి కోసుకుంటాడు. కీర్తి ఒకకాని డబ్బు తీసి, ఈ కానికి సగ్గుబియ్యం ఇవ్వవోయ్ శ్రీనాథ్" అని అడుగుతాడు, ఆ కానీకి శ్రీనాథ్ కట్టియిచ్చే సగ్గుబియ్యం పొట్లం చూసే ఎవరికైనా ఈర్ష్య పుట్టుకొస్తుంది. భుజంగధరుడు తన పాడుకళ్లతో ఒక్కొక్కప్పుడు అలాగే చూస్తుఉంటాడు. పైన వ్రేలాడకట్టిన కిరోసిన్‌దీపంతో శ్రీనాథ్ దుకాణం అంత చీకటిగా ఏమీ ఉండదు. దుకాణంలో సరుకులన్నీ సర్దిన తీరూ అదీ. లక్ష్మీ తాండవమాడుతున్నట్లే ఉంటుంది. చిన్న చిన్న పీటలమీద బియ్యం, పప్పులు మొదలైన బస్తాలు, ఒకపక్కన మైదాబస్తా ఓ పెద్ద చెక్కలో మడ్డి పేరుకొని ఉండే నూనెపాత్రలూ, మరమరాలు, శెనగపప్పు ఉండలు వేసిన తీగె ఉట్లూ, జింకమార్కు అగ్గిపెట్టెల బొత్తులు ఒకప్రక్క, ఒకవైపున అద్దంబిగించిన డబ్బాలలో సగ్గుబియ్యం, బార్లీ, పంచదారబిళ్ళలు—భుజంగధరుడు నాలుగువైపులా కలయచూశాడు. శ్రీనాథుడు కూర్చుని ఉండేపీట, డబ్బులు వేసే గల్లాపెట్టె ప్రత్యేకంగా చూడతగినవిగా కన్పించాయి. ఎదురుగా ఎవరోకొందరు లాంతర్లు

★ జీవనలీల ★

పుచ్చుకుని, కొందరు లాంతర్లు చేసుకొనూ వస్తున్నారు.

శ్రీనాథ్ కొట్టుకి ఒకరిద్దరు ఏవో కొనుక్కోటానికి వచ్చారు. ఆ వచ్చిన ఆసాములకి భూతో చావుసంగతి చెప్పాడతడు. ఉత్సాహం మాటాడుతున్న విషయ మేదయినా భూతో సంగతిమాత్రం మరచిపోరు వాళ్ళు...

శశి లేచి వెడదామని అనుకుంటూవుండగా ఒక చేత్తో కాన్వాస్ బ్యాగ్, ఓ చేతిలో కర్ర, చంకలో గొడుగు, కాళ్లని చెప్పులు, పైన ఉత్తరీయంతో జాదవ్ పండితుడు ఆ వీధి పోతున్నవాడు శ్రీనాథ్ కొట్టు ముందుకి వచ్చి, అందర్నీ విస్తుపోయేట్లు చేశాడు. ముసలివాడు. బక్కపలచగా ఉంటాడు. అయినా ఎముక పుష్టి కలవాడు.

జాదవ్ పెద్ద చదువుకున్నవాడేం కాదు. పండితుడనే కీర్తి అతడికి లేదు. ధార్మికుడు–అలౌకిక శక్తిసంపన్నుడవటంతో కొంత పేరు తెచ్చుకున్నాడు.

ప్రశించే ఆస్తి కలవారందరూ అతడు కన్పిస్తే పాదధూళి శిరస్సున ధరిస్తారు. ఇతరులు సాష్టాంగ నమస్కారాలు చేస్తారు. సాధనక్రమంలో అతడెన్ని మెట్లు ఎక్కాడన్నది ఎవరూ ఎరుగరు. అతడంటే ఉద్రేకమైన భక్తికలవారందరూ – అతడికి సిద్ధి కలిగినట్టే చెప్తారు. ఆమాటని జాదవ్ అవునని అంగీకరించడు, కాదనీ ఖండించడు. కోయిలకుల వీధి ప్రక్కన యామినీ కవిరాజ్ – శశి వాళ్ళ ఇళ్లకి మధ్యలో ఉన్న డాబా ఇంట్లో జాదవ్ ఉంటూ ఉంటాడు. అంత పాత ఇల్లు అంత శిథిలమైపోయిన ఇల్లు ఆ చుట్టుపక్క లెక్కడా లేదు. ఆ ఇల్లు ఓ పెద్ద పడిపోయింది కూడా. ఒకప్పుడు ఆ ఇంటికి నాలుగు వైపులా గోడ లుండేవనిపిస్తుంది. ఇప్పుడు పాచిపట్టిన యిటికెలు చెల్లాచెదరుగా పడి ఉంటాయి. జాదవ్ కనుక ఆ ఇంట్లో ఉంటూ ఉండకపోయినట్లయితే దానికి దయ్యాల కొంప అనే పేరు ఏనాడో వచ్చి ఉండేది. ఒక్క భార్యతప్ప సంసారంలో అతడి కింక ఎవరూ లేరు. ఆమె కొంచెం వెర్రిబాగుల దవటంవల్ల ఊళ్లో కుర్రాళ్లందరూ ఆమెని 'పిచ్చి అక్కయ్య' అని పిలుస్తూ ఉంటారు.

కొద్దిరోజుల క్రితం జాదవ్ కలకత్తా వెళ్లాడు. అతడివాళ రావల్సింది కాదు. అందరూ కంగారుగా లేచి నమస్కరించారు. "ఇంత హఠాత్తుగా వచ్చేశారేం పండితమహాశయా?" అని ప్రశ్నించాడు పంచానను.

"పల్లెటూరివాణ్ణి కదా, బస్తీలో తోచ లేదు బాబూ!" అన్నాడు జాదవ్.

శ్రీనాథ్ ఎంతో భక్తితో ప్రశ్నించాడు. "మీకూ తోచకపోవటం అంటూ ఉంటుందా స్వామీ!"

ఆ మాటకి జాదవ్ నవ్వాడు. ఉద్వేగమైన భక్తిని అతడు స్వీకరించే పద్ధతి అది. ప్రతి ఒక్కరి యోగక్షేమాలూ అడిగి తెలుసుకున్నాడు. భూతో మృత్యువార్త విని, విచారిస్తూ 'పాపం' అన్నాడు. కాని అతడే విచలితుడు మాత్రం కాలేదు. చావుబ్రతుకుల్ని సమానంగా భావించేవాడు–దుండగీడయిన ఓ కుర్రవాడు చనిపోయినందుకు చలిస్తాడా! అయినా సాధారణ దృష్టితో సైనా అతడింకొంచెం విచారాన్ని వెలడించి ఉంటే భావ్యంగా ఉండేదనుకున్నాడు శశి. చెవులతో వినకపోయినా, ఓ సంసారంలో ఎంత గుండెలు పగిలే హాహాకారాలు బయలేరిందో– జాదవ్ ఆమాత్రం ఊహించలేడా! ఓ పది నిమిషాలు కూర్చుని జాదవ్ అక్కడినుంచి లేచాడు. "ఇంటికి వస్తున్నావా శశీ?" అని అడిగాడు.

"పదండి" అన్నాడు శశి.

కర్ర కొట్టించుకుంటూ నడుస్తున్నాడు జాదవ్. అంత గట్టిగా కర్ర కొట్టించడం పాముల భయం మూలంగానని శశికి తెలుసు. చావుబ్రతుకుల్ని సమానంగా భావించే జాదవ్ చావుకి భయపడతాడా? లేక విషపది పాముకాటుతో చావవలసి వస్తుందేమోనని భయమా అతడికి? జాదవ్ నడుస్తూ నడుస్తూ దారిలో–"నువ్వు డాక్టరివి శశీ! చరక సుశ్రుతాల్ని వదిలిపెట్టి మీరు విద్యని చేపట్టావ్ కదా? కాళ్లూ చేతులూ విరిగి, తెగి, చచ్చిపోయినవాళ్ళని బ్రతికిస్తామంటారే ఏమిటది? మీ చికిత్సాశాస్త్రంలో నిజంగా అసలేమైనా ఉందా?" అని అడిగాడు.

"చిత్రం, శకేం పండిత మహాశయా? ఎవరో ఒకరి ఉబలాటాన్ని పురస్కరించుకుని పుట్టింది కాదు వైద్యశాస్త్రం. వేల కొలది వైజ్ఞానికులు జీవితమంతా పరిశోధనలు సలిపిసలిపి, అన్నింటినీ కనిపెట్టారు. లేకపోతే ప్రపంచమంతా—"

"సూర్యవిజ్ఞానం తెలియనివాళ్ళంతా వైజ్ఞానికులేనా? ప్రాథమిక జ్ఞానంలేనివారికి పరిణతజ్ఞానం ఎక్కణ్నుంచి వస్తుంది శశీ? మీ ఆధునిక డాక్టర్లంతా ఎలా ఉన్నారో– ఇప్పటి ఆయుర్వేద వైద్యులూ అలాగే ఉన్నారు. అందరూ అందరే. అంధులు—చెట్ల ఆకుల్ని తెచ్చి ఉడకపెట్టి మందులు తయారుచేస్తే – ఆ ఆకుల్లో ఔషధగుణం ఎక్కడినుంచి వస్తుంది? సూర్య విజ్ఞానం తెలిసినవా రెవరూ శుష్కములైన ఆకుల కోసం గాలించరు. ఒకరకరమైన అద్దం శక్తితో సూర్యరశ్మిని శక్తివంతమైన ఔషధంగా రూపొందిస్తారు. దాన్ని రోగి శరీరంలోకి ఎక్కిస్తే క్షణంలో వ్యాధి కుదురుతుంది."

లోపలలోపల కోపం వచ్చింది శశికి. పల్లెటూరి మనస్తత్వంలో, వదిలించుకోలేని సంస్కారంతో అతడూ జాదవ్ అంటే ఎంతో భక్తిగా ఉంటాడు. అంచేత అతడు జాదవ్ చెప్పేదానికి అవునని తల ఊపకపోయినా, వాదన వేసుకోలేకపోయాడు. ఇంటిముందుకి వచ్చాక – "కలకత్తానుంచి ద్రాక్షపళ్లు తెచ్చాను. నాలుగు తినివెళ్ళు శశీ!" అన్నాడు జాదవ్. పైకి విరుద్ధంగా మాటాడినా శశి అంటే జాదవ్‌కి ఎంత అపేక్ష! అపేక్ష, అసూయలుకూడా సమానమేనా అతడికి? ద్రాక్షపళ్ళు తినాలనే వాంఛ తనకేమీ లేదని శశి పైకి చెప్పలేకపోయాడు. జాదవ్ వెంట లోపలికి వెళ్లాడు.

కుడివైపున కూలిపోయిన యింటి తోటాకు గట్టు, దాని వెనక సాహోవాయీ పాదు పెట్టిన కొంప ఉన్నాయి. జాదవ్ కర్రతో తలుపు తట్టాడు. లోపల్నుంచి 'ఆఁ' అని పలికి, 'పిచ్చి అక్కయ్య' వచ్చి తలుపు తీసి, "ఇవాళే వచ్చారేం? శశికూడా వచ్చాడా మీతో? రా, లోపలికి రా బాబూ!" అన్నది.

నోట్లో ఒక్క పన్ను లేదు, చప్పిడి దవడలు, ముగ్గుబుట్టలా ఉన్న తల – పిచ్చి అక్కయ్య జాదవ్‌కంటె కూడా ముసలిదిలా కన్పిస్తుంది. ఆవిడకి నడుంకూడా కొంత వంగింది. అయినా బక్కచిక్కి ప్రాణాలు కళ్లలో పెట్టుకుని బ్రతుకుతున్నా పిచ్చి అక్కయ్య బోసినోటితో ఎప్పుడూ నవ్వుతూనే ఉంటుంది. ఈ కూలిపోయిన కొంప, అదిరిలా ఉండే ఈ గాఢాదియా గ్రామం, ఇక్కడ వారి వార్ధక్య జీవితం – అన్నీ ఏమిటో విచిత్రంగా కన్పిస్తాయి. ముంచుకు వచ్చే మృత్యువు నోట్లోపడటం పిచ్చి అక్కయ్య కేమిటో ఉల్లాసంగా ఉందిలా ఉంది.

శశి కూర్చున్నాక గడ్డం పుచ్చుకుని, "మా బాబుగారు కొన్నాళ్లనుంచి ఊళ్లో లేరని తెలియదా చిన బాబూ? మరి ఒక్కసారి వచ్చావు కాదు ఎందుకని? నువ్వు వస్తావని చెప్పి కూర్చిలా ఎదురుచూస్తూ

కూచున్నాను ఏమనుకున్నావో!" అన్నది.

జాదవ్ సంచినిండా ద్రాక్షపళ్ళు తీసుకొచ్చాడు. ఆ సంచి తీసి చూసేసరికి వాటిలో సగం చితికిపోయి వున్నాయి. సంచీలో ఓ చొక్కా. రెండుపంచెలు, అంగవస్త్రం ఉన్నాయి. అన్నీ ద్రాక్షపళ్ళ రసంతో తడిసిపోయాయి. జాదవ్ విసుగుపోతూ వచ్చాడు. "చూశావా బాబూ! ముసిలాయన తెలివి! సంచినిండా తీసుకొచ్చారు పళ్ళు. ఎందుకు? అంగవస్త్రంలో మూట కట్టుకు వస్తే పోయేదిగా!" అంటూ పిచ్చి అక్కయ్య నవ్వింది. ముఖంమీది చర్మం ముడుచుకుపోయి, వెయ్యిరేఖ లేర్పడినట్టు కన్పించింది. ద్రాక్షపళ్ళు తింటూ శశి, మెదలకుండా పిచ్చి అక్కయ్య ముఖాన్ని పరిశీలనగా చూస్తూ కూర్చున్నాడు. ఆ రేఖల్ని చూస్తే కాల పరిమాణాన్ని లెక్క కట్టిన అంకెలేమో అనిపించింది—సాంకేతిక ఇతిహాసం.. యౌవనంలో పిచ్చి అక్కయ్య జీవితం ఎలా వుండేది? శశి అప్పటికి పుట్టలేదు. ఈ వంగిపోయిన శరీరం పుష్టిగావున్న రోజుల్లో—ముడతలుపడ్డ ముఖంలో లావణ్యం వున్న రోజుల్లో పిచ్చి అక్కయ్య ఎలా వుండేదో—ఆమె ముఖంలోని గీతల్ని చదివి గ్రహించగలడా అతడివాళ?

పిచ్చి అక్కయ్య ఇల్లు లోపల ముచ్చటగా ఉంది. గిన్నెలూ అవీ శుభ్రంగా వరుసగా బోర్లించి పెట్టి ఉన్నాయి. బిందెలమీద వాటిమీద మూతలు పెట్టిఉన్నాయి. మామిడి చెక్క పెట్టెమీద తెల్లటి గుడ్డ పరచిఉంది. దీపపు సెమ్మెలో దీపం వెలుగుతోంది. సాయంకాలం ఇంట్లో వేసిన సాంబ్రాణి పొగ తాలూకు వాసన ఇంకా కాస్తవేస్తూనే ఉంది. ఇక్కడ అంతా ఒకే ప్రశాంతత. చక్కని ప్రశాంతత ఇల్లంతా అలుముకుని ఉంది. ఈ యింటి వాతావరణంలోని అమాయికతని ఇట్టే పసిక ట్టెయ్యవచ్చుననిపిస్తుంది. కూలిపోయిన యిళ్లలో కళాకాంతులు లసేవి సాధారణంగా కన్పించవు. కాని ఈ యిల్లు అలా కాదు. యుగయుగాలుగా మానవుల్ని వేధిస్తూఉండే వేదనల రొదలు ఈ యింట్లో ప్రవేశించినట్లు తోచదు. ఈ యింట్లో కాపురం ఉండినవాళ్లెవరూ ఎప్పుడూ అరుపులతో, కేకలతో బ్రతికినవారై ఉండరు ఉన్నవాళ్ళూ నిద్దరోతూ ఈ యింటిని కూడా వాళ్లు చిచ్చికొట్టి నిద్దరోపి ఉంటారు.

శశికి ఎంతో బాగుంది యిల్లు. అతడు డాక్టరు. రోజల్లా అతడికి జబ్బువంటి వాళ్లతోనూ, దెబ్బలు తగిలివచ్చినవాళ్లతోనే పని ఉండేది. విసగటగా ఉన్న మనస్సుతో సాయంతనవేళ ఏకాంతంగా ఉండే కుటీరంలో కూర్చుంటే ఉన్నట్లు—ఈ వృద్ధ దంపతుల యింట్లో ప్రశాంతంగా ఉంది. ఇవాళొక్కరోజునే కాదు, ఈ యింటికి ఎప్పుడొచ్చినా అతడికి ప్రాణం లేచివచ్చినట్టుంటుంది. అయితే ఆశ్చర్యం ఏమిటంటే, బయటినుంచి చూస్తే ఈ యిల్లు ఆకర్షవంతంగా అగుపించదు. ఇక్కడికి రాకపోతే తన మనస్సు ఆరాటంగా ఉన్నట్లతడు తెలుసుకోనే లేదు. ఈ యింటికి వచ్చేసరికి అతడికి చలారిపోయినట్లుండే సంతాపాన్ని - ఈ యింటికి రాకుండా బయట వారాలు, నెలలు గడిపినా అది ఉన్నట్టు తెలుసుకోగలిగినంత విశ్రాంతే ఉండదతడికి.

3

మతికి సంబంధం చూసి రావటానికై వెళ్లి వస్తూ వస్తూ దారిలో కాలవగట్టున పిడుగుపడి, హీరూఘోష్ అపమృత్యువు వాతపడ్డాడు ఊళ్ళో మతికి వరుడే దొరక్క పోయాడా? హీరు చాలా పెద్ద ఆశలు పెట్టుకున్నాడు. చిన్నప్పుడు బళ్లో చదువుకుని పెదవాడయాక హీరూ గొప్పవాళ్లలో చేరిపోయాడు. తర్వాత మళ్ళీ బీదవాడైపోయినా, అతడి మనసులో మాత్రం మరేమంత మార్పు రాలేదు. గాంవాదియా గ్రామంలోని గోపకులస్థులంతా 'అతడికేం భాగ్యవంతుడుగా' అని పరిహాస మాడుతూ ఉండేవాళ్లు. మరీ నితాయియే అలా పరిహాస మాడుతూండేవాడు. నితాయి మంచి స్థితి కలవాడు. చాలావరకూ అతడిదంతా భాగ్యవంతుల ఛాయ...అయినా హీరూ అతణ్ణి లక్ష్యపెట్టేవాడు కాదు. నితాయి కొక మేనల్లుడున్నాడు. అతడిపేరు సుదేవుడు. సుదేవుడికి ఇల్లూ-వాకిలీ, పొలమూ-పుట్రా ఉన్నాయి. పొట్టలో నాలుగు ఇంగ్లీసు ముక్కలు కూడా ఉన్నాయి. అయితే కాస్త వయస్సు మాత్రం ఏక్కువ. ముప్ఫై అయిదు, ముప్ఫైఆరేళ్లుంటాయి. సుదేవుడికి మతిని ఇప్పించాలని నితాయి ఎంత ప్రయత్నం చేశాడో చెప్పలేము. హీరూ ఒప్పుకో లేదు. వాజత్పూర్ లో మెట్రిక్ ప్యాసయిన వరుణ్ణి ఒకణ్ణి చూసి వస్తూంటేనే అకాలమరణం సంభవించిందతడికి.

హీరూపోయాడు. అతడి కొడుకు పరాన్ తండ్రి అంత ప్రతిభకలవాడూ కాదు, ప్రయోజకుడూ కాదు. గాంవాదియా గ్రామంలోని గోపసమాజంలో మతి వివాహాన్ని గురించి మళ్ళీ సంచలనం బయలుదేరింది. పరాన్ కి వాళ్లు అనేకవిధాల చెప్పి చూశారు. "పల్లెటూళ్ళో పుట్టిపెరిగిన పిల్ల పల్లెటూళ్ళోనే బావుంటుంది. ఏమయినా ఎరిగిఉన్నచోట ఇచ్చి చేస్తే పిల్ల సుఖపడుతుంది. తామయినా మరీ పాలూ-పెరుగూ అమ్ముకుని బ్రతికేవాళ్ళ యింట్లో ఇచ్చి చెయ్యమనటం లేదు. సుదేవ్ వాళ్లది చక్కని సంప్రదాయంగల కుటుంబం. నువ్వెందుకు సంకోచిస్తావ్ పరాన్? వాజత్పూర్ సంబంధం ఎటూ జారిపోయింది—"

మతిని సుదేవ్ కిచ్చి చెయ్యటమా? దబ్బపండులాంటి శరీరచ్ఛాయ-తీర్చిదిద్దినట్లుండే ముఖం—ఈ ప్రస్తావన పరాన్ కి నచ్చలేదు. అయినా అంతమంది యెదుట 'అలా వీలేదు' అని నిర్మొహమాటంగా చెప్పగల నిబ్బరం లేదతడికి. అర్ధాంగీకారంతో—శశి అంగీకరిస్తే తన కేమీ అభ్యంతరం లేదన్నాడు.

శశి ఇష్టాయిష్టాల మాట వాళ్లకి నచ్చలేదు. నితాయి నవ్వుతూ 'చినబాబు-మనిషి మంచివాడే అనుకో కాని మన సంఘంలో శ్రేయోభిలాషులైన పెద్ద లుండగా చినబాబుని నిర్ణేతగా తెచ్చుకుంటావా పరాన్? కుటుంబ విషయాలో పరాయి వాళ్లని పిలుస్తావా?' అన్నాడు.

"చిన బాబు ఎప్పుడూ వస్తూ పోతూనే ఉంటాడనుకుంటా. అవునా?" అని అడిగారు ఇంకొకరు.

ఈమాట పరాన్ కి నచ్చలేదు. రెండు వైపుల వారి ఇష్టాయిష్టాలూ చివరికి ఎంతవరకు పోయేవో ఏమో! కాని హీరూ ఆకస్మిక మరణాంతరం పరాన్ చాలా తగ్గాడు. తగాదా పెట్టుకోకుండా ఇంట్లో సుస్తీగా ఉన్నారనే సాకుచెప్పి, అక్కడినుంచి లేచి వచ్చాడు.

★ జీవన లీల ★

మతికి జ్వరం తగ్గింది. ఆమెకి అసలు మలేరియా పట్టుకుంది. మధ్య కొన్నాళ్ళు బాగానే ఉండి మళ్లీ చలీ-వణుకుతో వచ్చి పడింది జ్వరం. ఖరీదైన క్వినైన్ మాత్రలు జ్వరాన్ని పూర్తిగా రాకుండానే చేయలేక పోయాయి. ఈసారి ఆమెకి కొన్ని ఇంజక్షన్లూ, మందులూ యిచ్చి, ఇహ జ్వరంరాదులే అని ధైర్యంచెప్పాడు. శశి జ్వరంరావటంవల్ల మతి అంతగా చిక్కి శల్యమైనట్లు కన్పించదు. మలేరియా రావటానికి ముందు చటుక్కున ఆమె లావెక్కటం మొదలెటింది మధ్య మధ్య జ్వరంవస్తూ ఉండటంవల్ల ఆ లావెక్కటం ఆగింది. ఆదక్కని శరీరానికి కొవ్వుపట్టటం మొదలెట్టినట్లయితే ఆమె చాలా అసహ్యంగా తయారయేది.

ఇప్పటికీ ఇంకా వారంవారం శశి మతికో యింజక్షన్ ఇస్తూనే ఉన్నాడు. ప్రొద్దున్నే యింటికి వచ్చిన రోగులకి మందులూ అవి ఇచ్చేసి, వల్లబ్యాగ్ చేతపట్టుకుని శశి హారూఘోష్ యింటికి వచ్చేటప్పటికి చాలా ప్రొద్దెక్కింది. నడిం వాకిలంతా ఎండగా ఉంది. భయంతో చిన్నపుచ్చుకుని ఉన్న మతిని చూసి, "ఇన్ని సారు ఇంజక్షన్ లిచ్చినా నీకింకా భయం పోలేదా మతీ? ఇవాళ ఏ చేతికి తీసుకుంటావ్?" అని అడిగాడు నవ్వుతూ శశి. స్పిరిట్ తుడ్డితే మతి చేతిమీద మురికి కన్పించింది. "నువ్వు ఒట్టి ఎడేమనిషివి మతీ సబ్బుతో రుద్దుకోలేవూ ఒళ్లు?"

ఇంజక్షన్ యిచ్చివెళ్లి వసారాలో కూర్చున్నాడు శశి. పరాన్‌వచ్చి "మీ సలహాఒకటే కావాలి చినబాబూ!" అన్నాడు. మతి వివాహానికి సంబంధించిన విషయమని విని, శశిబాసిం పీటవేసుకు కూర్చుని బీడీ ఒకటి ముట్టించాడు. కొడుకు సైగతో మోక్షదా దగ్గిరకివచ్చి కూచుంది. బూంచికూడా దగ్గిరకి వచ్చి నుంచుంది.

కుసుమ కనిపించకపోవటంచూచి శశి మనస్సులో ఆశ్చర్యపోయాడు. పరాన్ చెపుతున్నదంతా వింటూనే—తూర్పువైపు గదిలోంచి కుసుమ వస్తుందని శశి యెదురు చూస్తూకూర్చున్నాడు. పరమాత్మీయులంతా కూడిన ఈ సమావేశంలో ఆమె పరాయిదానిలావచ్చి ఓ ప్రక్కన నుంచుంటుంది అని ఆశించాడు.

తాను రావటంచూసి, తన మాటవినే కుసుమ బిందె చంకనెట్టుకుని, నీళ్లకి వెళ్లిందన్నమాట శశికేం తెలుసు? పరాన్ చెపుతున్నది పూర్తి అవుతుండగా, కుసుమ తడిబట్టతో మెల్లాలోకివచ్చి, తూర్పువైపు యింటినీడలోంచి మళ్లీ అదృశ్యురాలైంది. వంటింట్లో పప్పుమాడినవాసన గుప్పుమని వస్తున్నాకూడా ఆమె ఆ యింట్లోంచి బయటికి రాలేదు.

మోక్షదా సాధింపులూ అవీ అయాక కాసేపు మతివివాహం సమస్య వచ్చిపడింది. వంటయింటి గుమ్మంలోంచి 'అపరాధం చేసిన' పప్పుగిన్నె విసురుగా మెల్లాలోకి వచ్చిపడటంతో—మళ్లీ ఇంక ఇవాళ ఆ ప్రసక్తి వస్తుందని అతడు అనుకోలేదు. అందరూ చెవులుకొరుక్కోటం బహుశః కుసుమ వినే ఉంటుందేమో అనుకున్నాడు శశి.

మోక్షదా బూంచి, మతి అందరూ "ఏమిటది?" అని బిగ్గరగా అరిచారు. అవతల గదిలోంచి పిన్ని "ఏమిటే అది బూంచీ? ఏం జరిగిందే మతీ?" అని కేక పెట్టింది. శశి మెదలకుండా ఊరుకున్నాడు. అంతర్నీ ఊరుకోమని చెప్పబోయిన పరాన్ కేకలు మరీ బిగ్గరగా విన్పించాయి. కాని కుసుమ ఎంత నిండుకుండ! కోపంకొద్దీ పప్పుగిన్నెని మెల్లాలోకి విసిరి పుచ్చుకుపారేసి, నవ్వుతూ బయటికి వచ్చింది. సరాసరి శశి యెదుటికి వచ్చి నిలబడి, "నాకేదో జ్వరం వచ్చినట్లుంది-చూడండి చినబాబూ" అన్నది.

శశి నాడి పరీక్షించి-"ఏది? జ్వరరాలేదే!" అన్నాడు.

"మరి తలనొప్పిగా ఉంది?"

"ఎంతసేపు నీళ్ళలో నించుని ఉన్నావో మరి—అది నీకు తెలియాలి. తలనొప్పేముంది?"

కుసుమ తల ఆడించి, "ఉహూఁ నాకు నిజంగా జ్వరమొచ్చింది చినబాబూ! నేను వెళ్ళి పడుకుంటాను. లే, మతీ ఇవాళ నువ్వెళ్ళి చెయ్యివంట" అన్నది.

కుసుమ గదిలోకివెళ్ళి పడుకుంది.

కాని ఇంత చపల చిత్తురాలు గదిలో స్థిమితంగా పడుకోగలదా? కాసేపయాక మళ్లీ లేచివచ్చి, అడగకుండానే పరాన్‌కి చిలుంగొట్టంలో యింత పొగాకు వేసి యిచ్చి, కొంచెం యెడంగా కూర్చుంది. సుదేవ్ కి మతిని ఇచ్చి చెయ్యటం శశి కిష్టం లేదని విని, "ఏం చిన బాబూ! సుదేవ్ అంత మరీ తీసెయ్యతగినవాడా? మగవాడికి వయసు ఏమిటి? సవితిపోరు ఏం ఉండదు కదా. అతడి కేదో కాస్త డబ్బు-దస్కం ఉంది. పిల్ల సుఖపడుతుంది"అన్నది కుసుమ.

"హారూ బాబాయి కిష్టం ఉంటేది కాదు అదీ ఆలోచించ వద్దూ?" అన్నాడు శశి.

"ఆయన 'సొర్గాని' కెళ్లారు" అన్నది కుసుమ.

అంతే, ఇంకేమీ అనలేదు కుసుమ. సుదేవ్ మంచివాడు కాదు, అతడికి మతికి ఈడూ జోడూ కుదరదు—అని ఆమెకి శశి నచ్చచెప్పటానికి ప్రయత్నించాడు. కుసుమ అదిగ్రహించిందో లేదో ఎవరికి తెలుసు! మోక్షదా చురచుర చూస్తూ ఉండటంతో తల మీది పైటచెంగు ఇంకొంచెం ముందుకు సర్దుకుని, రాతి బొమ్మలా అలా కూర్చుంది. శశి ఇంటికి వెడదామని లేచే సరికి ఆమె మళ్ళీ అప్పుడు పెదవి విప్పింది. "పిన్నిని ఓసారి చూసి వెళ్ళండి చినబాబూ! ముసిలిది మరీ ఏడుస్తూ కూచుంటోంది" అన్నది.

శశికి కొంచెం చిన్నతనం వేసింది. చావుకి సిద్ధమై ఉన్న పిన్నిని చూసి వెళ్లాలన్నమాట అతడి కెప్పుడూ జ్ఞాపకం ఉండదు. ఆమె చావు ఎంత తప్పనిసరి అంటే-ఆమె విషయంలో ఇంక చేయతగిందేమీ లేదు. అలాఅని ఆమె బ్రతికి ఉన్న దన్న సంగతే శశి మరచిపోవటమా?

అయితే పిన్నికిమాత్రం ఇంకా బ్రతకాలని మహారంధి.

పిన్ని చచ్చిపోతే ఆమెకి చితిపేర్చటానికి అవసరమైన పుల్లలేవో సగం ఇంట్లోనే ఓ ప్రక్క పెట్టిఉన్నాయి. గదిలో తలంపి దిక్కున మూలగా నిలపెట్టిఉన్న గోనుపుల్లల

(42-వ పేజీ చూడండి)

అద్దంలో ప్రతిబింబాలు

గాలిదేవుడు కోపమంతా మా కిటికీ రెక్కల మీదనే చూపిస్తున్నాడు. తిన్నగా వాటిని సముదాయించి అలా పడక కుర్చీలో కూచున్నాను. వంటింట్లోంచి పద్మ పాత్రలు కడిగే చప్పుడౌతోంది. ఈ రోజు థర్డ్ సాటర్ డే అవటంవల్ల ఈ సెలవుదినాన్ని ఎలా సార్థకం చేసుకుందామా అని ఆలోచిస్తున్నాను. 'పోస్ట్' అనే కేకతో ఆలోచనలకు ఫుల్ స్టాప్ పెట్టి వరండాలోకి వెళ్ళాను. 'బుక్ పోస్ట్'లో వచ్చిన ఓ పుస్తకం ఇచ్చి వెళ్ళాడు పోస్ట్‌మాన్. నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. ఈమధ్య మొదటిసారిగా నే రాసినకథ అచ్చయి పత్రిక కాపీ వచ్చింది. సంతోషం పట్టలేక "పద్మా! పద్మా!" అంటూ కేకేశాను. క్షణంలో 'ఏమిటి?' అంటూ పద్మవచ్చి నిలబడింది.

"చూశావా? నాకథ పత్రికలో పడింది" అన్నాను.

"ఏదీ?" అంటూ పత్రికతీసుకు చదవడం మొదలెట్టింది.

పద్మ చదువుతుంటే-ముఖంలో వచ్చే మార్పుల్ని గర్వంగా గమనిస్తూ-నారచనాశక్తికి నేనే ఉప్పొంగిపోతున్నా. ఐదారు నిముషాల్లో కథపూరిచేసి చటుక్కున పత్రికవిసిరి టేబుల్ మీద పారేసింది కోపంగా. ఆశ్చర్యపోయాను. "ఓహో చాలాబాగుంది. ఎంతబాగరాశారూ," అని అంటుందని ఊహాగానం చేస్తున్న నాకు పద్మవైఖరి దెబ్బలాతగిలింది. అప్పటికి తమాయించుకుంటూ "ఎలా వుంది రచన?" అన్నాను. పద్మ కోపంగాఅంది. "నా మొహంలావుంది. నాకథే ఇలా పత్రికలో కెక్కిస్తారని నేననుకోలేదు."

నేను విస్తుపోయాను. 'అదేమిటిపద్మా నీకథేంరాశాను?' అన్నాను.

"కాకపోతే మరేమిటి? సంక్రాంతికి చీరతేనందుకు కోప్పడ్డానని కాదూ? అదే సంఘటనతో రాశారు కథ. నేనప్పుడే అనుకున్నా. మీరు కన్రవాయట మేమిటాఅని."

నాకునవ్వు, ఆశ్చర్యం ముంచుకొచ్చాయి తిన్నగా అన్నాను:

"చూడుపద్మా! అనవసరంగా నన్ను పొరం చేసుకోకు. నీకథకాదిది. లోకంలో ఇంకెవ్వరూ లేరా? సంఘటనకూడా నిజంగా నాకౌనాటది గుర్తులేదు..."

నామాటపూర్తి కాకముందే పద్మకోపంగా అన్నది: "రాతిమూలకంగా చూపింది కాకుండా—మళ్ళీ అబద్దాలెందుకు చెబుతారు?"..విసురుగా లోపలికి వెళ్ళిపోయింది.

ఇక ఆసమయంలో పద్మను ఒప్పించటం, నచ్చచెప్పడంలాంటివి వృథాప్రయాస అనే విషయం నా అనుభవంలో బాగా తెలుసు. అందుకని అలా కొన్సేపు బయటికి వెళ్ళొద్దామని బయల్దేరాను.

కృష్ణా కేఫ్ దగ్గర తారసపడ్డాడు రమణ. ఉత్సాహంగా నాకథనుగురించి చెబుదామనుకున్నాగానీ, పద్మమాటలలో వుత్సాహం చప్పగా చల్లారిపోవడంవల్ల-ఆమాటలు పైకనలేకపోయాను. కాని వాడే మొదలెట్టాడు...

"ఏరోయ్ వేణూ! మంచికథ రాసి పారేశావే!"

"ఊఁ అన్నాను" లోపల్నే గర్వం అణుచుకుంటూ—

"ఊ మహా గొప్పపోజు వెయ్యవాకోయ్! వెధవపోజూనువ్వూను...లేకుంటే స్నేహితుడినే ఆలోచనకూడా లేకపోయింది నీకు..." రమణ మొహంలో కోపం రగులుకుంటోంది. వాడి ధోరణి అర్థంగాక "ఏమిట్రా నువ్వంటున్నది" అన్నాను అమాయకంగా. ఇక చూచుకోండి...తారాజువ్వలా లేచాడు.

పవని నిర్మల ప్రభావతి

"ఇంకా మాట్లాడుతున్నావ్ మాబాగా. నాకథంతా వున్నదున్నట్టురాసింది గాక ఏమిటట ఏమిటి?...అసలు నిన్నని ఏం వుపయోగం. ప్రాణస్నేహితుడినే నమ్మకంతో నా స్వవిషయాలుగూడా నీకు చెప్పుకోటం నాది బుద్ధితక్కువ మొదట..."

నాకు తలతిరిగిపోయింది. 'ఇదేంఖర్మరా బాబూ' అనుకుంటూ మెల్లగా "చూడు రమణా! నువ్వూరికే ఆవేశపడకు...కాస్త నే చెప్పేది వినిపించుకుంటావా?"

"ఊహూ ఇంకా ఏంవినాలి? నీ బుకాయింపులా?" రమణ మొహంలో కోపం ఇంకా అల్లాగేవుంది.

"బుకాయింపులు గాదురాబాబూ! పచ్చినిజాలు! నీకథరాశానని నువ్వపోహ పడ్తున్నావ్! తనకథ రాశానని మాపద్మ అనుమానపడుతోంది...మరి మీ ఇద్దర్లో ఎవరికథ ఇది?" అన్నాను.

వాడాశ్చర్యంగాఅన్నాడు: "మీఆవిడా? అసలావిడకథేంటదీ?"

"మరినీకథ మాత్రం వుందేమిటి? పద్మకు" స్నేహితుని కథ ఇది "అని చెబితే—నీలాగే అంటుంది అవునా?"

వాడికి నోటమాట రాలేదు. గుడ్లప్పగించి చూస్తున్నాడు నా వేపు.

"నిజానికి నేరాసేటప్పుడు మీరెవ్వరూ నాస్మృతి పథంలోకి రాలేదు...నా ఊహ అంతా! కథ అచ్చయిందే గానీ— నే పొందాల్సిన ఆనందం మాత్రం కాస కూడా నాకు లభ్యం కాలేదు" బాధగా నిట్టూర్చాను.

రమణ భిలేఫీలయ్యాడు.

"సారీ వేణూ! కుమ్మడి కాయల దొంగలా అయింది నాపని...ప్లీజ్ యక్స్‌క్యూజ్ మీ? తమాషా కాదు...చాలా బాగా రాశావ్! మరే మనుకోకురా బ్రదర్. నాకప్పుడప్పుడు బుఱ్ఱమహా చవటగా పని చేస్తుంటుందని నీకూ తెలుసు గదుట్రా తండ్రీ!" వాడి ధోరణితో నేను మళ్ళీ మామూలు మనిషినయాను.


హఠాత్తుగా భుజం తడుతూ అన్నాడు రమణ "సినిమా మాటినీకి వెళదాం పద."

"ఇప్పుడా? పద్మతో చెప్పి రాలేదురా!"

"ఫర్వాలేదు లేవోయ్... నేమాత్రం చెప్పొచ్చానేమిటి మా గిరిజతో? ఊహించుకోలేరూ ఆ మాత్రం? పదవోయ్! మహా అన్నిటికీ తెగని ఆలోచనేమిటి?"


నెట్టుకుపోయాడు నన్ను.

పిక్చర్ ప్రారంభమైనా నాకింకా పద్మ మీదనేవుంది ఆలోచన...కోపం ఇంకా తగ్గివుండదు...దానికితోడు చెప్పకుండా ఇలా పిక్చర్ కెళ్ళిపోవడంతో అగ్నిలో ఆజ్యం పోసినట్టయివుంటుంది ఈ రమణకేం. తెలుసు నాబాధ. చెబితే ఎగతాళి చేస్తాడు బాగా రష్‌గావుంది హాలు. నా పక్కనుండే




కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది

ఈ కొంటె బాలుడైన విజయుడు తన తండ్రి షర్టు తొడిగాడు.



ఈ కొంటె బాలుడైన విజయుడు ఇప్పుడు తన తండ్రి షర్టు తొడిగాడు. ఆ షర్టు ఎంత శుభ్రంగా నున్నదో చూడండి... ఈ షర్టులాగే ఆ బట్టల దొంతరంతా, దుప్పట్లు, తువ్వాళ్లు, మెరుస్తున్నాయి! అయినా అవన్నీ చాలా కొద్ది సన్‌లైట్‌తో విజయుని తల్లి చేత ఉతుకబడినవి. దాని మృదువగు సమృద్ధయిన నురగ వాటిని బాదక్కర్లేకుండానే మురికినంతయు తొలగించి వేసింది!



సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును

S. 260-X32 TL)

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి

కుర్చీలో ఎవరో కూచోటం చూచి ఇటు తిరిగాను. ఆయన్ను చూడగానే ఎందుకనో నా జ్ఞానేంద్రియాలు పని చేయ్యటం మానేశాయ్. అపరయముడు మా ఆఫీస్ మేనేజర్!" ఏదో సరదాగా (మనస్సులో దసుకున్నా) థియేటర్ కువస్తే ఇక్కడ ఈయన ప్రత్యక్షమయ్యాడు. ఇక సినిమా మీదికేం పోతుంది మనస్సు. పక్కన్న కూచున్న రమణ పిక్చర్లో ఏ సంభాషణకో సంతోషం పట్టలేక నన్ను ఒక్క చరుపు చరిచి పెద్దగానవ్వుతూ నా మొహం వేపు చూచాడు "ఏమిట్రోయ్! ఇక్కడ బుద్ధుడిలా కూచున్నావే!" పైగా మరో ఎగతాళి ముక్క కూడా విసిరాడు.

బిక్కచచ్చిపోతూ నాణిగిలుతూ అన్నాను "మేనేజర్ గారురా పక్కన!"

మరోకప్పుడైతే "ఏమిట్రా నీగోల!" అంటూ పెద్దగా అనేసేవాడే కానీ— అదృష్టంకొద్ది అక్షణంలో వాడి సర్వేంద్రియాలు కర్మేంద్రియం సూక్ష్మంగా పని చెయ్యటంవల్ల నామాటకర్థం గ్రహించి చప్పున నోరు నొక్కుకున్నాడు.

స్వేచ్ఛగా మాట్లాడుకోటాని క్కూడా లేకుండా ఏమిటీ ఈఖర్మని ఆయన్ని తిటుకుంటూ—అసలే ఆ హిందీ అర్థమై చావక పోవడంతో మరింతచికాకుగా చూస్తున్నాను పిక్చరును. ఉన్నట్టుండి మేనేజర్ గారు నన్ను తట్టారు... "చచ్చిరి పోదగుల్!" అనుకుని ఇక్కడకూడా ఏ ఫైలు సరిగ్గా రాయలేదనో చివాటు పెడతారేమో అనుకుంటూనే "ఏమిటిసార్?" అన్నాను మెల్లగా పెదవులమీది వినయంతో.

"ఏం లేదు... ఈరోజు 'వేణు' అనే పేరుతో పత్రికలో ఓ కథ వచ్చిందే... అది......"

పొంగివచ్చే సంతోషాన్నాపుకుంటూ కొద్దిగా సిగ్గుపడుతూ అన్నాను... "అది నే వ్రాసింది నండీ!"

"ఓహో అదే అనుకున్నాను! ఎప్పుడు నేర్చుకున్నావోయ్ కథలు వ్రాయటం?" అన్నాడాయన చిరునవ్వుతో!

అబ్బ... ఇప్పటికైనా... ఒక్కరైనా నా కథను మెచ్చుకున్నారనే సంతృప్తి నిండిపోయింది నాలో... మెలగా "ఇదే మొదటి కథ సార్... ఏదో వుబుసుపోక..."

ఉత్సాహంగా చెబుతున్న నామాటలకు మధ్యలోనే అడ్డుపడి అందుకున్నాడాయన "మేనేజర్ గారి కథైతే బాగుంటుందనుకున్నావ్? అంతేగా? అసలు మిమ్మల్ని పొపండలవటం మహాపాపమోయ్! ఎప్పుడైనా లేట్ గా వచ్చినా— నేనంతగా పట్టించుకోనుగదా విశ్వాసఘాతకులు... ఆఫీస్ వగైరా మొదలుకొని నేననే మాటలతో సహా కథట కథ... ఇది ఓ రచనేనా?"

నాకళ్లు తిరిగిపోయినై. నాకింకేమీ వినిపించలేదు. ఆయనకు నచ్చజెప్పటానికి తాతలు దిగిరావాలనే సత్యం తెలుసు కాబట్టి వూరుకున్నాను వింటూ "ఇంకెప్పుడూ ఇలాంటి అవకతవక పనులు - అంటే కథలు రాయకు" అంటూ ఆయన తనదండకం ఆపాడు.

కనీసం లేచిపోదామంటే ఇంటర్వెల్ అయినా లేదీ షోలో. చచ్చినట్టు పిక్చరయ్యేంత వరకు కూచుని నల్లులబాధతో సహా ఈ ఆశీర్వచనాలు కూడా జతచేసుకు బయటపడ్డాను. రమణ మాత్రం... పిక్చర్లోని ఏవేవో సంగతులు చెబుతున్నాడు.

ఇంటికి పోవటానికిష్టంలేక నేరుగా హోటల్ కువెళ్ళి భోంచేసి అలా భానుమూర్తి ఇంటికి వెళ్ళాను ఎల్లాగో వాడు మాత్రం అనలేదు నా కథేనని. సాయంత్రం దాకా అక్కడేవుండి ఇంటికి వచ్చాను. ఇంకా ఏం తుఫాను ఎదుర్కోవాలో అనుకుంటూ!

తలుపు తీస్తూ చిరునవ్వుతో ఎదురైన పద్మను చూచి ఆశ్చర్యపోయాను. "మధ్యాహ్నం భోజనానికి రాలేదేం?"

"పెడతావో పెట్టవోనని!" అన్నాను నవ్వుతూ.

"పోన్లెండి......బాగా ఓ ముప్పావలా వదిలుంటుంది. మరెప్పుడూ ఇలా చెయ్యకు కదూ...సరేగానీ...మన పక్కింటి సావిత్రి లేదూ? మధ్యాహ్నం వచ్చి ఏమందో తెలుసా?"

"ఏమందేమిటి?" అన్నాను సస్పెన్స్ భరించలేక.

"మీకథ తనను గురించిట" పద్మ విరగబడి నవ్వింది.

"ఓహో...నీగురించి కాదా?" నేనూ పెద్దగా నవ్వుతూ అన్నాను.

"చాలెండి. కాస్త రెడీ అయితే 'అపరాధి' కానే? పిక్చరుకెళదాం. నే రెడీ అయ్యాను" పద్మ అంది మృదువుగా.

"నే చూశానమ్మాయ్!"

"తెలుసు......సావిత్రి వాళ్ళింటాయన కూడా వచ్చాడట లెండిమ్యాట్నీకి. అయినా నేచూళ్ళేదుగా?" తల దువ్వుకు డ్రస్సు మార్చుకుంటారా? టైం కావొస్తోంది."

"మరి తప్పుతుందా?" అంటూ అద్దం ముందుకు వెళ్ళాను. అదంలో ప్రతిబింబం నవ్వింది. చటుక్కున ఏదో స్ఫురించింది.

"పద్మ... ఇలారా! ఇలారా!"

"ఏమిటి?" ఆదుర్దాగా వచ్చింది పద్మ.

"అదో అద్దంలో చూడు"

ఆశ్చర్యంగా అద్దంలోకి చూస్తూ అంది పద్మ" "ఏ ముందిక్కడ అద్దంలో నా ప్రతిబింబం తప్పిస్తే!"

"అదేమరి! దాన్ని చూచి కోప్పడలేదేం నువ్వు?"

"ఎందుకు?"

"ఎందుకేమిటి? మరి నాకథచూచి నువ్వు నువ్వేమిటి రమణ, మా మేనేజర్...అదో ఇందాకన్నావే సావిత్రీ......ఇంత మంది కోప్పడితే!......" నామాట మధ్యలోనే ఆపింది పద్మ.

"ఓహ్ అదా? అయితే మేము మీకథలో మా ప్రతిబింబాల్ని చూచి అపోహపడ్డామంటారు...అంటే మీ కథ..."

"కేవలం ఓ అద్దంమాత్రమే!" హాయిగా సంతృప్తిగా అన్న నా మాటలు వింటూ,

మెల్లగా అంది పద్మ "సరే......ఊహాలోకంలోంచి వాస్తవ జగతులోకి రాగలిగితే టైం అరుకావొస్తోంది...!" మళ్ళీహాయిగా నవ్వుతూ నా ప్రతిబింబాన్ని చూచుకున్నాను అద్దంలో. ★

మామిడి గుత్తి

ఆ. నరసింహం

మట్టి అరుగుల యిల్లు—పైన తాటాకు కప్పును—తడికతలుపు తోసుకుని లోనికివచ్చాడు ఉస్సురంటూ బుడబుక్కల తారయ్య. చేతిలో ఢమరకం—సంచీ—పైన వేసుకున్న కోటూ నెత్తికి చుట్టిన తలపాగా అన్నీ తీశాడు. చిరాకుగా వే ఉన్నాడు మనిషి. ఆవేళ సంపాదన పాత చొక్కాలూ అవీ అన్నీ నేలమీద వదిలాడు. రెండడుగుల్లో వంటకని ఏర్పాటు చేసుకొన్న—ఆ పాకలోని ఓ మూల—అటు చూశాడు. కేకిని కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయ్ పొగకి. ఆ పుల్లా—పీచూ పొయ్యిలో పొగనే తెప్పిస్తున్నాయ్. వాటతో కేకిని అవస్థపడుతూంది. తారయ్య ఇల్లా అంటూన్నాడు.

“ఏం! తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళనీ—అంత యిదా—కేకినీ—నీకే చెప్పేది దేనికైనా పట్టూవిడుపూ ఉండాల. అనుకున్నావ్. అవలేదు. అవకపోతే అంతేనా. ఇంతగా నేనీ పెద్దతనంలో చస్తూన్నానే. అంతా నీకోసమేక దేతల్లీ! పాపం నరిసిగాడు ఎంత నీకోసం పడిగాడ్పులు పడి, నిన్ను మెప్పించడానికి ఎంత ఇదిచేసిచస్తున్నాడు. హాయిగా వాణ్ణి పెళ్ళాడి సుఖపడరాదూ”. అంటూ చతికిలబడ్డాడు.

కేకిని మాట్లాడలేదు. తండ్రి తనని పెంచాడు. పెద్దజేశాడు. గారాబంగా చూశాడు. తను పెళ్ళిచేసుకోకుండాఉంటే అతనికి బాధే! పాపం! అయితే తానుమాత్రం ఏంచేసింది? అంతావిధి. ఇంతలో ఇంత అఘాతం వస్తుందనుకుందా! సీతయ్య తనను నెత్తిమీద పెట్టుకుని చూచేవాడే! తనకోసం ఎంత తహతహ! తనకీ సీతయ్య అంటే ఎంతమనసు! పైగా గూడెంమొత్తంమీద సీతయ్యతో ఎవరైనా పోటీ చెయ్యగలిగే వారా! ఎంత ధోరణి...ఎంత రాగము... ఎటువంటికమ్మని ఉచ్చారణ...ఇన్నీ ఉంటూ ఎంతవేగం...పోయిన సంవత్సరం పండగల్లో అబ్బా...మరుపురాని ఆ ఘట్టం. గూడెంగూడెం అంతా ఉత్సవం చేసుకొన్నారు. అప్పుడు ఏలేటి జమీందారు గార్ని, లంకల దొరగార్ని, పెదగాడ వీరయ్యగార్ని ఎంతోమంది మోతుబరులను పిలిచారు.

తల్లి పూజ అయ్యాక - విందులో ఇచ్చిన పానకాలూ అవీ అయ్యాక గూడెంలో ఉన్న ఒక్కొక్కరూ, ఆ దొరలను పొగిడి, స్తుతించి- మెప్పించి భక్షీసులు అడగాలి. మరప్పుడు అంతమందిలో ఆడజనం, పిల్లా పెద్దా అంతమందిలో, మరి నరిసిగాడు, దొరకడు అబద్దయ్య-ఎందఱు గళమెత్తి పాడారు గారూ! భావ దొర్లించారు గారూ! ఏం లాభం. ఐదూ, పదే సంపాదన. మరి సీతయ్య వరుసక్రమంగా ఏలేటి జమీందార్ని, లంకలదొరగార్ని, పెదగాడవీరయ్య గార్ని-గొప్పగా స్తుతిస్తూ, దీర్ఘంగా, శ్రావ్యంగా, మళ్ళీ వేగంగా ఆలపిస్తూ- ఇంద్ర, చంద్ర, ఘనకీర్తిసాంద్రా-అంటూ దంచేసి వదిలేస్తే, ముగ్గురూ, మూడుపదులు గల్గిన ముప్పయిరూపాయి లిచ్చివారా!— సీతయెక్కడ—నరసిగాడెక్కడ. నాగ లోకం-నక్క!

కేకిని ఇంకా ఇలాగే ఆలోచించు కుంటోంది. ఆరాత్రి అబ్బ! మామిడిగున్నల నీడల్లో-చందమామ చలువలో-ఊరంత దూరాన్ని సాహెబు బుర్రకథంటే వెళ్ళేరా. ఎవ్వరూలేరు. ఎల్లాగొచ్చేసిండో, అంత కథలోంచి. వచ్చి లేపి-తడిక చప్పుడు కాకుండా, అడుగుల చప్పుడుకాకుండా, అక్కడ చెఱువుదగ్గిఱ, మామిడిగున్నల్లో- ఎంతప్రేమగా మాట్లాడినాడు.

‘కేకినీ నీకెందుకే మాఅయ్యతోటి ఒప్పందము చెప్పి-నీచేతులకు గాజులు తొడుగుతానే. మారాజులందరికీ నేనంటే మోజు. ‘మాకేకినీని కట్టుకుంటాను తండ్రులూ’ అనీ ఆలాపన పాడేనంటే-కోకలు, రయికలు, డబ్బూదస్కం, జరీకండువా, సన్నంచు పంచెలు ఏదిబడితే అదే యిత్తారె. కేకినీ! మా యమ్మతోడు. చందమామతోడు. యీమామిడి గుత్తులతోడు. నువ్వు నాదానివే” అంటూ అబ్బ ఎన్ని చెప్పిండు. ఇంతలో ఇంత అఘాతమా!

అప్పుడే యీ నరిసిగాడు కనిపెట్టి పడి ఏడ్చేవాడు. ఏమీ చేతకానోడు. గళంలేదు. బాసరాదు......

అబ్బా ఆరోజు- ఉదయం ఇంకా పది కాలేదు. లేత ఎండ ఉంది. దిగుడు బావిలో రయిక లేకండా తానా లాడుతూంటే, వెనకపాటునవచ్చి, బావిమెట్టమీదనుంచే ‘కేకినీ’ అన్నాడు: తిరిగిచూస్తే, ఆ తలపాగా - ఆఢమరకం - ఆవేషం - సీతయ్య ఎంతఅందగాడు. అయితే రయిక లేదు. సిగ్గనిపించింది.

“ఇదిగో కేకినీ పెకిరా. అపక్క తిరిగుంటాలే. ఇదిగో మా లచ్చిమిలాంటితల్లి నాపాటకు బహుమానం యిచ్చింది - చూడూ.”

అబ్బ ఎంత చక్కటి రయిక. అసలు చిరగలేదు. పైగా చేతులకు చక్కటి దమ్మిడీలంత గాజు చక్రాలు కుట్టి ఉన్నాయి!

బండమీద కూకుంటే తనకు తొడుక్కోడానికే యిదయితే తనే వెనకనుంచి చెయ్యి తొడిగిండు. ఎంత యిదైపోయింది.


ఎంత విఘాతం! ఆ సీతయ్య యిప్పుడు లేడు. పెద్దజెలు ఏసేసినారు. ఉళ్ళో తగాదాలొస్తే నరిసిగాడిదే పెత్తనం అని తెలిసి- “ఏపనలేని గాడిదా ఇంత అన్యాయా” అని చెప్పి బుఱ్ఱ పగలేసినాడు సీతయ్య. పెద్ద శిక్ష ఏసేసినారు సీతయ్యకి. ఎప్పుడో, ఎప్పుడో ఇంకా చాలా రోజులు ఉండి పోనాయి. తండ్రి తననెవర్ని కాదనుకుందో ఆ మనువే తెచ్చాడు.

ఏడుస్తోంది కేకిని.

తారయ్య ఇక ఉండబట్టలేక పోయాడు:

“నీ ఖర్మ- నరిసిగాడేం తక్కువోడు కాదు- ఇష్టపడి చేసుకొంటా ననుకున్నా- అయినా వాడూ నేనూ ఒప్పందానికి

(48-వ పేజీ చూడండి)



మనిషిలో మనిషి

(నాటకం)

ప్రఖ్యా శ్రీరామమూర్తి

(గతవారం తరువాయి)

మూడో అంకం

జీవన్నాటకం

రంగం : మొదటి అంకం లాగే. మర్నాడు రాత్రి. అంతర్నాటకంలోని మొదటి అంకం అయిపోయింది. రెండో అంకంమీద తెర (అంతర్యవనిక) లేవ సిద్ధంగా వుంది.

యవనిక లేచేసరికి అంతర్యవనిక జారేవుంటుంది. దానివెనక స్టేజిమానేజరు ఉమేష్ రమేష్‌దత్ వేషంలో కుడిపక్కనుంచి ప్రవేశిస్తాడు.

మధ్య గుమ్మంలోంచి శేఖర్ రాజు వేషంలో ప్రవేశిస్తాడు. గురవాచారి వీరభద్రయ్య వేషంలో అతని వెనకే వస్తాడు.

ఉమేష్ : (వస్తూనే స్టేజి విస్పర్‌గా) రెండో అంకంలో వాళ్ళంతా రెడీగా వున్నారా? తెరలేస్తుంది. రఘుపతిగారెక్కడ? అక్కడున్నాడయ్యా రఘు?

గురవా ; మేకప్‌రూంలో లోపల గడియ వేసుక్కూర్చున్నాడు.

[ఎడమవైపునుంచి సుజాతవస్తుంది]

ఉమేష్ : గడియ వేసుకునా?

సుజాత : విస్కీ బాటిలు కూడా లోపలే వుంది.

గురవా : (బిగ్గరగా) అదిప్పుడు తాగితే ఇంకేమన్నా వుందా?

ఉమేష్, (ప్రేక్షకులవైపుచూసి) ష్.

సుజాత : సేజి మీదికి నిజంగా విస్కీ తీసుకొస్తాట.

గురవా : ఫస్ట్ ఆక్టులోనే నానా ఛండాలం చేశాడు—

శేఖర్ : పోనీ అకస్మాత్తుగా అతనికి సుస్తీ చేసిందని ఆడియన్సుకి చెప్పి నాటకం ఆపుచేస్తే—?

సుజాత : అదుగో వస్తున్నాడు.

ఉమేష్: రైట్ అంతా సిద్ధంగావుండండి. (సుజాత, శేఖర్ లతో) మీరు వెళ్ళండి; ఊ.

[సుజాత. శేఖర్ చెరోవైపు వెళ్తారు]

గురవా: ఆ సీసా లాగేద్దురుబాబూ అతగాడి చేతులోంచి. ఇంకొక్క గుక్క పుచ్చుకున్నా మనిషి కంప్లీట్‌గా ఆఫ్!

ఉమేష్: అబ్బ-పోవయ్యా ముందిక్కణ్ణుంచి.

[అటూ యిటూ అంతా సరిగావుందో లేదో చూసి, ఏదోసర్ది, మధ్య తలుపు దగ్గరగా వేసి ఓసారి చుట్టూ చూస్తాడు. గురవాచారి కుడిపక్కనుంచి లోపలికి వెళ్తాడు.]

రెడీ ఎవ్వరబడీ! (గబగబా కుడివైపు వెళ్ళిపోతూ)

రైట్ : కర్టెన్!

[లోపలికి వెళ్ళిపోతాడు. అంతర్యవనిక పైకిలేస్తుంది. ఒక్క క్షణం అవకాశం...

రఘు నెమ్మదిగా కుడిపక్కనుంచి ప్రవేశిస్తాడు. ఒకటో అంకంలోని దుస్తులే ధరించి ఉంటాడు. జుటు రేగి, కళ్ళు తేలిపోతున్నట్టు వుంటాడు. నెమ్మదిగా వెళ్ళి స్టూలుమీద కూర్చుని చేతుల్తో మొహంకప్పుకుని విచారం, ఆ వేదన నటిస్తాడు. కొన్ని క్షణాలతర్వాత లేచి మధ్యతలుపులకేసి తప్పటడుగులతో పోబోయి. వొళ్ళుతిరిగిపడబోయి అంతలోనే కుర్చీ పట్టుకుని నిలదొక్కుకుని శూన్యంగా చూస్తూ—]

రఘు: (అతి మందస్వరంతో—)

గీ॥ వివిధలతాంతమంజరీ విలసనమున
సమద షట్పద సంగీత సంభ్రమమున
లలిత కోమల మాధవీలత పెలంగ
గాచికొని గ్రీష్మమటు తొంగిమాచు
చేలకో

[నెమ్మదిగా డ్రాయింగ్ బోర్డు దగ్గరకు వెళ్లి...అక్కడ కుర్చీలో కూర్చుంటాడు. ఎదర గుమ్మందగ్గిర బెల్ మోగుతుంది.]

రఘు: "కమిన్."

[ఉమేష్ రేడియో కమ్మర్షియల్ రిప్రజెంటేటివ్ రమేష్‌దత్తు వేషంలో ప్రవేశిస్తాడు-చేతిలో చిన్న మైక్రోఫోన్, వైరు వుంటాయి. అటూయిటూ చూడకుండా సరాసరి హాలుమధ్యలోకివచ్చి ఎవరూ కనిపించనందుకు కొస్త గొణుక్కుంటాడు.]

ఉమేష్ : "లోపలికి రావచ్చునాండ?... (గొణుక్కుంటూ) తలుపు దగ్గరగా వేసివుంటే సరికి లోపలికి దూరాను...కర్ర పుచ్చుగోరు కదా - అందులోనూ కొత్తదంపతులు!"

[రఘు చేతనున్న బాకు డెస్కమీద పొడిచి నిలబెడతాడు, ఉమేష్ ఉలిక్కిపడి
వెనక్కి తిరిగి చూస్తాడు]

"క్షమించండిసార్ - చొరవగా లోపలికి వచ్చేశాను ... నేను ... రమేష్‌దత్తుని ... జ్ఞాపకంలేనిన్నా? ... మీతోటి ఇంటర్వ్యూ చేశాను - బ్రహ్మాండమైనసక్సెస్ అయిందది! బ్రాడ్ కాస్ట్ చేసిన మరుక్షణంనుంచీకూడా ఒకటే ప్రశంసలు! వర్షం కురిసినట్లు కురిశాయనుకోండి! ... మళ్ళీ వెళ్ళి మన నూతన దంపతులు పెళ్లయినతర్వాత ఎలా ఫీలవుతున్నారోకూడా ఓ ఇంటర్వ్యూ ఎందుకు తీసుకోరాదనిపించి వచ్చేశానుసార్. నిన్నటి మీ ఇంటర్వ్యూ ఇవ్వాల్టి రెండోభాగంతో ఫినిష్ చేశానంటే శ్రోతలంతాకూడా మహాప్లీజ్ అయిపోతారు - ఎంఛాంట్ ఐపోతారు! చాలా ఇంటరెస్టింగ్‌గా వుంటుంది!"

రఘు : "ఆఁహాఁ?"

ఉమేష్ : మరి యాక్షన్స్ చెప్పండిసార్. మొదటిరాత్రి అయిపోగానే పెళ్ళంటే

మీ కెలాంటి కొత్త అభిప్రాయాలు ఏర్పడ్డాయో ఏమిటో, అసలు జీవితమంటే నే ఇప్పుడు మీ ఔట్ లుక్ ఎలావుంటుందో... అంతే - వెరీ సింపుల్!"

[ఈమాటలంటూ ఉమేష్ బాల్కనీదాకా వెళ్ళి మైక్ వైర్ కిందికి జారవిడిచి వస్తాడు]

రఘు: జీవితమంటే ఇప్పుడు నా ఔట్ లుక్...అవును- అది ఇంటరెస్టింగానే వుంటుంది... సెన్సేషనల్ గా కూడా వుండొచ్చు."

ఉమేష్: ఆఁ అవును. నాకు తెలుసు సార్. అంతా మారిపోతుంది. రోజూ చూస్తున్న ప్రపంచమే ఐనా చచ్చి మళ్ళీ పుట్టినట్టు కొత్తగా కనిపిస్తుంది. అంతే కదుసార్? ఎందుకూ ఇప్పటికే మీలో కొత్త తేడా కనిపిస్తోంది నాకు. నిన్న నే వచ్చేసరికి ప్రపంచాన్నే మొహంమీద తిన్నట్టున్నట్టు మీరు తలమీద నుంచుని వున్నారు. ఇవ్వాళేమో...అక్కడ...ఆ డ్రాయింగ్ బోర్డ్ పక్కన...అదోలా కూర్చునివున్నారు!"

[రఘు శూన్యంగా డ్రాయింగ్ బోర్డ్ వంక చూస్తాడు.]

"మనకు తెలుసుసార్! మీరప్పుడే మారిపోయారు...ఆ- కొత్త పెళ్ళికూతురెలా వున్నారు? ఇంకా నిద్ర లేవలేదను కుంటాను."

రఘు: "లేదనుకుంటాను".

ఉమేష్: "పాశ్చాత్య పద్ధతిలో పెళ్లికొడుకు బెడ్ కాఫీ తీసుకెళ్ళి మేల్కొల్పలన్నా నే నాశ్చర్యపడను"

రఘు: "నేనూ ఆశ్చర్యపడను."

ఉమేష్: "అబ్బ - ఎంత ముచ్చటగా వుంటుందంటే ఆ అనుభవం!"

[బైట కారుహారన్ చప్పుడు. ఉమేష్ కిటికీకేసి వెళ్తాడు.]

రఘు: "పాపం- మీ ముచ్చట తీరుద్దామని నాకూవుంది గాని...అదిలే దిక్కడ.

ఉమేష్: "ఎవరు?"

రఘు: మీనాక్షి. [ఉమేష్ తెల్లబోయి అదోలా చూస్తాడు] అఁహాఁ—మీనాక్షి కాదు...దాని పేరేమిటి...

[జ్ఞాపకంరాదు. రాకపోయినా మరేం ఫరవా లేదన్నట్టు చప్పరిస్తాడు]

ఉమేష్: (నిశ్శబ్దంగా అందిస్తూ) లిలీ.

రఘు: (లేస్తూ, బిగ్గరగా) ఏమిటి?

[లేచి, ఉమేష్ కోసం అటూ యిటూ చూసి, అతని దగ్గిరగావెళ్ళి నిలబడుతాడు]

ఉమేష్: (కంగారుపడి, మళ్ళీ అందిస్తాడు) లిలీ.

[శేఖర్ రాజు వేషంలో వస్తాడు. సరాసరి డ్రాయింగ్ బోర్ వంక చూస్తూ వచ్చి రఘు అక్కడ లేకపోయేసరికి కొంచెం తెల్లబోయి, పక్కకితిరిగి వాళ్లిద్దర్నీ చూస్తాడు. రఘు శేఖర్ని దగరకు రమ్మని చేత్తో సైగ చేస్తాడు]

శేఖర్: "బాబీ!...హమ్మయ్య! ప్రాణం కొంచెం కోలుకుంది!...రాత్రి ఎన్ని సార్లు ఫోన్ చేసినా పలకనే లేదేంరా?"

రఘు: "ఏముంది పెద్ద మాట్లాడటానికి!"

శేఖర్: "రాత్రంతా ఎంతవర్రీ అయ్యాను నీగురించి! కంటిమీద కునుకులేదంటే నమ్ము!"

రఘు: "ఆసంగతి నే నిదివరకే ఎరుగుదును లేరా.

శేఖర్: "ఎలా ఎరుగుదువ్?

రఘు: "రాత్రంతా నీకు నిద్రలేదనా?"

[సోఫా చేతిమీద కూర్చోబోయి కుదురు లేక జారి కిందపడతాడు]

"నిన్ను నేనెరగనంటావురా మైడియర్ రాజూ? (లేచి నిలబడటానికి కృషిచేస్తూ) నే నంటే నీ కెంత అపేక్షో నాకు తెలీదూ? నీ సాహసం-నీ మంచితనం—

శేఖర్: "తెల్లారూ నీకోసం జాగారం చేసి తెల్లారంగానే రాణీకి ఫోన్ చేశాను. లిల్లి సంగతి నీకు మొదట్నుంచీ తెలుసని చెప్పిందది!"

రఘు: "ఊఁ."

శేఖర్: "అప్పుడుగాని నాగుండె కొంచెం తేలికనిపించ లేదు. రాత్రి భోజనమైన తర్వాత ఇహనిద్రపోతానని దాన్ని పొమ్మన్నావటగా?"

రఘు: "అవును."

శేఖర్: "కాని ఆమాట వినంగానే మళ్లీ గుండెల్లో గాభరా పుట్టింది. దాన్ని ఇంటికి పంపించి నువ్విక్కడేదైనా అఘాయిత్యం తలపెట్టావేమోనని భయం వేసింది. వెంటనే బయల్దేరి వచ్చేశాను."

రఘు: (కుడిపక్క ద్వారంకేసి తూలుతూ వెళ్తూ) "ఇప్పుడే వస్తాను—వుండండీ" (మధ్యలో ఆగి వెనక్కి తిరిగి చేటంత చిరునవ్వుతో) బాత్ రూంకి వెళ్తొస్తాను!

[వెళ్ళిపోతాడు. మరుక్షణంలో రఘు అవతల దేనిమీదనో విరుచుకుపడ్డట్టు శబ్దం వినిపిస్తుంది. శేఖర్, ఉమేష్ కొంచెం నిర్ఘాంతపోయి అంతలోనే తేరుకుని నాటకం నడిపిద్దామని చూస్తారు.]

శేఖర్: (త్వరత్వరగా, నేపథ్యంలోని శబ్దాన్ని కప్పిపుచ్చాలని కొంచెం బిగ్గరగా) "మళ్లీ ఇంకో ఇంటర్వ్యూకోసం వచ్చారేమిటి?"

[లోపల రఘు లేవబోతూ మళ్ళీ పడ్డట్టు శబ్దం].

ఉమేష్: "ఆఁ అవునండీ. కాని...పెళ్లికూతురు ఇక్కడ లేదంటారేమిటి?..."

శేఖర్: "అవును - లేదనుకుంటాను. అసలునిజానికి-పెళ్ళేజరగలేదు."

నేపథ్యంలో గొంతుకలు } : ష్ ష్ ష్ [లోపల రభస తగ్గుతుంది]

శేఖర్: "—పెళ్లికూతు రెక్కడుందో ఎవళ్లకీ తెలీదు."

ఉమేష్: "గుడ్ హెవెన్స్! అరెరె- పాపం! ఈ పరిస్థితుల్లో నేడిక్కడ... క్షమించండి-నా కసలీగొడవేం తెలీదు".

శేఖర్: "అవునులేండి-మీకెలా తెలుస్తుందీ."

ఉమేష్: ఇహనైనా నే జారుకుంటే బాగుంటుందనుకుంటాను."

రఘు: (లోపల) ఎక్కడా త్రాగిందీ!

[లోపల రభస మళ్ళీ ప్రారంభం]

శేఖర్ : (త్వరగా) "బాబీతో నే చెప్పి వస్తాలెండి"

ఉమేష్ : "ఆయన ఆశలన్నీ ఇలా నిరాశలు కావడం నాకే చాలా బాధగా వుంది. నిజంగా నిన్నటి ఇంటర్వ్యూ ఎంత అమోఘంగా వుందనుకున్నారు! పాపం—తానను కున్న దొకటి-ఐనదొకటి-"

శేఖర్ : "దాందేముందిలేండి. పరిస్థితులు మళ్ళీ ఇట్టే చక్కబడతాయి. ఒడిదుడుకులు సహజం చూడండి!"

(సైడ్‌వింగ్ లోకి చూస్తూ) ష్ ష్.

లోపల గొంతుకలు } ష్. ష్. ష్. [లోపల రభస ఆగిపోతుంది]

శేఖర్ : "ఖాజీ ప్రేమను సామాన్యంగా ఏ స్త్రీకూడా కాదనలేదు లిలీ తప్పకుండా తిరిగొస్తుందని నా నమ్మకం."

ఉమేష్ : "ఆ మాట ఆయనతో కూడా చెప్పండి. మనిషి కాస్త కోలుకోవచ్చు."

శేఖర్ : "తప్పకుండా చెప్తాను. (కుడి పక్క ద్వారంకేసి చెయ్యిజాచి) అదుగో వస్తున్నాడు."

[రఘు రాడు. ఒక్కక్షణం అవకాశం శేఖర్ అటువైపు కాస్త ఆగుర్దాగా చూసి... నెమ్మదిగా దగ్గి—] వచ్చేస్తాడను కుంటా నిహ.

[ఉమేష్ నెర్వస్ గా మైక్ వైరు చుట్టలు చుడుతూంటాడు.]

ఉమేష్ ఆ ఆ—వచ్చేస్తారు. [మరో కాస్సేపు నిశ్శబ్దం.]

శేఖర్ : (బిగరగా) ఇంకో క్షణంలో వచ్చేస్తాడండీ బాబీ.

[ఉమేష్‌వైపు తిరిగి హి గీవ్స్ ఎ సిక్లీ స్మైల్. మళ్ళీ కాసేపు అవకాశం.]

ఆ...మీ పని...మీ వుద్యోగం చాలా ఇంటరెస్టింగ్ గా వుంటుందనుకుంటాను.

ఉమేష్ (రఘు రావాల్సిన వైపు ఆతురాగా చూస్తూ) ఆ ఆ?

శేఖర్ : (బిగరగా) మీ వుద్యోగం ఇంటరెసింగ్ గానే వుంటుందా అని అడుగుతున్నా.

ఉమేష్ : ఏమన్నారు? ఆ ఆ—చాలా ఇంటరెస్టింగ్ గా వుంటుందండీ.

శేఖర్ : ఒక్క క్షణమైనా తీరిక వుండదేమో...

ఉమేష్ : అబ్బే—ఎక్కడండీ-[మళ్ళీ కాస్సేపు నిశ్శబ్దం]

శేఖర్ : ఇంతసేపు ఏం చేస్తున్నాడబ్బా బాబీ?

ఉమేష్ : ఇంకో క్షణంలో వచ్చేస్తాడనుకుంటాను.

శేఖర్ : ఆ రావాలి మరి. (కొంచెం ఆగి కుడిపక్క ద్వారంకేసి పోతూ) నే పోయి చూసివస్తాను. (గుమ్మందాకా వెళ్ళి ఆగి) బాబీ!

[రఘు లోపల్నుంచి ఎవరో తోసినట్టు రంగంమీదకు వచ్చిపడతాడు]

ఇదిగో—రానేవచ్చాడు!

రఘు: (ఉమేష్‌తో) మీరు...మీరు... ఏమిటి అన్నారిందాక? ప్రపంచానికి మరో సందేశం ఇవ్వమన్నారుకదా నన్ను?

ఉమేష్ అన్నాను...కాని...

[రఘు అతని చేతిలోంచి మైక్ లాక్కుని అందులోకి మాట్లాడతాడు]

రఘు: నిన్న నా ప్రియురాల్ని గురించి చెప్పాను మీకు...నా పెళ్ళి సంగతికూడా ప్రామిస్ చేశానుకదూ?...కాని ఆ పెళ్ళి జరగలేదు-నా ప్రేయసి మరో ప్రియుడితో లేచిపోయింది. ఏముంది-మామూలు కథే! మీకు చెప్పాల్సినంత విశేషమేంలేదు కాని ...చెప్పకుంటేగాని నా వేదన చల్లారదు - ప్రపంచంలోని దుఃఖభారమంతా నాకు తోడై నిలుస్తుందేమోనని నా ఆశ-నాలాంటి అభాగ్యుల దుఃఖభారం. మనసారా ప్రేమించి నా ప్రతి ప్రేమకు నోచుకోని మేము-పరిత్యక్తులమైన మేము-ఏ కౌకులమైపోయిన మేము - విషాద భారంతో కుంగిపోతున్న మేము, చితికిపోయిన హృదయాలు మోడు వారిన మనసులం ఇసుక్కుపోయిన గుండెలం-మేము ఇహ నే మొహం పెట్టుకుని ప్రపంచంలో తలెత్తుకు తిరుగుతాం? దేనికోసం బతుకుతాం? దేనికోసం ప్రాకులాడుతాం? 'నేనే నువ్వు-నువ్వే నేను!' 'ప్రళయం వచ్చినా మన ప్రేమకు భంగం లేదు!' హుం-ఎన్నిసార్లు ప్రమాణాలు చేసుకున్నాం! ఎన్నిసార్లు శపథాలుపట్టేం! చివరికి మిగిలినవవ్వే! పాతవాసనలు-పాతపురాణాలు-గత చరిత్ర స్మృతులు! అవ్వే మిగిలాయి చివరికి. కాని నా ప్రేమ అజరామరమైనది. నా ప్రేమ శాశ్వతమైనది. నా ప్రేమకు తిరుగులేదు. ప్రతిఫలం కోరని ప్రేమ నాది! నే బాధపడ్డా ఫరవాలేదు- నే వ్యథచెందినా ఫరవాలేదు - నా హృదయం శిధిలమై జీర్ణమై విశీర్ణమైనా ఫరవాలేదు. నే నేకాకినైపోయినా ఫరవాలేదు. నా ప్రేమైకమూర్తి స్మృతిని మాత్రం కలుషితం చెయ్యను. అమరమైన ఆ పవిత్ర ప్రేమను సజీవంగా వుంచుతాను. ఏమైనా సరే ఒక్క సంగతి జ్ఞాపకం పెట్టుకుంటాను-పవిత్రమైన ప్రేమ అజేయమైంది-ప్రేమ సర్వసమర్థమైంది- ప్రేమ అమోఘమైంది-ప్రేమ...ప్రేమ...

ఉమేష్ : (అందిస్తాడు) స్వర్గసమానమైంది.

[రఘు శూన్యంగా చూస్తాడు]

ఉమేష్ : (మళ్ళీ అందిస్తాడు) స్వర్గం!

రఘు : ఏమిటి?

శేఖర్ : (ప్రేక్షకులకువెన్నిచ్చి) స్వర్గం.

రఘు : (వున్నట్టుండి) నరకం! ప్రేమ నరకం! భూలోక నరకం! రౌరవనరకం! పగవాళ్ళకన్నా వద్దీ ప్రేమనరకం!

[ఉమేష్, శేఖర్ నిర్ఘాంతపడి రఘువంక చూస్తారు. ఓక్షణం నిశ్శబ్దం.]

ఉమేష్ : (మైక్ తీసుకుని, వైరుచుట్ట చుడుతూ వెకిలిగా చిరునవ్వునవ్వుతూ) రియల్లీయె ఛార్మింగ్ స్పీచ్! వెల్-థేంక్యూ సో మచ్, క్షమించండి పిలవని పేరంటంగా నే జొరబడ్డట్టున్నాను. గుడ్...గుడ్...

రఘు : గుడ్ బై" [ఉమేష్ గబగబావెళ్లి పోతాడు. రఘువెళ్లి తలుపు వేస్తాడు.]

శేఖర్ : ఉం. ఐతే నువ్వు కులాసాగానే వున్నావన్నమాట!

రఘు : ఓ మాం—ఛి దిలాసాగాకూడా వున్నాను.

శేఖర్ : అధమం మతిచలించి పిచ్చైనా ఎక్కుతుందని భయపడ్డాను

రఘు : "హోఁ, ఇలాంటివి నే నసలు

పట్టించుకోవ్రా. చూడు—ఇంకా నేనడవ గలను—పాడగలను—మాట్లాడగలను— ఇంకా కావాలంటే తల్లకిందులుగా నుంచో గలను కూడాను!"

[తల్లకిందులుగా నిలబడటానికి ప్రయత్నించి నిలబడలేకపోతాడు. వెక్కి వెక్కి వస్తున్న నవ్వు దాచుకోడానికి ప్రయత్నిస్తాడు. శేఖర్ కూడా తననవ్వాపుకుంటాడు.]

ఏమిటి : తలకిందులుగా నుంచోలేననుకుంటున్నావా?

[మళ్ళీ ప్రయత్నించి కిందపడుతాడు]

అవును-నుంచోలేనట్టేవుంది.

[శేఖర్ రఘుని చెయ్యి పట్టుకు లేవదీస్తాడు రఘు శేఖర్ ముఖంలోకి చూస్తూ]

ఉరేయ్ శేఖరం-నే నీ అంకం పూర్తి చెయ్యలేన్రా.

శేఖర్ : (త్వరత్వరగా "ఐతే ఏంచేద్దామనుకుంటున్నావిహానువ్వు?"

రఘు : ఏం చేద్దాం చెప్పు?

[శేఖర్ తెల్లబోయి రఘువంక చూస్తాడు]

శేఖర్ : (నాటకం సాగించాలని) అఁదాఁ- వేళాకోళం కాదు-నిజంగా నే నీ ఫ్యూచర్ ప్లాన్స్ ఏమిటి?

రఘు : నీ ప్లాన్స్ ఏమిటి?

శేఖర్ : (ఇటు తిరిగి ప్రాంప్ట్ చేస్తూ నిరీక్షిస్తాను.

రఘు : నిరీక్షిస్తాను.

శేఖర్ : ఎందుకు? ఎవరికోసం?

రఘు : అవును - ఎందుకు? ఎవరికోసం? ఆఁ...ఆఁ...

శేఖర్ : (అందిస్తూ) లిలీకోసం.

రఘు : "లిల్లికోసం."

శేఖర్ : ఎంతకాలమనిరా? నీ జీవితాంతం నిరీక్షిస్తూనే కూర్చుంటావా?

[రఘు మాట్లాడకుండా జేబులోంచి విస్కీ సీసా తీసి టేబులుమీద గ్లాసులో వొంపుకుంటాడు. శేఖర్ గాబరాతో అటూ యిటూ చూసి సీసా లాక్కోబోతాడు. రఘు తప్పించుకుంటాడు.

శేఖర్ నెమ్మదిగా అతన్ని సమీపించి భుజంమీద చెయ్యివేసి...]

బాబీ! నీ శ్రేయస్సు కోరేవాణ్ణి—నే నొక్కమాట చెప్పనా?—

రఘు : (మర్చిపోయి) వొద్దు.

శేఖర్ : (తెల్లబోయిచూసి, సర్దుకుని, లేనినవ్వు తెచ్చిపెట్టుకుని) చెప్పమని నీ వుద్దేశం- కదూ?

రఘు : (విస్కీ తాగుతూ) కాదు, "నువ్వేం చెపావో నాకు ముందే తెలుసు."

శేఖర్ ; అదే నీకు తెలీదు. నీ కింకా తెలీకపుందే నే చెప్పదలుచుకున్నది చెప్పి తీరతాను. లిల్లి ఎలాంటి మనిషో నువ్వు గుర్తించలేకుండా వున్నావ్. దాని బుద్ధి నువ్వెరగవ్. దానికి నిలకడలేదు. నీతీ నియమం అసలే లేదు. సీతాకోక చిలుకలా కనిపించిన ప్రతిమొగాణ్ణీ-

రఘు : చాల్లే అపు!

శేఖర్ . నే నాపను-

రఘు : (శేఖర్ చొక్కా కాలరు రెండు చేతులా పట్టుకుని ఊపిరి తిరగనంతపనిచేస్తు) అది నిజంగా ఎవళ్లతోనూ లేచిపోలేదు, రేపీ పాటికల్లా నన్ను వెతుక్కుంటూ వస్తుంది. అలాంటప్పుడు నువ్వింత అసభ్యంగా అసహ్యంగా నీచంగా నా ప్రేమమూర్తి మీనాక్షిని- (దిద్దుకుంటూ) లిల్లీని గురించి-

శేఖర్ : (నెమ్మదిగా విడిపించుకుంటూ) ఆనగ్న సత్యం నువ్వు గుర్తించాలి. అది గుర్తించనంత వరకూ నీ ఖర్మ దానికోసం ఎదురుతెన్నులు చూట్టమే అవుతుంది.

[రఘు ఓపక్కకిపోయి బిగ్గరగా అవులిస్తాడు]

ఎప్పటికప్పుడే ఏదో సమాధానం చెప్పుకుంటావ్. పొద్దున్నే వస్తుందని సాయంత్రం అనుకుంటావ్. సాయంత్రంవస్తుందని పొద్దున అనుకుంటావ్. పనీ పాటా మానేస్తావ్. తిండీ తిప్పలూ సహించవ్ - నిద్ర అసలే పోవు. ఇంతేనా నీ జీవితం? ఇలాగే గడుపుతావురా జీవితాంతం?

[కాస్త అవకాశం]

రఘు, (లేస్తూ) ఓ - నాదా యిప్పుడు డైలాగ్?...ఆఁ - అదసలు తిరిగి రాదని సమాధానం చెప్పుకుంటేమటుకు జీవితాంతం జీవించగలనంటావా?

శేఖర్ : ఎందుకుజీవించలేవ్? ఓమాదిగా అదేపోయి.

రఘు : ఇంకోమాదిరిగా?

శేఖర్ : ఇంకేమాదిరి?

రఘు : నేను మీనాక్షిని ప్రేమిస్తున్నాను.

శేఖర్ · (సర్దుకుని) కాస కామన్‌సెన్స్ ఉపయోగించరా.

రఘు : హుఁ! కామన్‌సెన్స్!...ప్రేమ- కామన్‌సెన్స్! ఒకటి పుడితే రెండోది గిటుతుంది. క్వైట్ ఆపోజిట్!

శేఖర్ : నువ్వు లిల్లిని మర్చిపోవాలి బాబీ.

రఘు : "మర్చిపోవాల్సిందేనా రాజా? (తూలుతూ ఆ చివరిదాకా వెళ్తాడు) ఎలా?"

శేఖర్ : (అతన్ని జబ్బ పట్టుకుని ఆపి) "దానికి నేనో ప్లాను ఆలోచించాను - నవ్వకు. చాలా సీరియస్‌గా చెపుతున్నాను - నువ్వు రాణీని పెళ్ళిచేసుకుంటే? నువ్వంటే దానికి తగని అభిమానంకూడాను. పైగా కవిత్వం రాస్తుంది మీయిద్దరికీ సరిగ్గా జతకుదుర్తుందిరా!"

రఘు : "అవును - సరిగ్గా జతకుదుర్తుంది."

[విడిపించుకుంటాడు]

శేఖర్ : "అంత తొందరగా ఒప్పుకుంటున్నావ్ - బాగాలేదా నేచెప్పింది?"

రఘు : "చాలా బాగుంది. మా కాపరానికి వేరే పెద్దయిలు చూసుకోనక్కర్లేదు కూడాను. జైల్లోనే కాపురం పెట్టొచ్చు."

శేఖర్ : "ఎందుకు?"

రఘు: "పెళ్ళిమీద పెళ్ళికి! రాణీకి ఇదివరకే పెళ్లయిందా నా పిచ్చిరాజా!'

శేఖర్ : "నిజం? నాతో ఎప్పుడూ అననైనా లేదు!"

రఘు: (మెటికలు విరుస్తూ)"జీవితమంటే అంతేరా బ్రదర్-అన్నీ ఎండమావులు!"

శేఖర్ : "దానిభర్త ఎవరు?"

రఘు: (శూన్యంగా) ఎవరు?"

శేఖర్ : (తల చేతుల్లోనొక్కుకుని అతనికెదురుగావెళ్ళి నిలబడి) దానిభర్త ఎవరు?

రఘు: భర్తా? దానికోభర్త వున్నాడా? ఆఁ-ఆఁ- అవును. 'తాగుబోతువెధవ-జూదరి-పచ్చిపోకిరి. దాన్ని వదిలేసిపోయి ఏడాదైంది. అయినా వాడంటే పడిచస్తుంది ఇది!..."

[ఆగి తర్వాతివాక్యం ఏదో జ్ఞాపకంచేసుకుంటూంటాడు.]

ప్రాంపరు: (లోపల్నుంచి) నేను... నే నేమో...

[రఘు అటువేపు శూన్యంగా చూస్తాడు.]

నేను... నే నేమో లిల్లీ అంటే పడిచస్తాను.


రఘు: "లిల్లీఅంటే పడిచస్తాను నేనూ!...

[గబగబా సైడ్‌వింగ్ దగ్గిరకు వెళ్లి ప్రాంపరు చేతిలోంచి పుస్తకం ఊడబెరుక్కువచ్చి స్టూలుమీద ఒక కాలుపెట్టి నుంచుని కొద్దిక్షణాలపాటు తన పోర్షను మనసులో చదువుకుని పుస్తకం సైడ్‌వింగ్ లోకి గిరవాటువేస్తాడు.]

"నేను... నే నెమో...లిల్లీ అంటే పడిచస్తాను నేనూ! చాలా విషాదకరమైన తత్వమేగాని ం జూ-పీపుల్ హు సీమ్ మేడ్ ఫర్ యీచ్ అదర్ నెవర్ సీ ఇన్‌టు గెట్ టుగెదర్" (కాస్త ఆగి) ఛీ-వెధవ డైలాగు-ఖచ్చితంగా రాసిపారేశాడు. నిన్నటిదాకా ఏమిటో అనుకున్నా గాని ఈ రచయిత—

ఒకళ్ల కోసం ఒకళ్లు పుట్టినట్టుంటారు చూడు—వాళ్ళు జీవితంలో ఛస్తే కలవలేరు గదా—!

(47-వ పేజీ చూడండి)



[ఆది పర్వము — తృతీయాశ్వాసము]

తే. తల్లి నీకులగోత్ర సౌందర్యములకుఁ, దగినపతిఁ గంటి దానికిఁ దగఁగ గర్భ
మయ్యె నీదుగర్భమున వాఁ డఖిలభువన, వహనమహనీయుఁ డగుచక్రవర్తిసుమ్ము.

వ. నీధర్మచరితంబునకు మెచ్చితి నీవు గోరినవరం బిచ్చెద వేఁడు మనిన శకుంతలయు నాచిత్తం బెప్పుడు ధర్మువునంద తగిలి యుండును నా కుద్భవిల్లెడుపుత్త్రుండు దీర్ఘాయురైశ్వర్యబలసమన్వితుండును వంశకర్తయుఁ గాను వలయు ననిన నమ్మహాముని కరుణించి దానికోరినవరం బిచ్చి యథాకాలవిధుల గర్భసంస్కార రక్షణంబులు సేయించి యున్నంత వర్షత్రయంబు సంపూర్ణం బైన శకుంతలకు భరతుం డుదయించి కణ్వనిర్వర్తితజాతకర్మాదిక్రియాకలాపుం డయి పెరుఁగుచుఁ గరతలాలంకృతచక్రుండును జక్రవర్తిలక్షణలక్షితుండును సింహసంహననుండును దీర్ఘబాహుండును ననంతజవసత్త్వసంపన్నుండును నై పరఁగుచు.

మ. అమితోగ్రాటవిలోనఁ గ్రుమ్మరువరాహ వ్యాళ శార్దూల ఖ
డ్గ మదేభాదులఁ బట్టి తెచ్చి ఘనుఁ డై కణ్వాశ్రమోపాంతభూ
జములం దోలిన కట్టుచుం బలిమి మై శాకుంతలుం డొప్పె వ
న్యమదేభంబుల నెక్కుచుం దగిలి నానాశైశవక్రీడలన్.

వ. ఇట్లు వనంబులోనిసర్వసత్త్వంబులను దనమహాసత్త్వంబునం జేసి దమియించుచున్నయాతనిం జూచి యాశ్చర్యం బంది యందలిమును లెల్ల నాతనికి సర్వదమనుం డనునామంబుఁ జేసిరి కణ్వమహామునియు నక్కుమారు నుదార తేజోరూపవిక్రమగుణంబులకు సంతసిల్లి వీఁ డఖిలభువనయౌవరాజ్యాభిషేకంబునకు సమర్థుం డగుదెంచె నని విచారించి యొక్కనాఁడు గూఁతున కిట్లనియె

ఆ. ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి సద్ద తగదు
పతులకడన యునికి సతులకు ధర్మువు, సతుల కేడుగడయుఁ బతుల చూవె.

కణ్వమహాముని శకుంతలను దుష్యంతుపాలికిం బంపుట

వ. కావున నీ విక్కుమారునిం దోడ్కొని నీపతిపాలికి నరుగు మని మహాతపోధనులైన తనశిష్యులం గొందఱం దోడు వంచిన శకుంతలయు దౌష్యంతిం దోడ్కొని దుష్యంతుపాలికి వచ్చి సకలసామంతమంత్రిపురోహితప్రధానపౌరజన పరివృతుం డై యున్నయారాజుం గనుంగొని.

క. గురునాశ్రమంబునను ము, న్నరుదుగఁ బతివలనఁ గనిన యనురాగము నా
దరణము ననుగ్రహంబును, గరుణయు సంభ్రమము నపుడు గానక యెడలోన్.

క. ఎఱుఁగఁడొకో నన్ను నెఱిఁగియు, నెఱుఁగనియట్లుండునొక్కొ యెడదవ్వగుటన్
మఱచెనొకో ముగ్ధు లధిపులు, మఱవరె బహుకార్యభార మగ్నులు గారే.

చ. తలఁపఁగ నాఁడు పల్కినవిధం బెడఁ దప్పఁగఁ జూచెనొక్కొ చూ
డ్కులు విరసంబు లై కరము క్రూరము లైననిమిత్త మేమియో
కలయఁగఁ బల్కరించి రుపకారులు నై రని నమ్మి యుండఁగా
వలవదు బుద్ధిమంతులు నవప్రియు లైన ధరాధినాథులన్.

వ. అని తలంచి చింతాక్రాంత యై శకుంతల వెండియు నాత్మగతంబున.

క. మఱచినఁ దలఁపింపఁగ నగు, నెఱుఁగనినాఁ డెల్లపాట నెఱిఁగింప నగున్
మఱి యెఱిఁగి యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁ గమలగర్భునివశమే.

వ. అయినను వచ్చి మిన్నక పోవంగాదు కావున నాపూర్వవృత్తాంతం బెల్ల నెఱింగించి యే నిక్కుమారుం జూపుదు నని మనంబున నిశ్చయించి శకుంతల యారాజున కి ట్లనియె.

క. జననాథ వేటనెపమున, గొనకొని కణ్వాశ్రమమునకుఁ వచ్చి ముదం
బున నందు నాకు నీయిచ్చినవరము దలంప వలయుఁ జిత్తములోనన్.

క. బాలార్కతేజుఁ డగు నీ, బాలుఁడు నీకొడుకు వీనిఁ బౌరవకులర
త్నాలంకారు నుదారగుణాలయు యువరాజుఁ జేయు మభిషేకముతోన్

వ. అనిన విని దుష్యంతుండు దాని నంతయు నెఱింగియు నెఱుంగనివాఁడపోలె ని ట్లనియె.

క. ఏ నెఱుఁగ నిన్ను నెక్కడి, దానవు మిన్నకయ యనుచితంబులు పలుకం
గా నేల యరుగు మంబురుహానన యెందుండి వచ్చి తెందులకు వడిన్.

వ. అనిన విని వెలవెల్లనై వెచ్చనూర్పు నిశ్శ్వసితయై కెందమ్మిరేకులవలనం దొరంగు జలకణంబులపోలెఁ గోపారుణితనయనంబుల బాష్పకణంబులు దొరఁగం దలవాంచి యారాజుం గటాక్షించుచు హృదయసంతాపంబు దనకుఁదాన యుపశమించుకొని పెద్దయుంబ్రొద్దు చింతించి శకుంతల యారాజున కిట్లనియె.

ఆ. ఏల యెఱుక లేని యితరులయట్ల నీ, వెఱుఁగ ననుచుఁబలికె దెఱిఁగి యెఱిఁగి
యేన కాని దీని నెఱుఁగ రిం దొరులని, తప్పఁ బలుక నగునె ధార్మికులకు.

చ. విమలయశోనిధీ పురుషవృత్త మెఱుంగుచు నుండుఁ జూవె వే
దములును బంచభూతములు ధర్మువు సంధ్యలు నంతరాత్మయున్
యముఁడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహాపదా
ర్థము లివి యుండఁగా నరుఁడు దక్కొన నేర్చునె తన్ను ముచ్చిలన్.

క. నాయెఱిఁగినట్ల యిన్నియు, నీయిచ్చినవరము ధారుణీవర యెఱుఁగున్
నాయందుఁ దొంటియట్టుల, చేయు మనుగ్రహ మవజ్ఞ సేయం దగునే.

క. సతియును గుణవతియుఁ బ్రజావతియు ననువ్రతయు నైన వనిత నవజ్ఞా
న్వితదృష్టిఁ జూచునతిదుర్మతి కిహముం బరముఁ గలదె మతిఁ బరికింపన్.

క. సంతతగృహమేధిఫలం, బంతయుఁ బడయంగ నోపు ననుగుణభార్యా
వంతుం డగువాఁడు క్రియావంతుఁడు దాంతుండుఁ బుత్త్రవంతుండు నగున్.

వ. మఱియును.

సీ. ధర్మార్థకామసాధన కుపకరణంబు, గృహనీతివిద్యకు గృహము విమల
చారిత్రశిక్ష కాచార్యకం బన్వయ, స్థితికి మూలంబు సద్గతికి నూఁత
గౌరవంబున కేక కారణం బున్నత, స్థిరగుణమణుల కాకరము హృదయ
సంతోషమునకు సంజనకంబుభార్యయ,చూవె భర్తకు నొండ్లు గావు ప్రియము

ఆ. లెట్టిఘట్టములను నెట్టియాపదలను, నెట్టితెఱుములను ముట్టఁబడిన
వంత లెల్ల బాయునింతులఁ బ్రజలను,నొనరఁ జూడఁ గనిన జనుల కెందు.

వ. మఱియు భార్య పురుషునం దర్ధం బగుటంజేసి పురుషునకు మున్న పరేతయైన పతివ్రత పరలోకంబునం దన పురుషుం గూడఁ దదాగమనంబు ప్రతీక్షించుచుండుఁ బురుషుండు మున్న పరేతుం డైనఁ బదంపడి తానును బరేతయై తనపురుషుంగూడి నరుగునట్టి భార్యనవమానించుట యధర్మంబు మఱియునుంబురుషుడుభార్యయందు బ్రవేశించి గర్భంబునఁ బుత్త్రుండై తాన యుద్భవిల్లుఁ గావున నఙ్గా దఙ్గా త్సమ్భవసి యనునిది యాదిగాఁ గలవేదవచనంబుల యందును జనకుండును బుత్త్రుండును ననుభేదంబు లేదు.

క. విను గార్హపత్య మనునయ్యనలము విహరింపఁబడి తదాహవనీయం
బన వెలుఁగునట్ల వెలుఁగును, జనకుఁడు దాఁబుత్త్రుఁడై నిజద్యుతితోడన్.

క. తాన తననీడ నీళ్లుల,లో నేర్పడఁ జూచునట్లు లోకస్తుత త
త్సూను జనకుండు సూచి మహానందముఁ బొందు నతిశయప్రీతిమెయిన్.

వ. పున్నామ్నో నరకా త్త్రాయత ఇతి పుత్త్రియనువేదవచనంబు గలదు గావునఁ బుణ్యాచారుం డయినపుత్త్రుం డుభయ పక్షంబులవారి నుద్ధరించుఁ గావున.

మేఘాలు

దారుణ నిదాఘ సూర్యాంశు తప్తదేహ
ధారుణీకాంత విడచు నిట్టూర్పు లిటు
లాకృతులు దాల్చెనన–అనంతాంబరమున
అరుగుచున్నారు మేఘములార! మీరు.

వేటగానిఁగాంచి భీతిల్లి పరువెత్తు
హరిణశాబకముల కరణిమీరు
గ్రాలఁదోడఁగి పారు గగన వీథులఁబర
వాహలిని ఘనాఘనమ్ములార!

స్నానమొనరించి యంబర
మానిని తడియార్పుకొనుచు మఱి విదలింపఁ
గా నటు నిటు నూగాడున
వినవినీల ఘనకేశ విరులు మీరల్.

అరుణమనోజ్ఞ బింబ విమలాకృతి నీలనభోస్థలమ్ము పై
నురవడి గీపెచ్చి యది రొప్పదటంచుఁ దలంచి పూర్తిగాఁ
జెఱుపుట కిట్టులెంతయు మషీపటముల్ బయిపూత వెట్టి నాఁ
డురుతర సృష్టికారుఁడన నొప్పిరి మీరు పయోదమాలికల్.

అరిగెదరేల! యాకసమునందు మనోహర మందయాన వి
స్ఫురణముతో బలాకిక సమూహములార! వినూత్నలజ్జతోఁ
బొరలెడు సద్వధూజనము పోలిక; అయిరి చంచలావళుల్
సురుచిర భూషణమ్ములుగ; లోకసుఖావహ గర్జనాధ్వనిన్

అంబువులందుఁ గ్రుంకుటకు నై చనుచున్నవి దేవతా కరీం
ద్రంబులు; చూడుఁడీ! మెఱపుఁ ద్రాళ్ళను గట్టిగ గట్టినారు; హ
ర్షంబున బృంహితధ్వనులు సల్పుచునున్నవి గర్జనా విధా
నంబుగ—నిట్టు లొప్పెను ఘనాఘన మండలులార! మీగతుల్

గాఢనిదాఘ కాలరవికాంతుల కంతముగూర్చి మీర లా
షాఢము దాసినంతనె ప్రసన్నగతిన్ గగనంపు రావిపై
నాడలు సాగి ముందునకు నూయల లూగుచుఁ బోవఁజొచ్చినా
రాడుచుఁ బాడుచున్ భువనమార్ద్రితతోఁ దలయెత్తి చూడగన్.

గాలి కొంటెపిల్లగాండ్రతోఁ బఱమొడ్డి
పారు పరువులీయు వైపు మీరు
సురకలిడుచుఁ బోవుచున్నారు కద! నభో
గణమునందు మేఘగణములార!

అరుణమయూఖ పావకున కాహుతియై చనుచున్న నీరు పొం
పిరి చను ప్రేమతో దిగిచి పీలిచి గర్భములందు దాచుకొం
దురు గద! మీకు లేదు జడదోషము; నిత్యసజీవ రూప సుం
దర గతి నర్థమందుఁ బయనమ్మొనరింతురు మీరలభ్రముల్.

కమనీయమ్మగు హస్తజాలమును మీకై చాపి భాస్వంత దు
ర్దమ తీవ్రత్వమునుండి నన్ను కృపతో రక్షింపుఁడీ యంచు భూ
రమణీరత్నము వేడినంత ఘనగర్జాకంపితాదిత్య బిం
బ మహావైభవులై కరంగి వెదజిమ్మన్నారె! యంబువుల్

మీగర్జామహనీయ నిస్వనములో మేనెలఁ బుల్కాంకుర
శ్రీ గేహమ్మయి పొంగిపోయెను; సువాసించెన్ సమస్తావనీ
భాగమ్ముల్ నవపుష్పశోభిత కదంబశ్రేణితో; దీయనా
రాగమ్ముల్ మదిలోన సాగినవి వర్షాకాల సందీప్తిలో

వలనల్ల రూడకై వడి
మెలమెల్లగ నీల గగన మేదుర జలధిన్
మెలఁగెడు మిముఁ గనినంతనె
చెలఁగును కలరవము గ్రామసీమలలోనన్.

చారుసురభూప చాప రత్నప్రశస్తి
నురుసు లురుముచు మింట మీ రరుగునపుడు
నెమలి నృత్యమాడుచు సంతసమును కూర్చు
పుడమి చిన్నారి చేలతోఁ బులకరించు.

రాయప్రోలు వెంకటరామయ్య

అనురాగమాలిక

"శేషూ!"...ఇదిపై బెర్తులోంచి వినిపిస్తున్న సుబ్రమ్మణ్యంగారి నాలుగో గర్జన. అంతవరకూ పరధ్యానంగా ఉన్న శేషు తండ్రిగారి గర్జనతో ఉలిక్కిపడి చుట్టూ కలయజూశాడు. తను ఇద్దరు గంగాభాగీరథీ సమానుల మధ్య చిక్కుకొని కూర్చున్నట్టు తెలిసింది. వారిద్దరికీ అవతల ప్రక్కగా చెరోక చిరంజీవి సౌభాగ్యవతి ఆసీనలై ఉన్నారు. తాము బెజవాడలో ఎక్కినప్పుడు ఆ బెంచీ మీద తాను తప్ప మరెవ్వరూ లేరు. ఈలోగా ఈ దుర్భర పరిస్థితి ఎప్పుడు సంభవించిందో శేషుకి అంతు చిక్కలేదు, అక్కణ్ణించి ఊడి పడదామన్నా, బండిలో నిల్చునేందుకూడా చోటులేదు. దానికితోడు ప్రక్కనున్న ముసలి మనుషులిద్దరూ విసనకఱ్ఱలతో విసురుకుంటూ గీతా వ్యాఖ్యానం చేస్తున్నారు. విసనకఱ్ఱలు రెండూ శేషు మొఖం ముందు కల్సుకొని "హల్లో" అనుకుంటున్నాయి. కాస్తోకూస్తో తనకూడా చల్లగాలి సోకుతూనే ఉంది కదా అని వాటి సంఘర్షణకి తానేమో అంతరాయం కలించదల్చుకోలేదు. తండ్రిగారు ఐదవ గర్జనకి లంకించుకునేలోగానే శేషు అప్రయత్నంగా తలపైకెత్తి ఎదురుగా ఉన్న పై బెర్తులోని తండ్రిగార్ని చూసి "పిల్చారా నాన్నా" అందామనుకునేలోగానే, 'ఏరా! పరధ్యానంగా ఉన్నావా?' అని హుంకరించబోయి ఎంచేతో నసిగేశారు. సమాధానం ఆశించే ప్రశ్న కాదు కాబట్టి శేషు తిరిగి పరధ్యానించడాని కుపక్రమించాడు.

నెలరోజుల క్రిందటి సంగతి మరోసారి బుర్రలో మెదిలింది. ఆ వేళ తాను కాలేజీ నుంచి మామూలు వేళకే ఇంటికి వచ్చేశాడు. రోజూ తనకి స్వాగతమిచ్చే 'పిశాచి' ఆ వేళ ఎంచేతో కనబడలేదు. 'పిశాచి' అసలు పేరు జగదాంబ. తన రెండో అన్నగారి మూడేళ్ళ కూతురు. తనుముద్దుగా 'పిశాచీ' అని పిలుస్తాడు. జగదాంబ చిన్నాన్న పిలుపుతో ఎక్కడున్నా చిటికలో వచ్చేసేది. ప్రక్కింటి ఇంజనీరుగారి మూడో అమ్మాయి సుశీల 'తాటకీ' అని ముద్దుగా పిలుస్తుంది. ఇంజనీరుగారి రెండో అమ్మాయికి పిల్లలంటే మహా చెడ్డ కోపం. అయినా జగదాంబ ముద్దు మాటలకి మురిసిపోయి "ఏయ్ మొద్దూ" అని పిలుస్తూంటుంది. ఇహ ఇంజనీరుగారి మొదటి అమ్మాయి పెద్ద మనిషి తరహాగా 'అమ్మాయ్' అంటుంది. కాఫీ టిఫినూ ముగించాక "వదినా పిశాచేదండీ?" అనడిగాడు.

"మధ్యాహ్నంనుంచీ ఇంజనీరుగారింట్లోనే మకాం వేసింది వాళ్ళ" వంట కుపక్రమిస్తున్న వదినగారి సమాధానం. తాను సరాసరి ఇంజనీరుగారింట్లో జొరబడి సుశీల ముద్దులతో ఊపిరి సలపక గారాని కుపక్రమించబోతున్న జగదాంబని చూశాడు. ముందు కొంచెం జంకినా తర్వాత గుండె ధైర్యం చేసుకొని జగదాంబని బలవంతాన లాగేసుకున్నాడు. ఏం జరిగేదీ గమనించేలోపుగానే సుశీల ముద్దాడే

శేషు

సమయానికి జగదాంబ చెంపకి బదులు శేషు చెంప ప్రత్యక్షమయింది. జగదాంబ ఈ విపరీత పరిణామానికి కాబోలు కిలకిలా నవ్వేసింది. ఇంజనీరుగారి రెండో అమ్మాయి పకపకా నవ్వేసింది. ఆగదిలో ఇంకెవరూ లేరు. ఓపావుగంట వరకూ శేషుకీ సుశీలకీ ఏం జరిగినదీ తెలియలేదు. ఇద్దరు నిశ్చేష్టులై ఒకరి ముఖాలొకరు చూచుకుంటున్నారు. పరిస్థితంతా అర్థమయ్యాక సుశీల సిగ్గుతో సగం చచ్చిపోయింది. శేషు సంగతి సరేసరి. 'ఎందుకు వచ్చావ్రా భగవంతుడా' అనుకొని జగదాంబని అక్కడే పడేసి గబగబా గదిలోకి పోయి దీర్ఘంగా ఆలోచించసాగాడు. తానామె చేతిలోంచి ఎందుకు తీసుకోవాలి పాపని? ఇంజనీరుగారు ఊళ్లో ఉన్నప్పుడు తప్ప వెళని తాను ఇవ్వాళ వాళ్లింట్లోకి ఎందుకు వెళ్లినట్టు? పాపం ఆ అమ్మాయి ఏమనుకుంటుంది? అక్కా చెల్లెళ్లిద్దరూ కలిసి ఇంజనీరుగారితో చెప్తే తన పరువు ప్రతిష్ఠ ఏంగాను?

"కాలేజీ లెక్చరర్ వి; పెద్దమనిషి వనుకున్నానయ్యా" అని నలుగురిలోనూ అంటే ఇంకేమన్నా ఉందా?! పైగా సుశీలేం చిన్నపిల్ల కాదు. సుమారు ఇరవై ఏళ్లుంటాయి. ఆయేడే తన కాలేజీలోనే మరో డిపార్టుమెంటులో డిమాన్‌స్ట్రేటర్ గా జేరిందాయెను. ఇంజనీరుగారు చాలా శాంతి స్వభావుడు. ఏంవిన్నా ఏంకన్నా చాలా నిదానంగా తన వివేకాన్నిపయోగించి పరిశీలించి మరీ పనులు చేస్తారు. ఆ విషయం తలలో మెదిలేప్పటికి కాస్త బెంగ తగ్గింది. శేషుకి పైగా ఇంజనీరుగారికి తనమీద చాలా గౌరవం, మర్యాద. రెండేళ్ల క్రితం తను విశ్వవిద్యాలయంలో ఫస్టుక్లాసులో ప్రథముడుగా ఉత్తీర్ణుడయినపుడు తన తండ్రికన్నా ఎక్కువగా సంతోషించారు ఇంజనీరుగారు. అభిమానంకొద్దీ ఆయన ఆరోజున భారీఎత్తున విందు కూడా చేసి తన్నభినందించారు. ఇంజనీరుగారి మొదటిఅమ్మాయికి అప్పటికే పెళ్లయిపోయింది. రెండో అమ్మాయికి ఇటీవలే వివాహం చేశారు. మూడింటరెండు పాళ్ళు బెంగతీరిందాయనకు. ఇప్పుడిప్పుడే సుశీల సంగతి పట్టించుకొని వరాన్వేషణ చేస్తున్నారు. వాళ్ళ అమ్మాయిలందరిలోనూ సుశీలతోనే శేషు కొంచెం అధికంగామాట్లాడేవాడు. ఆ అమ్మాయి కాలేజీలో శేషు కన్పించినప్పుడల్లా చిరునవ్వుతో "నమస్కారం మేష్టారూ" అంటూండేది. తనుకూడా చిరునవ్వుతోనే సమాధానమిచ్చేవాడు. సుశీల అంత అందగత్తె కాకపోయినా ఆమె చిలిపిచేష్టలు చలాకీ తనం అందర్నీ ఆకర్షిస్తాయి. ఆ వేళ జరిగిన సంఘటనతో శేషు సుశీలగురించి ఇంకా నిదానంగా ఆలోచించాడు. వాళ్ల నాన్నగారికి ఆమె ఆఖరికూతురు. సుబ్రహ్మణ్యంగారికి తను ఆఖరి కుమారుడు. ఆమె అక్కలిద్దరికీ పెళ్లిళ్లయి పోయాయి. తన అన్నలిద్దరికీ కూడా పెళ్ళిళ్లయాయి. ఈ విషయాలన్నీ ఇప్పుడే గ్రహించాడు శేషు. మరి కొంత కాలం వెనక్కివెళ్లాడు శేషు. అప్పటికి తను ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆ రోజుల్లోనే ఇంజనీరుగారు ప్రక్కవాటాలో అద్దెకుదిగారు. ఆమె అప్పుడు ఇంటర్ కాబోలు చదువుతోంది. వచ్చిన కొద్దిరోజులకే సుశీల నాలుగిళ్ల వాళ్లతోనూ పరిచయం చేసేసుకుంది. తమఇంట్లో శేషు, వాళ్లమ్మ, అమ్మమ్మ, రెండో అన్నయ్య, అతని సంసారం తప్ప ఇంకెవరూ లేరు. తన పెద్దన్నయ్య హైదరాబాదులోనే స్థిర

పడ్డాడు. ఏడాదికోసారి వచ్చి తల్లిదండ్రుల క్షేమ సమాచారాలు డైరీలో రాసుకుపోతుంటాడు. రెండో అన్నయ్య వాల్తేరులోనే పని చేస్తున్నాడు.

తను ఇంట్లోనే కాక ఆ నాలుగిళ్ల వాతావరణమంతటిలోనూ తనే చాలా చలాకీగా ఉంటూ అమితమైన పెంకితనం చేస్తూండే వాణ్ణి, అనుకునేలోగానే ఈ సుశీలవిషయం తెల్సింది. ఎలాగైనా ఆమెని ఏడ్పించాలని, ఆమెకంటె ఎక్కువగా పెంకితనం చేయాలని ప్రయత్నం చేశేవాడు తను. ఓ నాడు వాళ్లఅమ్మమ్మ జగదాంబని (అప్పటి కింకా ఏడాది నిండలేదు) ఎత్తుకుని ఇంజనీరుగారింటికి పోబోతోంది శేషు చటుక్కున ఆపి పెన్నుతో జగదాంబ అరచేతిలో "పిశాచి" అని రాశాడు. ఓ గంట పోయాక తిరిగివచ్చిన అమ్మమ్మ చేతిలోని పాపని చటుక్కున తీసేసుకుని చూసి ఓ చిరునవ్వు నవ్వుకుని, "అమ్మ దొంగా" అని మనస్సులోనే అనేసుకుని, "ఇదెవరు వ్రాశారు మామ్మా?" అన్నాడు పాప రెండో చేతి మీదున్న 'తాటకి' అన్న అక్షరాలకేసి ఆశ్చర్యంగా చూస్తున్నట్లు నటిస్తున్నా ననుకుంటూ. అమ్మమ్మ ఏదో అర్థమయిపోయిన దాన్లా బోసినవ్వు నవ్వేసి, "ఆ ప్రశ్నకి సమాధానం ఆశించే అడిగేవా?" అంది. అప్పణ్ణుంచే జగదాంబకి ఆ పేర్లు స్థిరమయిపోయాయి. మరోసారి, వాడుకగా కూరలిచ్చే పైడితల్లి మామూగానే తను లేచి కాఫీ ముగించే సమయానికి వచ్చింది. రోజూలాగానే ప్రశ్నిస్తున్నాడు శేషు- "ఒక్కొక్క వంకాయ ఇచ్చేనర చెప్పు" అనీ, "గోరుచిక్కుడుకాయలు వందెలాగ" అనీ, "ఉల్లిపాయలు తుల మెలా ఇస్తున్నావు" అనీను. పైడితల్లికి ఇవన్నీ చిరపరిచితాలైన ప్రశ్నలే కాబట్టి ఏ సమాధానమివ్వదు. కాని ఆరోజుమాత్రం, "గోరుచిక్కుడుకాయలు డజను అరణాలు చేసి ఇచ్చానండి ఇంజనీరు గారింటోనూ" అంది. తనకో మెఱుపులాంటి ఆలోచన వచ్చింది. అమాంతం లేచి వెళ్లి ఓ కాగితం మీద, "గోరు చిక్కుడు కాయలు మీరెన్ని డజన్లు తీసుకున్నారో, ఏ ధర ఇచ్చేరో దయచేసి తెలిపితే మేమొక అర డజను తీసుకుందామనుకుంటున్నాము" అని వాళ్ల మామ్మనో పావుగంటసేపు బ్రతిమాలి ని ఆవు తరాన్ని సుశీలకిమ్మని పంపించేడు. మ్మకూడా చిరునవ్వుతో "సాధారణంగా రేటు ఇరవై నిమిషాలు బ్రతిమాలించుడం! ఇవాల్టికి మాత్రమే నీకు అయిదు నిమిషాలు తగ్గించాను. జాగ్రత్త! ఇంక తగ్గే లేదు" అంటూ వెళ్లిపోయింది. అసలు సమాధానమేరాదని ఆశించిన తనకి మామ్మ కాగితాన్ని తనకియ్యగానే ఆశ్చర్యం వేసింది. వెనుక ప్రక్క నూది మొనతో వ్రాసి



నట్లు రెండే రెండు పంక్తులు కన్పించాయి. గబగబా చదివేశాడు. అమాంతంగా కోపం, పౌరుషం రెండూ ఒకేసారి వచ్చేశాయి. మరోసారి చదువుకున్నాడు. "అబ్బే! మేము డజన్ల లెఖ్ఖన తీసుకోనేలేదండీ. చార్లో సువాసనకని రెండే రెండు గోరుచిక్కుడుకాయలు ఒక్కొక్కటి పావలా చొప్పున బేరమాడి పుచ్చుకున్నాము" అని ఉంది. తన ముఖంలోని భావాలు గమనించిన మామ్మ, "ఏమని ఉందిరా" అంది కొంచెం బిగ్గరగానే. తానసలు సమాధానమివ్వ దల్చుకోలేదు. కాని సుశీల వాళ్ల వాటాకీ తమ వాటాకీ మధ్యన పచార్లుచేస్తోందని పసికట్టి తానేమంటాడో విందామనే కుతూహలంతోనే అలా పచార్లు చేస్తోందని గ్రహించి, తనుకూడా మరి కొంచెం బిగ్గరగానే, "ఆ! ఏం లేదు. ఆవిడకి పైత్యమట. డాక్టరు గోరుచిక్కుడుకాయ కషాయం త్రాగమన్నాట్ట. అదీ ఇంతోటి విశేషం" అన్నాడు. సుశీల కళ్ళు పెద్దవిచేసి, బుంగ మూతిపెట్టేసి చరచరా ఇంట్లోకి వెళ్లిపోయింది.

అనురాగమాలిక

మరోసారి వాకిట్లో సుశీల చేయికాల్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. తన తల్లి వద్దంటున్నా, "ఫర్వాలేదండీ. నాకు వంట బాగానే చాతనవును" అంది. వాళ్ళ ఇద్దరక్కయ్యలు ఊళ్ళో లేరు. (వాళ్ళ భర్తలవేరే ఊళ్ళల్లోనే ఉద్యోగాలు చేస్తున్నారు) తల్లి ఇంట్లోకి రాదు. అదీ పరిస్థితి. శేషు సంచీ పట్టుకొని బజారుకి బయల్దేరాడు. ఇంతలోనే సుశీల వీధిలోకి వచ్చి మామ్మతో (నిజానికి మామ్మ దగ్గర శేషుకి ఎంత చనువో సుశీలకూడా అంత చనువూ సంపాదించేసింది. ఎటొచ్చీ సుశీల "ఏమండీ మామ్మా" అంటుంది, తను ఉత్తినే, "మామ్మా" అనేస్తుంటాడు), "ఏమండీ మామ్మా! ఆయన బజారు కెళ్తున్నట్టున్నారు. మామ్మకూడా ఏదైనా కావాలంటే తెమ్మని చెబ్దురూ," అంది. మామ్మ తన దగ్గరికి రాకముందే తను కలగజేసుకుని, 'ఏదైనా' అంటే నాకర్థం కాలేదు మామ్మా! ఉదాహరణకు ఓ డజను గోరుచిక్కుడు కాయలుకి కావాలేమో కనుక్కో. లేకపోతే ఓ రెండు వీశలు అరటాకులో, ఒ అరవంద విభూతి పళ్ళో కావాలేమో," అన్నాడు. తనకి కూడా నవ్వాగలేదు. కాని ఎలాగో నోరు కదల్చకుండా పెదవులు పళ్ళతో నొక్కిపట్టేడు. సుశీల ముఖం కందగడ్డలా అయింది. చురుక్కున, "ఏమీ అక్కర్లేదు. ఓ అర్థపావు కందిపచ్చడి వేరంచేసి తీసుకురమ్మనండీ" అని తన చమత్కారానికి తనే సంతోషిస్తూ ముసిముసినవ్వులో శేషువైపు ప్రప్రథమంగా ఓరచూపు చూసింది. అసలు సుశీలకి అలాంటి చూపులు చాతవునని కాని, ఈ సమయంలో ఆపని చేసేస్తుందని కాని, అనుకోని శేషుకి ఏనుగంతబలం వచ్చి హుషారుగా "కందిపచ్చడి సంగతి అంతలో చెప్పలేను కాని పళ్ళపొడి పచ్చడికి పనికివచ్చేస్వచ్ఛమైన మేలురకం పచ్చగడ్డి ఓమోపు పట్టుకొచ్చి పడేస్తాను." అని మరి తిరిగిఅడిగిచూడకుండా మెట్లు దిగి వీధిలోకి వచ్చేశాడు. వాళ్ళ మామ్మ ఇలాంటివన్నీ నాటకం చూసినట్లు చూసి ఆనందిస్తుంటేది. ఇలాంటివెన్నో పాతసంఘటనలు గురుకు రాగానే ముసిముసిగా నవ్వేసుకున్నాడు శేషు. కాని ఇవ్వాళటి సంఘటన గుర్తుకురాగానే అతని ఒళ్ళు మళ్ళా జలదరించింది. హఠాత్తుగా లేచివెళ్ళిఅద్దంముందు నిల్చున్నాడు. కాని తనకి సుశీల ముఖమే కన్పించింది. అందులో తాను కాస్సేపు ఆశ్చర్యపడేసి అద్దం ఓసారి తుడిచి, కళ్ళు నలుపుకొని మళ్ళా చూసుకున్నాడు. ఈ సారి శేషు కన్పించాడు. అనుకోకుండానే చెంపనోసారి తడుముకున్నాడు. అతని కేంతోచిందో ఏమిటో చిన్న చిరునవ్వు నవ్వుకొని ఇవతలపడ్డాడు.

ఉద్యోగం వచ్చిందగ్గర్నుంచీ శేషు బాగా మారిపోయాడు. ఇప్పుడు తనకి సుశీలను ఏడ్పిద్దామనే ఉత్సాహాలమే లేదు. సుశీలకి తన నేడ్పిద్దామనీ లేదు. ఏదో కొద్దిపాటి పరిచయమున్న పెద్దమనుషుల మల్లే ఉంటున్నారిద్దరూ ఇంజనీరుగారు ఊళ్ళో ఉన్నప్పుడు తప్ప సాధారణంగా వాళ్ళ గుమ్మంలోకి కూడా వెళ్ళడు తను.

ఆ వేళ సంఘటనతో సుశీల సుమారు అరగంటవరకూ జరిగినదాన్ని కూర్చి తలపోస్తూ సోఫాలో కూర్చుంది. వాళ్ళక్క లాగ్సెక్కులులో నవ్వేస్తూ తల్లితో చెప్పేసింది జరిగిందంతా. తల్లి ఈ విషయాన్ని అంతగా పట్టించుకున్నట్టే లేదు. ఎప్పుడురాని శేషగిరిరావు ఇవ్వాళ హఠాత్తుగా ఈ వింత వాతావరణాన్ని సృష్టిస్తాడని ఎలా అనుకోగలదు తను? వచ్చినా ఒక కేక వేస్తె తనే వచ్చి వాళ్ళపాపని ఒప్పజెప్పేసేదికదా, అప్పుడు స్ఫురణకు వచ్చింది శేషు కాలేజీ నుంచి వచ్చేప్పటికి స్వాగతం చెప్పేపాపని తాను అటకాయించేసిందన్న విషయం. నిజానికి తాను అలా చేస్తున్నానని అనుకోనే లేదసలు. అందుకతను కోపగించే చేతిలో పాపను లాక్కున్నాడో ఏమిటో? ఏది ఎలా ఉన్నా జగదాంబ, తన అక్కయ్య వరుసగా కిలకిలా పకపకా నవ్వేస్తుండగా అతని చెక్కిలి ముద్దాడేశానే అన్న విషయం గుర్తుకు రాగానే మరోసారి భారీఎత్తున ఆమె సిగ్గుపడిపోయింది. అతను తన్నపార్థం చేసుకున్నాడో ఏమిటో! రేపు తండ్రి రాగానే అతనో లేక అక్కయ్యో లేక తన తల్లో జరిగిందంతా పూసగుచ్చినట్లు చెబితే యింకేమన్నా వుందా? చచ్చేట్లు చీవాట్లు వేస్తయ్యరూ? "అతను మంచివాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఇదే విషయాన్ని అతను ఏ పదిమందిలోనో నాను మాత్రంగా అన్నా మన దుష్ప్రతిష్ఠ లేనుపుకాయి అన్న సంగతి ఆలోచించావా? కొత్తిగా చిన్నపిల్లవి కనుకనా, ఇష్టం వచ్చినట్లల్లా గంతులేయడానికి" అని ఝాడించేస్తారే. అప్రయత్నంగా సుశీల కళ్ళలో రెండు నీటిబిందువులు నిలిచాయి. చటుక్కున లేచి కళ్ళు రెండూ తుడుచుకొని అద్దంముందు నుల్చొంది. ఎదురుగా తన రూపానికి బదులు ఏవేవో ఆకారాలు తేలగా పరుగెడుతున్నట్లు కనపడింది. సుశీల కొంచెం భయపడింది. కళ్ళు శుభ్రంగా తుడుచుకొని మళ్లా చూసింది. ఈసారి తన ప్రతిబింబమే కనపడింది కాని ఆ ముఖంలో కళ లేదు. ఓ శవానికి ఫొటో తీసి ఉంచారా అన్నట్టుంది వేషం. ఓ అరగంట క్రితం పాపాయితో ఆడుకుంటున్న తను ఇంతలోనే ఇలా అయిపోయింది! బహుశా ఇదంతా తన భ్రమే నేమో! రుమాలుతో తన ముఖాన్నోకసారి తుడుచుకుంది. పెదవులు తుడుచుకొంటూండగా మరోసారి సిగ్గేసింది రుమాలునెవ్వు అదోలా చూసి చటుక్కున ముద్దుపెట్టేసుకుంది. మనసులో ఏం మెదిలిందో ఏమిటో చిన్న కూనిరాగం తీస్తూ ఇంకా పట్టపగ్గాలు లేకుండా నవ్వుకుంటున్న అక్కయ్య దగ్గరికి వెళ్ళి, "పో అక్కయ్యా దూకావుటే అమ్మా" అంది.

ఆ రోజునుంచీ సుశీల శేషుని చూసినప్పుడల్లా తలవంచుకుని పోయేది. అదంతా కోపంలాగానే తోచింది శేషుకి. తను కూడా ఆ అమ్మాయి కన్పించేసరికి అప్రయత్నంగానే తలవంచేసేవాడు. కాలేజీలో తోటివారంతా గుర్తించిన విశేషమేమిటంటే ఎప్పుడూ వినవచ్చే "నమస్కారం మేష్టరూ" ఇప్పుడు వినిపించటం లేదు.

శేషూ, అన్న మొదటి గర్జనతోటే ఈ సారి మెలకువ వచ్చింది శేషుకి. అప్పటికప్పుడే తండ్రి పెట్టెంపసర్దేసి క్రిందికిదిగి తన ప్రక్కన కూర్చొని ఉన్నారు. తా నిదవరలో ఈ ప్రపంచంలోకి వచ్చినప్పుడున్న పూర్వసువాసినీ ద్వయం, ఆ చిరంజీవి సౌభాగ్యవతుల జతమాత్రం లేవు' కంపార్టుమెంటులో. ఇదీ శుభసూచకమే నేమో అనుకున్నాడు మనసులో సుమారు పన్నెండయింది వాల్తేరులో జనతా ఆగేసరికి.


స్టేషనులో ఇంజనీరుగారు ఆయన మొదటి ఇదరమ్మాయిలు స్వాగత చెప్పేసరికి, ఎన్నడూలేని ఈ కరుణారస వృష్టి ఏమిటి చెప్మా అని అత్యాశ్చర్య పోయేంతపనిచేసి మానేశాడు. "పెళ్ళికొడుకుని స్వయంగా తీసుకొనిపోదాని కొచ్చినట్లున్నారే" అన్న నాన్నగారి మాటలు తన కర్థంకాలేదు. బహుశా వాళ్ళ సుశీలకి పెళ్ళిసంబంధమేదైనా కుదిరిందేమో! అదేమిటో ఆ ఆలోచన కొంచెం కష్టంగానూ, వెగటుగానూ తోచింది. తనకి కలత తీవ్ర

గానే తల్లితో బెజవాడ వెళ్ళాడు. ఇప్పుడు శెలవలైపోయాయి. ఇంకో వారంరోజుల్లో కాలేజీలు తెరుస్తారు. ఇంకో వారంరోజులు శెలవలున్నాయని తెలిసికూడా తండ్రికేం బుద్ధిపుట్టిందో, "వాల్తేరుపోదాం పదరా" అన్నారు. తను చెప్పేది విన్పించుకోకండానే, "నాకు మళ్లా మళ్లా శెలవు దొరకదురా" అంటూనే ప్రయాణానికి ఏర్పాట్లు చేయించారు.

ఇంటికొచ్చేసరికి వదినగారు ముసి ముసి నవ్వులో తన్నాహ్వానించింది. అక్కడి వాతావరణం కొద్దిగా కొత్తగా తోచింది తనకు. తన కళ్లు అప్రయత్నంగా ఒక వ్యక్తి కోసం గాలించాయి. సాయంత్రంవరకూ సుశీల కనిపించలేదు. సాయంత్రం రోజూ బీచికిపోయే సుశీల ఆ రోజు వీధిలోకికూడా వచ్చినట్లు లేదు. "బహుశా ఊళ్లో లేదేమో" అనుకున్నాడు. మరి అక్కగార్లిద్దరూ ఊళ్లోనే ఉండగా తనెక్కడికి ఉడాయించినట్లు? వదిన నడుగుదామనుకున్నాడు కాని వేళాకోళం చేస్తుందేమోనని మానేశాడు.

ఆ రాత్రతనికి తిన్నగా నిద్రపట్టలేదు. ఆ మగత నిద్రలోనే కలలాంటదికాబోలు చిన్న సైజుది ఒకటొచ్చేసింది. తానూ, సుశీల ఒకే సోఫాలో దూరదూరంగా కూర్చున్నారు— "ఆహా! ఇది సంభవమా!" అనుకున్నాడు కొద్దిగా తెలివితెచ్చుకొని తరువాత ఏం జరుగుతుందో అనే కుతూహలంతో చటుక్కున మళ్ళా కలలోకి వచ్చేశాడు. కళ్లు మూసేసి. సుశీల ఏదో మాట్లాడుతోంది. తను శ్రద్ధతో "ఊఁ" కొడ్తున్నాడు. జగదాంబఓసారి వీధిలోకివచ్చి ఇద్దర్నీ చూసి కిలకిలా నవ్వుకుంటూ గదిలోకిపోయింది. ఓ పావుగంట కాబోలు అయిఉంటుంది. ఇంతలో అగదిలోంచే జగదాంబే మళ్ళావచ్చింది. ఈసారి ఇదివరకు జగదాంబకన్నా చాలా పొడుగా ఉంది. చకచకానడిచేస్తోంది. తమవేపోసారి చూసి, ఈసారి కిలకిలా బదులు గలగలా నవ్వేసి లోపలికి పోయింది. తనింకా పూర్తిగా ఆశ్చర్యపోకముందే మళ్ళా జగదాంబ పైకివచ్చింది. ఈసారి చిన్నచీర జాకెట్టు తొడుక్కొని ఓ భూలోకరంభలా కన్పించింది. ఈసారి నవ్వు పకపకామని ధ్వనించింది. ఈసారి జగదాంబ లోపలికి వెళ్ళిపోలేదు. నేనేదో మాట్లాడుదామనుకున్నానుకాని సుశీలే తన సంశయం తీర్చేసింది. "లోపలికిపో జగదాంబా! వాళ్ళవాళ్ళ నిన్ను చూడటానికి వస్తున్నారు" "అలాగే పిన్నీ" అంటూ లోపలికి పోయింది జగదాంబ— "ఆహాహా! సినిమాల్లో ఆడపిల్లలు పెరిగినట్టే పెరిగావే పిశాచీ అనుకున్నాడు పూరిగా తెలివితెచ్చుకొని. అంగులో మరో విశేషం! "పిన్నీ" అని కమలా పిలుస్త సుశీలని. "వండర్ ఫుల్" అని పెద్ద పొలికేక పెట్టేశాడు. లేచికూర్చున్నాడు మంచంమీద. 'ఇంక నిద్రపోకూడదు' అని తీర్మానించుకున్నాడు. లైటు వేసి టైము చూశాడు పావుతక్కువనాలుగయింది. ఫర్వాలేదులే అనుకొని టూత్ బ్రష్‌తో మేడ దిగేశాడు. తాను తప్ప ఇంట్లో మిగిలినవాళ్ళంతా అప్పటికప్పుడే ఎవరి పనులు వాళ్ళు చేసుకుపోతున్నారు.

సుమారు పదిగంటల వేళప్పుడు ఇంజనీరుగారు సుబ్రహ్మణ్యంగార్నీ, శేషునీ ఫలహారానికి పిలిచారు. తన కప్పుడే భోజనం వేళ కావస్తోంటే ఈవితంతు ఫలహారాలేమిటి చెప్మా అనుకొని కూడా అదీ విప్పకుండానే పోస్టాఫీసునుంచి వచ్చిన తను తండ్రి వెనకనే వెళ్ళాడు. ఇంజనీరుగారింట్లో ముందుహాల్లో మూడుసోఫాలు వేయించారు. మధ్య సోఫాలో తనూ తండ్రీ కూర్చున్నారు. తమ కెదురుగా ఉన్న సోఫాలో ఇంజనీరుగారు కూర్చున్నారు. కుడిప్రక్కనున్న సోఫాలో ఇంజనీరుగారి పెద్దమ్మాయి, రెండో అమ్మాయి కూర్చున్నారు. ఉండుండి హఠాత్తుగా ఇంజనీరుగారు ఓ పొలికేక వేశారు. ఆయ నేమని కేకేశారో తన కర్థం కాకపోయినా, మరుక్షణంలో సుశీల, వాళ్ళమ్మ చాలాచాలా సరంజామాతో నింపిన రెండు ప్లేట్లతో ప్రత్యక్షమయేరు. అప్పటి సుశీల నిజంగా అప్సరసే అనిపించింది తనకళ్ళ. ఆ వేళ ఎన్నడూ లేంది చాలా విచిత్రంగా అలంకరణ చేసుకుంది. వాళ్ళమ్మ తెచ్చిన ప్లేటు తమ ముందుంచింది. అప్రయత్నంగా ఆమె కళ్లూ తన కళ్లూ కలుసుకున్నాయి. ఆనాటి సంఘటన తరువాత ఒకరికళ్లొకరు చూసుకోవడం ఇదే మొదటిసారి. ఆమె వెళ్లి తండ్రి ప్రక్కగా కూర్చుంది. కాఫీ ఫలహారాలయాక ఇంజనీరుగారే మొదలుపెట్టేరు. "ఏం నాయనా ఇవాళ్టి ప్రిపరేషన్లెలా ఉన్నాయి. అన్నీ మా సుశీల స్వహస్తాల్తో చేసినవే! ఇదివరకు నువ్వు వేళాకోళం చేసేవాడివి మా అమ్మాయికి వంటే మీ చాతకాదంటూ."



అది నిజమే ఒకప్పుడు కాని ఇవ్వాళ్టి పదార్థాలు 'అన్నీ'

(మిగతా 43 లో)

నక్షత్ర ఫలితాలు

[10-9-58 మొదలు 16-9-58 వరకు]

	శు	కు	
	తే 16 దీని కన్యలో రవి ప్రవేశించును.		
	కర్కాటక సింహ, కన్య తులలలో చంద్రుడు.		రబు కు
	శ	గురా	

అశ్విని [చూ, చే, చో, లా]

గత రెండు వారములనుండి కలుగుచుండిన ఆటంకములను గడిచి, అధికారుల సహాయముచేతను, మీ యుక్తిచేతను కార్యసిద్ధి పొందుతారు. ఆర్థికస్థితి బాగుపడుతుంది. వారమంతా తొట్రుపాటుతో ఏమిచేసిందికి తోచకపోయిననూ కార్యక్రమము ఒకదారిన నడుస్తుంది. ప్రయాణము అధికారుల ఆదరణ, ధనలాభము, బంధుదర్శనము, కార్యసిద్ధి కలుగుతవి. డాక్టర్లకు, గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు, చిత్రకారులకు, నటీనటులకు యోగకాలము. విద్యార్థులకు మేలుగా వుంటుంది. కవులు నూతన రచనలు సాగిస్తారు.

* భరణి [లీ, లూ, లే, లో] *

ఈ వారము మీకు యోగకాలము. అన్ని ఇబ్బందులు తీరుతవి. అనుకున్న సొమ్ము చేతికి వస్తుంది. కోర్టుదావాలు అనుకూలముగా తీర్పుఅవుతవి. మగపిల్లల లాభము కొరకు కొన్ని యేర్పాట్లు చేస్తారు. నూతన కార్యములను ప్రారంభిస్తారు. ప్రభుత్వ సన్మానము జరుగుతుంది. పండితులతో జో తిషగోష్ఠి జరిపి నూతనాంశాలు తెలుసుకుంటారు. వారమంతా యోగదాయకముగా వున్నా ఆందోళన యెక్కువగా వుంటుంది. విద్యార్థులు శ్రద్ధతో కొత్తసంగతులు తెలుసుకుంటారు. ఉపాధ్యాయులకు, పండితులకు, న్యాయవాదులకు మేలుకాలము.

* కృత్తిక [ఆ, ఈ, ఊ, ఏ] *

ఈ వారము మీకు యోగదాయకమైననూ మానసికాందోళన వుంటుంది. ధనయోగము కలుగుతుంది. కవితాగోష్ఠి, గానసభలవంటి వినోదాలలో బంధుమిత్రులతో కలిసి పాల్గొంటారు. ఇదివరకు అనారోగ్యముతో వున్న దూరస్థులైన ఆప్తులు కోలుకుంటూ వున్నట్లు వార్త తెలిసి సంతోషము పొందుతారు. కవులకు, గాయకులకు, నటీనటులకు యోగకాలము. నూలు, బట్టలు, వెండి, బియ్యము వ్యాపారస్తులకు వారమంతా మేలుగా వుంటుంది విద్యార్థులకు చదువు సరిగా జరుగుతుంది నీటిపై ప్రయాణము చేయవలసివస్తుంది.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

గత వారము పూర్తికాకుండా వుండిపోయిన కార్యములు ఈ వారము లాభకరముగా ముగుస్తాయి ధనయోగము అనుకున్నదానికన్నా ఎక్కువగా వుంటుంది. శుభ కార్యాలోచనలు చేస్తారు. పుణ్యకార్యములలో పాలొంటారు. సాంఘికసేవచేసి కీర్తి పొందుతారు. విద్యార్థులకు మేలుగా వుంటుంది. నూతన కార్యారంభము గురించి ఆలోచనలు చేస్తారు. విలువగల వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము కలుగుతుంది. ఉద్యోగస్థులకు అధికారము పెరుగుతుంది. 11, 12 తేదీలలో సంఘసేవ, కార్యసిద్ధి, ఆప్తులతో విందు, వినోదము. 15, 16 కుటుంబకలహము, ఆపైని శాంతి.

బి. నరసింగరావు.

* మృగశిర [వే, వో, కా, కీ] *

ఈవారము యత్నకార్యములకు ఆటంకములు కలుగుతవి. కార్యభారము ఎక్కువగుటవల్ల తీరుబడిలేని కార్యక్రమము కలుగుటచే అకాలభోజనము చేయుటచేతను వుష్ణాధిక్యముచే కళ్ళుమంట, కాళ్లుపీకు, కడుపునొప్పివంటి అనారోగ్యసూచనలు కనబడగానే ఔషధచికిత్స పొందుట మేలు. ధనాభావముచే గృహావసరములు తీరక స్పర్థలు కలుగుతవి. వర్తకులకు శ్రమ ఎక్కువ, లాభము తక్కువ. ఉద్యోగస్తులు అధికారుల ఒత్తిడి తట్టుకోలేక శెలవు పెట్టవలసివస్తుంది. రాజకీయవాదులకు మేలుగా వుంటుంది. వారమంతా భయాందోళనలతో కూడివున్నా 11, 12 తేదిలలో పిత్రువర్గమునుండి సహాయము, కార్యలాభము కలుగుతవి.

* ఆరుద్ర [కూ, ఖ, జ, ఛ] *

ఈవారము మీకు నిరాశగా వుంటుంది. అయిననూ మిత్రుల సహాయమువల్లను క్రమేణా కార్యలాభమును పొందుతారు. రహస్యములను కనిపెట్టుటకు ప్రభుత్వముచే నియోగించబడుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగస్తులకు మంచిరోజులు కావు. బదిలీ అయే సూచనలున్నవి. వర్తకులకు మాంద్యము. విద్యార్థులకు శ్రద్ధ తక్కువ. 11, 12 ప్రయాణము, విదేశీయులతో పరిచయము, వింతవస్తువుల సంపాదన, కార్యసిద్ధి, ఆపైని ఆప్తుల ఆరోగ్యము గురించి చింత.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈ వారము అనుకున్నట్టుగా పనులు జరగవు ధనాభావముచే యిబ్బంది ఎక్కువగా వుంటుంది. ఎవరి సహాయము కోరి కార్యము చేదామనుకున్నారో ఆ వ్యక్తవల్లే మీకు ఆటంకములు కలుగుతవి. ఆధ్యాత్మిక చింత కలవారగుటచేత ఈశ్వరకృపవల్ల క్రమేణా అన్ని కష్టములు గడిచి కార్యసిద్ధి పొందుతారు. ఇంట్లోవారి ఆరోగ్యము ఆందోళన కలుగచేస్తుంది. ఉద్యోగస్తులకు ఒత్తిడి. వ్యాపారస్తులకు నిరాశ. విద్యార్థులకు అశ్రద్ధ. 11, 12 తేదిలు, నష్టద్రవ్య లాభము, సాధుసాంగత్యము, ఆత్మవికాసము, కార్యసిద్ధి 15, 16 ఆరోగ్య చింతచే ఆందోళన.

పుష్యమి [హూ, హే, హో, డా]

ఈ వారము మీకు అనుకూలతకన్న ప్రతికూలత ఎక్కువ బంధువుల రాకపోకలవల్ల ఖర్చు ఎక్కువ. రావలసిన డబ్బు చేతికందక పోవడముచేతను అశాంతి. కోర్టు వ్యవహారములు కొంతవరకూ అనుకూలిస్తవి. పరులకు సహాయము చేయడానికి పాటుపడి, మాట దక్కక నిందలను పొందుతారు. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలవల్ల కార్యభారము ఎక్కువ. వర్తకులకు వ్యవహారముపట్ల పేచీలు. భార్యకు అనారోగ్యము. 10 కార్యభారము, ఆటంకములు, త్రిప్పట. 11, 12 స్వల్పముగా ధనయోగము, కార్యలాభము. 15, 16 అనారోగ్యము, నిందలు, పేచీలు.

* ఆశ్లేష [డి, డూ, డే, డో] *

మీ ఆలోచనలు కార్యరూపమునకు వచ్చేందుకు ఎన్ని ఆటంకములు కలిగినా నిరుత్సాహపడక పట్టుదలతో ప్రయత్నించి తుదకు కార్యసిద్ధిని పొందుతారు. సమయానికి డబ్బుచేతికిరాక అప్పు చేయవలసి వస్తుంది. కాని వారాంతమునకు తీరుస్తారు. యంత్రములవలగాని, అగ్నివల్ల గాని, ఎత్తయిన స్థలమునుండి పడుటవల్లగాని అవయవములకు కలిగే గాయములు జాగ్రత్తవల్ల తప్పవచ్చు. రసాయనిక శాస్త్రిజ్ఞులకు లోహపు సామానులు, రంగులు వ్యాపారస్తు

లకు కష్టముతో కూడిన లాభము. ఇంజనీరింగు శాఖ ఉద్యోగులకు యంత్రములను నడుపు నిపుణులకు మేలు కాలము. 11, 12 కార్య సాధన, ధనలాభము. 15, 16 ఆరోగ్యచింత, ప్రమాద సూచన.

* మఖ [మా, మీ, మూ, మే] *

ఈ వారము మీకు ధనయోగము. వ్యవహారములలో జయము. శుభకార్యాలోచనలు చేస్తారు. బంధు దర్శనము, విద్యాప్రాప్తి, నూతన కార్యలాభము, ఈశాన్యదిక్కునుండి ఉత్తరములు వచ్చుట, జ్ఞానమార్గ ప్రసంగములు, యుక్తిగా ప్రసంగించుట, గణిత జ్యోతిష శాస్త్ర చర్చలు, సుఖభోజనము వంటి మంచిఫలితాలు కలుగుతవి. ప్రత్తి, దూది, నూలు, వస్త్రములు, ఇత్తడి, కంచు మొదలగు సరుకుల వ్యాపారస్తులకు లాభము. కవులకు, శిల్పులకు, చిత్రకారులకు, నటీనటులకు మేలు కాలము.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
మో, టా, టీ, టూ

ఈ వారము శుభకార్యాలోచనలు జరుగుట, పుత్రప్రాప్తి సూచనలు, ధనలాభము, భాగ్యవృద్ధి, బిరుదులు పొందుట, ఆకస్మిక ప్రభు సన్మానము, ఘన కార్యాచరణ, దేవ బ్రాహ్మణ భక్తి, పుణ్యకార్యములు చేయుట పుణ్యక్షేత్ర సంచారము, వైద్య జ్యోతిష శాస్త్ర ప్రసంగములువంటి మంచియోగాలు కలుగుతవి. విద్యార్థులకు మేలుగావుంటుంది. ఉపాధ్యాయులకు, పండితులకు, న్యాయవాదులకు, న్యాయస్థాన వుద్యోగులకు మంచి కాలము.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
[టే, టో, పా, పీ]

ఈ వారము మీరు వినోదములలో పాల్గొనుట, దధి, క్షీర, మధుర పదార్థయుక్త సుఖభోజనము వెండి పాత్రలలో చేయుట, తలంచిన కార్యములలో జయము, నీటిమీద ప్రయాణము, తెల్లని వస్తువులు కొనుటవంటి మంచియోగములు కలుగుతవి. ప్రత్తి, దూది, నూలు, తెల్లని వస్త్రములు, వెండి, బియ్యము ద్రవపదార్థ వస్తువుల క్రయ విక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, నటీనటులకు మేలు కాలం. శుభయోగాలున్నా వారమంతా భయాందోళనలతో కూడి వుంటుంది.

* హస్త [పూ, ష, ణా, ఠ] *

ఈ వారము ధన ధాన్య వృద్ధి పశుసంపద కృషిమూలకముగా లాభము వివాహాది శుభ కార్యాలోచనలు చేయుట, ఇష్టవస్తులాభము, పరోపకారమువల్ల కీర్తి ప్రభుత్వ కార్య నిర్వహణవల్ల గౌరవమువంటి రాజయోగములు కలుగుతవి. విద్యార్థులు వినోదములలో పాల్గొన్నా చదువు బాగా సాగుతుంది. వర్తకులకు ఖరీదైన సరుకుల క్రయ విక్రయములలో లాభము, కవులకు గాయకులకు కళాకారులకు నటీనటులకు యోగకాలము. 13, 14 కుటుంబ కలహము, ఆ పైని శుభయోగములు.

చిత్త [పే, పో, రా, రి]

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ. రాబడి తక్కువ. గృహావసరములు తీరనందున స్పర్థలు ఆరోగ్యము సరిగా లేని సూచనలు కనబడగానే గ్రహరాజైన రవికి శాంతిచేయుట మేలు. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలు. వర్తకులకు ఆందోళన. విద్యార్థులకు చదువు సరిగా సాగదు. 11, 12 పితృవర్గమునుండి సహాయము కార్య లాభము కలుగుతవి, 15 16, ఆరోగ్య భంగము, రాజకీయవాదులకు ఆందోళన.

* స్వాతి [రూ, రే, రో, తా] *

ఈ వారము అనుకొన్న సొమ్ము సకాలములో చేతికి రాదు. కార్యాచరణకు పాలుపోని అనిశ్చిత స్థితిలో వుంటారు. చేదామనుకున్న పనులకు మొదట్లో ఆటంకములు కలిగినా వారాంతమునకు మిత్ర సహాయమువల్ల కార్యానుకూలత పొందుతారు. వర్తకులకు నిరాశగా వున్నా వారాంతమునకు లాభము. ఉద్యోగస్తులకు వనపర్వత ప్రాంతములకు బదిలీ అయే సూచనలున్నవి. 10 అనిశ్చితస్థితి ఆటంకములు. 11, 12 ప్రయాణము, విదేశీయులతో పరిచయము. విచిత్ర వస్తుసంపాదన, మిత్రసహాయము, కార్య లాభము 15, 16 అప్పుల ఆరోగ్యముగురించి చింత, గృహకలతలు.

* విశాఖ [తీ, తూ, తే, తో]*

ఈ వారము మీకు మిశ్రమయోగము. ధనలోపము వుంటుంది. అనుకున్నట్టుగా పనులు జరగవు. కోరినసహాయము లభించదు. అవసరములు తీరక ఆందోళన కలుగుతుంది. దైవముపై భారము వేసి కార్యసాధనకు ప్రయత్నించి ఫలమును పొందుతారు. వర్తకులకు చాలా కాలమునుండి నిలిచిపోయిన పాతబాకీలు వసూలుఅవుతవి. వ్యర్థప్రసంగములవల్ల ఉద్యోగస్తులు అధికారుల ఆగ్రహమునకు లోనౌతారు. 10 ధనలోపము, ఆటంకములు. 11, 12 పుణ్యపురుషుల సాంగత్యము, ఆత్మవికాసము, శాంతి, పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, నష్ట ద్రవ్యలాభము. 15, 16 ఇంట్లోవారి అనారోగ్యముచే ఆందోళన.

* అనూరాధ [నా, నీ, నూ, నే] *

మీ ఆలోచనలు ప్రకారము కార్యక్రమాలు సాగించుకోడానికి కొందరు అడ్డువస్తూవుంటారు కొన్ని సందర్భాలలో అశాంతి, బంధువిరోధము వస్తవి. డబ్బుయిచ్చి పుచ్చుకొనేపట్ల వివాదాలు వస్తవి. కోర్టువ్యవహారములు అనుకూలముగా తీర్పు

—ధరలు:—

నూలు, వస్త్రములు: నిలకడగా వుండును.

నూనె దినుసులు: మార్పు లేదు.

బెల్లము, పంచదార, చింతపండు: నిలకడగా వుండును.

ఆహారధాన్యములు: మార్పు లేదు.

పప్పుదినుసులు: నిలకడగా వుండును.

వెండి. బంగారము: మందమగును.

సువృష్టిగా వర్షించును.

* * *

జన్మనక్షత్రము బట్టిగాని, జన్మనక్షత్రము నెరుగనివారు నామనక్షత్రము (వారి వారి పేర్ల ననుసరించి పేరు మొదటి యక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకొనునది. కృష్ణుడను పేరునకు మృగశిరా నక్షత్రమున్నూ, హృష్ణుడను పేరునకు స్వాతియు, శ్రీధరుడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలకుడనే పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకొనునది.

వున్నా మరికొన్ని కొత్తచిక్కులు కల్గుతవి. భార్య ఆరోగ్యము చెడే సూచనలున్నవి కొర్రలు, రాగులవంటి అపరదినుసులు, మినుములు, ఉప్పు, నువ్వులు, నూనె సంబంధముగు వస్తువుల వర్తకులకు లాభము. అన్యజాతివారివల్ల గౌరవము కలుగుతుంది. 10 ఆటంకములు, వివాదాలు, త్రిప్పట, శ్రమ. 11, 12 కొంత యోగప్రదముగా వుంటుంది. 15, 16 భార్య అనారోగ్యముచే చింత.

జ్యేష్ఠ [నో, యా, యీ, యూ]*

ఈ వారము ఎంత ప్రయత్నించినా కార్యసాధనలో అనేక ఆటంకాలు కలుగుతవి. సాహసము, పట్టుదలగలవారగుటచేత నిరాశ పొందకుండా కలిగిన చిక్కులను విప్పుకుని మేలు పొందుతారు. సోదర సహాయమువల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. జాగ్రత్తగా వుంకుటవల అవయవములకు దెబ్బలు తగిలే ప్రమాదము తప్పవచ్చును. 10 కార్యభంగము, మనోవ్యథ 11, 12 సోదర సహాయము, ధనలాభము, కార్యానుకూలత. 15, 16 ప్రమాదము. గనుల యజమానులకు, భూగర్భశాస్త్రజ్ఞులకు, లోహ, ఖనిజ వ్యాపారస్తులకు, పోలీసుశాఖ ఉద్యోగులకు కష్టముతో కూడిన యోగము.

* మూల [యే, యో, బా, బీ] *

మీరు ధైర్యముతో వృత్తి ఉద్యోగాలలో ముందడుగువేసి హోదా ఆదాయము పెంచుకొనగలుగుతారు. కొంత అనుకూలతలు ఏర్పడుతవి. మీ బుద్ధిబలమువల్ల ఉపద్రవా

లను సాధించుతారు. మీరు వేసుకున్న పథకం ప్రకారము అన్ని విధాలా డబ్బు చేతి కందుతుంది. మనుష్య సహాయము కూడా కలుగుతుంది మాటపలుకుబడితనంతో పరిస్థితులను అనుకూలమైన మార్పులకు తెచ్చుకొన కలుగుతారు. ఈశాన్య దిక్కునుండి బంధువుల కుశలవార్త తెలుస్తుంది. గణిత శాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, చిత్రకారులకు, నటీనటులకు యోగకాలము.

పూర్వాషాఢ [బూ, ధ, ఫా, ఢా]

ఈ వారము మీకు యోగప్రదము. గత వారము అవకుండా నిలిచిపోయిన కార్యములు ఈ వారము సుముఖమవుతాయి. అధికారముతో పాటు ధనాదాయముకూడా పెరుగుతుంది. బిరుదులు పొందుట, సన్మానము వంటి రాజయోగాలు కలవు పండితగోష్ఠి, నూతన గ్రంథములు చదువుటచే విజ్ఞానాభివృద్ధి కలుగుతుంది. పిలల యోగక్షేమాల విషయములో మీరు కొన్ని యేర్పాటుచేస్తారు. వర్తకులకు లాభయోగము. విద్యార్థులకు మేలుకాలము. న్యాయస్థాన ఉద్యోగస్థులకు, ఉపాధ్యాయులకు, పండితులకు, న్యాయవాదులకు మంచికాలను.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

ఈవారము లౌకిక వ్యవహారరంగములో చాలా జయప్రదముగా వుంటుంది. ఆదాయము ఎక్కువవుతుంది ఇంటోవారి ఆరోగ్యము బాగుపడుతుంది. నీటిపై ప్రయాణము చేయవలసి వస్తుంది. కవితాగోష్ఠి, గాన సభలు మున్నగు వినోదములతో బంధుమిత్రులతో కలిసి పాల్గొంటారు. విద్యార్థులకు మేలుకాలము. దధి క్షీర మధుర పదార్థ యుక్తసుఖభోజనము చేస్తారు. బియ్యము, నూలు, బటలు, వెండిసరుకుల వ్యాపారస్థులకు లాభము. కవులకు గాయకులకు, నటీనటులకు యోగకాలము. శుభయోగములున్నా వారమంతా మానసికాందోళనతో కూడి వుంటుంది.

శ్రవణము [జూ, జే, జో, ఘా]

ఈవారము మీరు గౌరవ మర్యాదలు పొందగలుగుతారు. ఇతరుల శాంతి సౌఖ్యాల కోసము మీరు ఎంతైనా శ్రమపడి కీర్తి పొందుతారు. డబ్బురాబడి బాగుంటుంది. ఆపుల శుభకార్యాలగురించి తగిన నిర్ణయాలు జరుగుతవి. స్త్రీలతోనూ, బంధు మిత్రులతోనూ కలిసి విందు వినోదములలో పాల్గొంటారు. విద్యార్థులకు మంచికాలము. వర్తకులకు విలువగల సరుకుల క్రయవిక్రయములతో ద్విగుణీకృతలాభము. కవులకు గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. 13,14 అధికఖర్చులు 16 కుటుంబ కలహము.

* ధనిష్ఠ [గా, గీ, గూ, గే] *

ఈ వారము కార్యభారము ఎక్కువ. రాజవార్తా ప్రసంగములు, వింతమాటలు వినుట, పరాక్రమమువల్ల ఘనత, ధనలాభము ప్రయాణము వుంటవి. అకాలభోజనమువల్ల వేడిచేసి, బలహీనత, కడుపునొప్పి, కళ్ళు మంట వంటి సూచనలు కనబడగా ఔషధ చికిత్స పొందుట మేలు. ఉద్యోగస్థులకు అరణ్య, పర్వత ప్రాంతములకు బదిలీ అవుట గాని, శెలవు పెట్టుటగాని జరుగును. విద్యార్థులకు మంచి కాలముకాదు. 11, 12 పితృవర్గమునుండి సహాయము. 13, 14 కార్యభారము. 15, 16 అనారోగ్యము.

* శతభిషం [గో, సా, సీ, సూ]*

ఈ వారము ప్రతిపనికి అనవసరముగా ఆలస్యము జరుగుతుంది. ఏ పని చేసేందుకు సమాధానము కుదరక చికాకు పడతారు. ఆశాభంగము ఎక్కువ వర్తకులకు లాభము తక్కువ. రహస్యములను కనిపెట్టుటలో నేర్పరితనమువల్ల జయము పొందుతారు. ఉద్యోగస్థులకు వన పర్వత ప్రాంతములకు బదిలీ అవవచ్చును. వారాంతమున అంతవరకూ తటస్థముగావున్న మిత్రుని సహాయముచేత కార్యానుకూలతను పొందుతారు. ప్రయాణములో కలసిన విదేశీయునితో స్నేహమేర్పడి విచిత్రవస్తుసంపాదన చేస్తారు. 13, 14 ఆత్మీయుల ఆరోగ్యచింత.

పూర్వాభాద్ర [సే, సో, దా, దీ]

ఈ వారము ఎవరి సహాయము పొంది మీరు కార్యములు చేసుకుందామనుకున్నారో అతనివల్లనే ఆటంకములు కలుగుతవి. ధనాభావం ఎక్కువగా వుంటుంది. ఆధ్యాత్మికచింత కలవారగుటవల్ల ఈశ్వర కృపచే అన్ని కష్టములు తీరి కార్యానుకూలత కలుగుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము ఆందోళన కలుగజేస్తుంది. ఉద్యోగస్థులకు ఒత్తిడి. వ్యాపారస్థులకు మొదట్లో నిరాశగావున్నా వారాంతానికి కొన్నాళ్ళనుండి రాకుండా నిలిచిపోయిన బాకీలు వసూలవుతవి. విద్యార్థులకు చదువు సరిగా జరగదు. 11, 12 కార్యానుకూలత, నష్టద్రవ్యలాభము, పుణ్యక్షేత్ర సంచారము, దేవతా దర్శనము.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, ధా]

ఈ వారము బంధువుల రాకపోకలవల్ల ఖర్చు ఎక్కువ. రావలసిన డబ్బు చేతికందక పోవుటచేతను అశాంతి కోర్టు వ్యవహారములు కొంతవరకూ అనుకూలిస్తవి. పరులకు సహాయము చేయడానికి పాటుపడి, మాట దక్కక నిందలను పొందుతారు. ఉద్యోగస్థులకు కొత్త సమస్యలవల్ల కార్యభారము ఎక్కువ. వర్తకులకు వ్యవహారము పట్ల పేచీలు. భార్యకు అనారోగ్యము. 10 కార్యభారము, త్రిప్పట. 11, 12 స్వల్పముగా ధనయోగము, కార్యలాభము. 13, 14 నిందలు, పేచీలు. 15, 16 ఆరోగ్య చింత.

* రేవతి [దే, దో, చా, చీ] *

ఈ వారము అనుకున్నట్టుగా పనులు జరగవు. ధనాభావముచే ఇబ్బంది కలుగుతుంది. బంధువులకు సహాయము చేయబోయి జరగక మాటపడి మనోవ్యథ పొందుతారు, వాహనములవల్లగాని, ఎత్తైన స్థలమునుండి పడుట వల్లగాని, వాడి పనిముట్లవలగాని అవయములకు గాయములు కలుగవచ్చును. యంత్రములు నడుపు నిపుణులకు, రసాయన శాస్త్రజ్ఞులకు, గనుల యజమానులకు కష్టముతో కూడిన లాభయోగము 10 ఆటంకములు, నిందలు. 11, 12 ధనయోగము, కార్యలాభము. 15, 16 ప్రమాద సూచన. ★



వనితాలోకం

మ॥ లలితస్కంధము కృష్ణమూలము
శుకాలాపాభిరామంబు మం
జులతాశోభితమున్ సువర్ణ సుమనస్సు
జ్ఞేయమున్ సుందరో
జ్జ్వల వృత్తంబు మహాఫలంబు
విమలవ్యాసాలవాలంబునై
వెలయున్ భాగవతాఖ్య కల్పతరు
వుర్విన్ సద్విజశ్రేయమై.

కృష్ణపరమాత్మ అనే బీజం వ్యాసమహర్షిచే నాటబడి, దర్శనీయములైన శాఖోపశాఖలతో ఆహ్లాదము కూర్చే ఉజ్వలమైన యితిహాసాల నే లతలతో శోభిలుతూన్న భాగవత మహావృక్షాన్ని ఆశ్రయించినచిలుక వోలె తియ్యనైన వాక్కులచే మైమరపింప

లలిత స్కంధము ★

జేసే శుకమహర్షి వాగమృతముచే పీనులవిందై వినువారికి భక్తిజ్ఞాన వైరాగ్యములనే మహాఫలంబుల నొసంగుచూ సజ్జన శ్రేయోదాయకమై భాగవత కల్పతరువు భూమిపై వర్ధిల్లుగాక.

ఆంధ్రీకరించేందుకు సంస్కృత భాగవతము చేపట్టేపట్టగానే భాగవతముగురించి పోతనామాత్యుల అమరవాణి పల్కినపల్కులివి. ఆ మహాకవి వాక్కు సత్యము. అమోఘము. ఈనాటివరకు వెలువడి అజరామమై నిలచిన సకలకళలూ భాగవత కల్పవృక్షము నాశ్రయించి వర్ధిల్లినవే. సంస్కృత వాఙ్మయానికి అలంకారప్రాయమై బాలకృష్ణ ప్రతిపాదితమై వెలుగొందే నారాయణతీర్థుల శ్రీ కృష్ణలీలా తరంగిణి, రాధాకృష్ణుల దివ్య ప్రణయ గాథతో తనువును పులకరింపజేసే జయదేవుల గీతగోవిందము, వీటన్నిటినీ మించి:

శ్లో॥ అహోభాగ్య మహోభాగ్యం నంద
గోపాల సంభవం
ఏ నిత్యం పరమానందం పూర్వజన్మని
సంచితమ్.

అంటూ పరవశించిపోయి రెండవ శ్రీశుకు'లని పేరుగాంచిన లీలాశుకుల కృష్ణకర్ణామృతము మొదలయిన గ్రంథాలు రెండు వేల సంవత్సరాల పూర్వమెప్పుడో అవతరించిన భాగవత కల్పతరువు నాశ్రయించి వేయూను

బి. ఎస్. లక్ష్మి

కున్న వే కాకుండా చిత్రకారులకు, భరత శాస్త్రవేత్తలకూ, పరమ పవిత్ర గ్రంథాలయ్యాయి. కాలము గడచినకొద్దీ ఆంధ్రుల లో సంస్కృతభాగవతాన్ని తమదిగా చేసుకు ఆనందించగల మహాభాగ్యము క్షీణించిందేమో? ఆ కొఱత తీర్చటందుకు,

★ కృష్ణమూలము...

నాబోటి పామరులకుకూడా సులభంగా అర్థమయేందుకు పోతనగారి మధురవాణి తెనుగులోనే తేనెలు వాకలు పోసింది. 'పలికెడిది భాగవత మట పలికించెడి వాడు రామభద్రుండట—' అని చెప్పుకొన్న పోతన్న సిద్ధహస్తంలో ఆంధ్రసరస్వతి అపూర్వశోభతో పులకించి పోయింది.

ఆంధ్ర భాగవత కల్పతరువు నీడను కఠిన శిలలుకూడా జీవం పోసుకున్నాయి.

ఆంధ్ర భాగవత కల్పవృక్షంలో కేవల శాఖామాత్రంగా విలసిల్లిన ఒక్క దశమ స్కంధము ఆధారంగాగొని ఎన్ని కావ్యాలు రచింపబడ్డాయో! యశోదానందనుని దివ్య మంగళ విగ్రహము ఎంతమంది చిత్రకారుల రంగు కుంచెలకు పని చెప్పిందో! మురళీ కృష్ణుని మోహనమూర్తి ఎంతమంది గాయకులకు అమరగానాన్ని ప్రసాదించిందో. నాట్య సరస్వతి కలంకారప్రాయాలనబడే గోపికాగీతలు, భ్రమర గీతలు ఎంతమంది నాట్యకారులచేత మన్నన లందుకున్నాయో తెలుసుకుంటే, పోతన్న గారి చేతిలో కళాసరస్వతి ఎంతగా వృద్ధిపొందిందో అని పించక మానదు. ఆఖరుకు మనమీనాడు జరుపుకునే గోకులాష్టమి, ఉట్ల పండుగ కూడా దశమస్కంధము నాధారముచేసుకుని వృద్ధిపొందినవేమో అనిపిస్తుంది. శ్రీకృష్ణుడు పుట్టిన శ్రావణబహుళ అష్టమినాడే పండుగ జరుపుతారు. ఒక్క వైష్ణవులుమాత్రము రోహిణీ నక్షత్రానికే ప్రాధాన్యంయిస్తారు. ఈ పండుగనాడు ఎల్లెడలా, ఆనాడు వ్రేపల్లెలో ముచ్చిలి మిసిమి ముద్దలుతెచ్చిన నవనీతచోరునీ, ఆ తుంటరికొడుకుతో పాట్లు పడే యశోదనుమాత్రమే మనము చూస్తాము. అందులో కన్నతల్లి దేవకికే మాత్రము ప్రాముఖ్యం కనుపించదు.

ఇంటింటా ఈ పండుగ జరుపుతారు. కొందరు సామాన్యంగా జరిపితే మరికొందరు యధావిధిగా జరుపుతారు. చిన్నవూరైతే నాలు అయిదు వుట్లు పెదవూరైతే అంతకి ఎక్కువగానూ కట్టికొడతారు.

మా యింట్లో మా నాయనమ్మ యథావిధిగా జరిపే దీపండుగ. పగలల్లా వుపవాసముండి ఆ రాత్రి బాలక్రిష్ణుడికి తొమ్మిది రకాల పిండివంటలూ పాలూ పెరుగూ మీగడా వెన్నా. యశోదకోసం కాయం వెలువి (ఆమె బాలింతరాలు కనుక), పెట్టి యశోదాకృష్ణుల విగ్రహాలకు పూజచేసి



వరలక్ష్మీవ్రతాచరణ —ఫోటోలు : ఎస్. రామకృష్ణ]

లలితస్కందము - కృష్ణమూలము

నైవేద్యం పెట్టేది. ఆరాత్రి పన్నెండూ అయితే కానీ ఈతతంగం పూర్తయేది కాదు. మాకేమో పిండివంటలు చూసి గడియారం వెనక్కి తిరుగుతోందా అనిపించి బామ్మని తొందరగా నైవేద్యంపెట్టమనే వాళ్లము. "ఇంకా కృష్ణుడు పుట్టందే ఏం నైవేద్యం పెడతానూ, వాకిట్లో వుట్టి కొట్టారేమో చూసిచెప్పండి. పెడతాను" అనేది.

మరచిపోయా, మా వాకిట్లోనే ఒక వుట్టి కట్టేవారు. అటూ యిటూ గడపాతి మధ్యలో వుట్టికట్టి అందులో పెరుగుముంత పెట్టి ఒకరూపాయి వేసేవాళ్ళు. ఈ వుట్టి క్రిందకీ పైకీ జార్చేందుకు వీలుగా ఒక కప్పి మీదనించి తాడు వేసేవాళ్ళు. ఉట్టె క్రిందకె వుండేదా? ఇట్టే కొట్టెయ్యవచ్చును కాని వచ్చిన వాళ్ళు వుట్టి పైకిపోయే సరికి ఆశాభంగము కాగా, ఈ సారైనా కొట్ట లేమా అని రెట్టింపు ఉత్సాహంతో పరుగెత్తుకొచ్చే కుర్రకారును చూస్తుంటే బలే తమాషాగా వుండేది. పన్నెండూ అయ్యే సరికి ఎవరోఒకరు వుట్టికొట్టి అందులో రూపాయి తీసుకునే వాళ్ళు. వాకిట్లో వుట్ల సందడి యింట్లో బామ్మ పెట్టే పిండివంటల సందడీ కలిసి రోజూ కృష్ణాష్టమి అయితే ఎంతబాగుండును. అనుకుంటూ నిద్రపోయే వాళ్ళము.

కన్నతల్లి దేవకి అయినప్పటికీ పెంచే ముద్దు ముచ్చటా ఆ అనుభవం అదృష్టం యశోదకే దక్కాయి. ఆమె అపార వాత్సల్యములో కృష్ణశైశవము మరింత శోభిల్లింది. పిల్లల అభివృద్ధికి తల్లులే కారణమన్న నానుడి సార్థకమై ఒకప్పుడు మురళీ సంగీత గీతామృతముతో బృందావనాన్ని పులకింప జేసిన నందకిశోరమే, సాటిలేని మేటి రాజకీయవేత్తయై, యోగయోగీశ్వరుడై తన గీతామృతముతో లోకాన్నే తరింప జేశాడు.

దేవకీసుతుడు యశోద చేతిలో పెరిగి ప్రఖ్యాతిగాంచినట్లుగానే వ్యాసుల వారి భాగవతము సిద్ధహస్తుడైన పోతన్నగారి చేతిలోపడి సర్వాంగసుందరమై శోభిల్లుతూ సకలకళానిలయమైన కల్పవృక్షమే అయింది. ★

ఎవరు బాధ్యులు

28-7-1958 ఆంధ్ర వారపత్రికలో పి. ఎస్. ప్రభావతి (అనంతపూర్) గారు వ్రాసిన "కట్నపిశాచి ఫాన్సీడ్రెస్" అన్న వ్యాసము చదివినాను. వరకట్నంగురించి ఆంధ్రవారపత్రికలో అనేకమంది అనేక వ్యాసములు వ్రాసినారు. ప్రతివారూ (నూటిగా కాకపోయినా) యువకుల వరకట్నం తీసుకుంటున్నారని నిందించు చున్నారు. కాని దీనికి వారు ఎంతవరకూ బాధ్యులో ఆలోచించుటలేదు. యువకుని చదువు పూర్తికాకముందే తల్లిదండ్రులు పెళ్ళిగురించి తలపెడుచున్నారు. ప్రతి చదువుకున్న యువకుడూ తన చదువు పూర్తి అయి తన కాలిమీద తను నిలబడేటంత వరకూ పెళ్లి చేసుకొనగూడదని తలంచుతాడు కాని తల్లిదండ్రులు వూరుకోరు. పోనీ తల్లిదండ్రులను సంతోషపెడదామని పెండ్లికి ఒప్పుకుంటాడు కాని పెండ్లి అతని ఇష్టప్రకారము జరుగదు. ప్రతి చదువుకున్న యువకుడూ కట్నము తీసుకోగూడదనే అనుకుంటాడు. అదే తన తల్లిదండ్రులకూ తెలియచేస్తాడు. ఎప్పుడైతే తల్లిదండ్రులు యువకుని వుద్దేశము తెలుసుకుంటారో వెంటనే అతని మీదకు దండెత్తుతారు. "నీ చదువుకు ఇంత ఖర్చు పెట్టాము. ఇంకా ఇంత ఖర్చుపెట్టాలి, భలావాడానికి ఇంత ఖర్చు పెట్టాం" అంటూ తలొకవైపు మొదలు పెడతారు. ఒకవేళ యువకుడు ఎదిరించితే అంతటితో తన చదువుకు స్వస్తి చెప్పాలిసివస్తుంది. పోనీ ఆదర్శంకోసం చదువుకు స్వస్తి చెబుతాడను కోండి తరువాత ఏమి చేయవలెను. అనే సమస్య ఎదురుఅవుతుంది. ఈ రోజులలో వుద్యోగము దొరుకుట ఎంత కష్టమో ప్రతివారికి తెలిసిన విషయమే. ఈ విషమపరిస్థితిలో ఏమి చేయాలో తోచక తికమక పాలుకావలసి వస్తున్నది. ఒకవేళ తల్లిదండ్రులను కాదని ఈవలకు వస్తే ఆదరించేవాళ్ళు ఎవరూ వుండరు. "ఆవర్న ప్రాయులైన" తల్లిదండ్రులు ఒకరకం ఉన్నారు. తమ కుమారులకు కట్నము ఇవ్వాలిసి వచ్చేటప్పటికి 'మేము చస్తే ఒక్క కానికట్నము ఇయ్యము. మా అమ్మాయిలకేం బంగారు బొమ్మ' అంటారు; ఏదోవిధముగా పెండ్లిండ్లు అయిపోయినాయి అనుకోండి. ఇంక అబ్బాయికి

వంటలు



వరలక్ష్మీ వ్రతం: కలశకల్పన

మైసూర్ హల్వా

1½ సేరు శెనగ గింజలు (పచ్చివి) 3 అర్ధపావులు పంచదార 2 కప్పుల నేయి, 1½ తులం ఏలకుపొడి 2 తులాల జీడిపప్పు.

ఈ హల్వా రేపు మూడుగంటలకు చేస్తామనగా ముందురోజు రాత్రి 10 గం|| లకు 1 శెనగ గింజలు నానపోయవలెను, మరునాడు ఈ గింజలు తొక్కలు బాగా వచ్చిన వరకు కడుగవలయును. తరువాత వీటిని రుబ్బు రోట్లో వేసి నీళ్ళ చిలకరిస్తూ మెత్తగా రుబ్బవలయును. తరువాత ఈ ముద్దను ఒక స్టీలు గిన్నెలో తీసి అర్ధగ్లాసు నీళ్ళ పోయవలెను. చిటికెడు మిఠాయి రంగు పాలలో కలిపి ఈ ముద్దలో వేసి ఒక ప్రక్కన వుంచవలెను.

వేరొక స్టీలుగిన్నెలో 2 కప్పుల పంచదార వేసి కొంచెం నీళ్ళు చిలకరించి పొయిమీద పెట్టవలెను. ఇది గట్టిపాకము పట్టవలయును. అపుడు ఈ ముద్ద వేసి మధ్య మధ్య నేయి వేస్తు కలుపుతూ వుండవలెను. హల్వా మనం కలుపుతువున్న గరిటకు అంటుగూడదన్న మాట. అపుడు హల్వా అయినట్లు. అపుడు దించి ఏలకుల పొడి వేసి స్టీలు పళ్ళెంలో పోసి పెనమీరిగి వుంచుకున్న జీడిపప్పు ముక్కలు వేయవలెను. కొంచెం చల్లారిన తరువాత మన ఇష్టం వచ్చిన సైజులో ముక్కలు కోసుకోవచ్చు. ఈ హల్వా ఒక రోజుకన్నా ఎక్కువ నిలవ ఉండదు.

బళ్ళ అన్నపూర్ణ (విశాఖపట్టణం)

* * *

హల్వా పూరి

పావుసేరు బొంబాయిరవ్వ తెప్పించి ఒక గిన్నెలో పోసి కొంచెముగా పాలు, నీళ్ళు పోసి వుడక పెట్టాలి. వుడికిన తరువాత వక అర సేరు పంచదార అందులో పోసి గరిటెతో తిప్పుతూ వుండాలి. అది హల్వా మాదిరి ముద్ద అయినాక కొంచెము నెయ్యి వేసి దింపాలి. ఒక సవాసేరు మైదాపిండి తెప్పించి కొంచెము గట్టిగా కలిపి చిన్న నిమ్మకాయ అంత ముద్దను తీసుకుని బాదం ఆకు మీద పల్చగా వత్తి మైదా ముద్ద కంటే కొంచెము యెక్కువగా హల్వా ముద్దను తీసుకొని దానిమీదపెట్టి హల్వాముద్ద కనపడకుండా మైదాతో చుట్టూ మూసివేయవలెను. దానినిమరల గుండ్రముగా వత్తి డాల్డాగాని, నెయ్యిగాని బూరెలమూకుడులో బాగా కాగనిచ్చి యివి అందులో వేగినాక తీసి వేరే వుంచుకోవలెను. మైదాపిండి మీద గట్టిగా కలిపితే పగిలి హల్వా బయటికి వస్తుంది, కనుక అంతగట్టిగా కాక అంత మెత్తగా కాక సమానంగా కలపాలి

* *

బటర్ మిల్క్ కేక్

పావుసేరు కొట్టిన బియ్యపుపిండి తీసుకొని జల్లించి వుంచుకోవాలి. వుల్లిపాయలు పచ్చిమిరపకాయలుకూడా తరిగి వుంచుకోవాలి. గుప్పెడు పచ్చిశెనగపప్పుకూడా నానబోసుకొని వుంచుకోవాలి. బియ్యపుపిండిలో పచ్చిమిరకాయముక్కలు, వుల్లిపాయ ముక్కలు, కరివేపాకు, నానిన శెనగపప్పు, తగినంత వుప్పు వేసి, పుల్లమజ్జిగపోసి గట్టిగా కలిపి, రెండుగంటలు నాననిచ్చి పొయ్యి మీద నూనెపెట్టి నూనె కాగిన తరువాత అకు మీద పల్చగా వత్తి నూనెలో వేయవలెను. వేగినాక తీసి వేరే వుంచుకోవలెను యివి చల్లారినతరువాత కంటే వేడిమీద తింటేనే చాలా బాగుంటాయి. వుల్లిపాయలు యిష్టము లేనివారు మానివేయవచ్చు.

కో త్రిగుంట శాయాదు, (గుడివాడ)

పెండ్లి చెయ్యాలిసి వచ్చిందనుకోండి. 'మా అబ్బాయికి ఇంత కట్నము వస్తేగాని చేయము, వాళ్ళు ఇంత కట్నము ఇస్తామంటున్నారు. వీళ్ళు ఇంత కట్నము ఇస్తామంటున్నా'రని అంటారు. పిల్లవాడు తల్లి దండ్రులతో 'మన అమ్మాయిలకు ఒక కాని గూడా ఇయ్యలేను మనముకూడా ఒక కాని గూడా పుచ్చుగోకూడదు అంటే తల్లి దండ్రులు వినరు. మన మిచ్చేటప్పుడు ఈయగూడదు కాని పుచ్చుకునేటప్పుడు తప్పకుండా పుచ్చుకోవాలి అని వాదించుతారు. ఈ విధముగా వాదించటము మొగవాళ్ళ కన్నా ఆడవాళ్ళలో ఎక్కువగా ఉన్నది.

ఇంకొక విషయము ఏమిటంటే ఒక ఆదర్శ యువకుడు వున్నాడనుకోండి. కట్నము తీసుకోకుండా పెండ్లిచేసుకోవాలని అనుకుంటాడు కాని పెండ్లికి అయ్యే ఖర్చును చూసి భయపడిపోతాడు. తను తెస్తున్న కొద్ది జీతముతో సంసారము వెళ్ళబుచ్చుతూ పెళ్ళికి అయిన అప్పును ఎట్లా తీర్చవలెను అనుసందిగావస్థలో పడుతాడు. దానితో తన ఆదర్శభావాలకు స్వస్తి చెప్పాలిసి వస్తున్నది.

వరకట్నాలను అరికట్టాలంటే మన శాస్త్రీయమైన వివాహపద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక పద్ధతి అనగా రిజిస్టరుపెళ్లి పద్ధతిని అమలులోనికి తీసుకురావలెను. ఈ పద్ధతిని ఎంతవరకూ ప్రజలు ఆదరించరో అంతవరకూ ఈ వరకట్నాలను అరికట్టడము కష్టము. అనవసరముగా చదువుకున్న యువకులను నిందించటము భావ్యము కాదని తలంచుచున్నాను. ★

(కె. ఎం. కస్తూరి, హైదరాబాద్.)

రాబడితో కలసి పెరిగే ఖర్చు

“...ప్పుడు తీరిక ఏం తెస్తుంది?” అన్న గాయత్రిగారి వ్యాసం, పొదుపు చేసేందుకు వీలులేనివారినిగూర్చి వ్రాయబడింది. అంతా సత్యంగా వ్రాశారు కాని శ్యామలగారిని విమర్శిస్తూ వారిచ్చేదాంతో అప్పులేకుండా యెలా కాలం గడపవచ్చునో వ్రాస్తే సంతోషించేదాన్ని” అన్నారు. గాయత్రిగారి బడ్జెట్‌లో దేన్ని తగ్గించుకోవచ్చు?... మానె యెక్కువపడుతుంది కాబట్టి ఆడవారికి పెద్దవెంట్రుకలుండరాదు. కాఫీ దురలవాటు మానెయ్యాలి. ఇంటికొచ్చినవారికేమీ యివ్వకూడదు-ముఖాన్ని సబ్బులో ఒకపూట రుద్దుకోవాలి-మొదలైన చేయలేని చెప్పకూడని సలహాలు చెప్తుంటారా? అలా వ్రాసినా ఆచరణలో పెట్టగలరా?

మధ్యతరగతివారంటే యెవరో చెప్పటం యీకాలం కష్టం. పేదరికానికి పైమెట్టులో వున్నవారంతా అనికదా భావం. జీవితావసరాలన్నీ తీరి, యేదో కొత్తవచ్చినవారికి మర్యాదచేయగల శక్తిగల్గితే ‘పేదరికానికి’ దూరంగావున్నట్టు జీవితావసరాలే అతికష్టంగా తీర్చుకోగలుగుతున్న కొద్దిపాటి జీతంగల (మధ్యతరగతివారం)వారు ఇలామధ్యలో యిరుక్కుపోయి వున్నారు.

గాయత్రిగారు ఉదాహరణకి ఇచ్చిన అంచనాలో నెలసరి ఖర్చు 107-4-0. పేపరు, సినిమా, సిగరెట్ మినహా. వరకే మొత్తానికి 120 రూ॥ వస్తుందనుకుందాము. వారికి జీతం 100 కు బదులు 120 రూ॥ వస్తుందనుకుంటే యీమిగతా 5 రూ॥ దాచుకుంటాడా?

రేపు అతనికి యింక్రిమెంట్ పెరిగివచ్చి జీతం రూ 150. వస్తుందనుకుందాము. ఇంతకుముందు లాగే పొదుపుగా ఖర్చుచేసుకుంటే అయినట్లు, 120 రూ॥ మాత్రమే ఖర్చు చేస్తారా? ఇందూ దాచిపెడ్తారా? ఎప్పటికీ లేదు. ఖర్చు రాబడికి దగినంతా చేస్తారు— అప్పుడు అనుకోని తప్పని పరిఖర్చులు ఎన్నో వస్తాయి...అప్పుడు జీతం 150 అయితే ఖర్చు 160 దగ్గిర ఉంటుంది. ఇది జరిగేది అందువల్ల పొదుపు చేసుకోదగ్గ కుటుంబాలు చేసుకోవచ్చు కోలేదన్ని అవకాశాలున్నాయి. అలాంటి వారే జాగ్రత పడాలి.

నూరు రూపాయలతో పట్నంలో ముగురు జీవించాలంటే కష్టమే వారిని దాచుకోమన్నా దాచుకోలేరు. కాని నూరు జీతంగల బ్రహ్మచారి దాస్తాడా? లేక చిన్నపట్నం అవుంటే యింటికి అద్దె పదిహేనురూపాయలయితే మిగతా మదిహేనూ మిగిలినట్టేగా? సిటీబస్సు చార్జి మిగిలినట్టేగా? మరి అజీతం సరిపోతుందా? ఇప్పుడయినా ఒక్క రూ, కూడబెడ్తారా? లేదు.

మాయింటికి సమీపంలోనే ఒకరున్నారు. అయిగుమంది పిల్లలు. జీతం 120 రూ, వారు సంసారాన్ని యెలా యీదగలుగుతున్నారో చెప్పలేము. చంటిపిల్లవాడు పై పాలకే అవుతుంది. నీళ్ళపాలు రాత్రుళ్ళు కష్టమని హార్లిక్స్, గ్లాక్సోనో వాడుతుంటే వానిఖరీదు 10 రూ॥ వరకు పెరిగింది. ఇక ఏమంటారు? అస్తిపాస్తులేమీ లేవు. వారు దాదలేరు. కాని ఒకటిమాత్రం నిజం అప్పులేకుండా తిండిదగర జాగ్రత్తగా వాడుతుంటారు. (మూతకబియ్యం - రుయ్యిలేకుండ - పిల్లలకు కాఫీ అలవాటు చేయకుండ - పైవనికి దాసీదిలేకుండ). భర్త నెలకు 10 రూపాయలకు సిగరెట్లు కాలుస్తారు. దీన్నేమనాలి. సంసారం యిలానే సాగిపోతే అయినాక గకుండా సిగిరెట్లు పది రూపాయలు దాస్తాడా? లేదు అలామానెయ్యటమే తటస్థిస్తే వెంటనే యింట్లో యింకో కొత్త ఖర్చు ఆ డబ్బు హరించివేయటానికెదురు చూస్తుంది.

చిన్న జీతం గల వారిలాంటి కష్టాలు పడలేకనే భార్యలచేత పనిచేయిస్తున్నారు.

రచయిత్రి వ్రాసిన కుటుంబం అతిజాగ్రత్తగా ఖర్చుచేసేవారంతా వున్నారు. అతి పొదుపుగా వాడుకుంటున్నట్లున్నారు. కాని అదే జీతంగలవారు ఒక్క భార్యాభర్త మాత్రం మాయాలు పట్నంలోవుండి పొదుపు చేయటం తెలియక, దుబారా ఖర్చుచేసి చిక్కులు పడుతూ వుండటం-యెందరిని చూడలేదు.

> డాక్టరు రోగితో:— “మీరిచ్చిన చెక్కు ఉందిచూశారూ, అది ఇవ్వాళ బ్యాంకు నుంచి తిరిగి వచ్చిందండీ !”
>
> రోగి:- “నా గుండె నొప్పి కూడా తిరిగివచ్చిందండి. ఏం చేస్తాం అంతే.”

ఆ యింటాయనకు రేపు రెండు వందలొస్తే ఒక్క అయిదుకాదు ఒక్క రూపాయి మిగిలిస్తాడా? గుడ్డలు కట్టించుకోటం-పండుగలూ-పర్వాలూ-యింట్లో కుర్చీ దర్-రేడియో సెట్టు-పిల్లవాడికి ఆటవస్తువులు-యితర పుస్తకాలకు అవుతుంది రెండు వందలూ, రెండువందలయినా వైవరకు. కలిసితే యిద్దరికి అవుతుంది అయిదు రూపాయలు ఒక్క సినిమాకు.

“ఎంతచెట్టు కంతగాలి” అంటుంటారు. కుటుంబానికి తగ్గ ఖర్చు వుంటుందిగానీ అవకాశాలుండి-పొదుపు చేయటానికి వీలున్న కుటుంబాలు సైతం జాగ్రత్తగా ఖర్చు చేయలేక మిగుల్చుకోలేకపోతున్నారు. అలాంటివారుమాత్రం తప్పక దాచాలి. అవసరానికి వారి చేతిలో డబ్బు లేకపోతే అది వారు చేతులారా తెచ్చిపెట్టుకున్న కష్టమవుతుంది.

ఆఖరుగా నాకు తోచిందొకటి మాత్రం వ్రాస్తున్నాను. దాచుకోవాలంటే “మానాభిమానాలు వదలి ఏ రోడ్డుప్రక్కనో ఏ చెట్టు పంచనో కాలం జాగ్రత్తగా గడుపుకుంటే అయిదు మిగల్చవచ్చు” అన్నారు. అంతకంటే వుత్తమమైనపని నూరు రూపాయిల జీతంలో పెద్ద పట్నంవాసంచేసేకంటే ఏభై రూపాయలతో సామాన్యపట్నవాసం సులభతరమైంది.

కాని పై రెంటిలో యేది సాధ్యమో చెప్ప లేదు.

డి. కోమలాదేవి, (కాకినాడ)

వ్యభిచార నిర్మూలనపై విపరీత వాదాలు

18-6-'58 వ తేదీ పత్రికలో ఇద్దరు సోదరులు వెలిబుచ్చిన అభిప్రాయం చదివాను. వ్యభిచార నిర్మూలన చట్టాన్ని పార్లమెంటు తక్షణం రద్దు చేయని పద్ధతిలో భారత దేశంలో ప్రతి యిల్లాలు వ్యభిచారిగా మారిపోయే ప్రమాదం వుందంటూ జోస్యం చెప్పారు.

వ్యభిచారం, మద్యపానం అనేవి అనాదిగా మానవసంఘంలో జీర్ణించుకొనిపోయిన దురాచారాలు. వ్యభిచారం కలకాలం వర్ధిల్లాలని సభ్యతగల స్త్రీ పురుషులెవరూ పూర్వంకాని, యిప్పుడుకాని అభిప్రాయపడివుండలేదు. ఈ దురాచారాన్ని మాపడానికి నాటికీ నేటికీ కూడా సంస్కర్తలు కృషి జరుపుతూనే యున్నారు. ప్రభుత్వము తానుగా ముందుకు వచ్చి ఈ జాడ్యాన్ని అరికట్టడానికి పూనుకోవటం అనేది యిదివరకు జరిగియుండలేదు. పూర్వం యెన్నో ప్రభుత్వాలు ప్రయత్నించి విఫలమైనాయనటం పూర్తిగా అబద్ధం—ఇటువంటి అభ్యుదయకరమైన సంస్కరణని ప్రభుత్వం తీసుకొని రావటం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అని పాఠకులు గుర్తింతురు గాక.

పూర్వం దేశాన్ని మహారాజులు పరిపాలించే రోజుల్లో ప్రజలకు ఆధ్యాత్మిక చింత పాపభీతి, దైవభక్తి యెక్కువగా వుండేవి. అప్పుడుకూడా 'వ్యభిచారం' అనేది ఉన్నప్పటికీ అది కేవలం ధనవంతులకు విలాసారంగా అంతంతమాత్రమే పరిమితమై వుండేది. ఒక వర్గానికి చెందిన వృత్తిగా అప్పట్లో బహు కొద్దిమంది దీన్ని అవలంబించేవారు. అంగువల్ల, అప్పటి మహారాజులకిదొక తీవ్రమైన సమస్యగా పరిణమించలేదు. సంస్కరణను చట్టంద్వారా అమలు పరచవలసిన విపరీత పరిస్థితుల్లో అప్పటి సంఘం చిక్కుకొనలేదు. కనక రాజులు దీన్ని ఉపేక్షించి ఊరుకున్నారు. అప్పటి రాజులు కూడా విలాస పురుషులు కాబట్టి కొంత ఉపేక్ష జరిగింది. కాని క్రమంగా దేశంలో కలిగిన, ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిణామాల ఫలితంగా వ్యభిచారం క్రమముగా మధ్యతరగతి, కూలీల తరగతుల్లోకి కూడా వ్యాపించటం ప్రారంభించింది— అంటే సంఘం తల్లివేరుకే చీడ పట్టడం ప్రారంభమైనదన్నమాట...సంఘంలో నైతిక ప్రమాణాలు దిగజారిపోవడం యెప్పుడైతే మొదలుపెట్టినాయో, వ్యభిచారం విశ్వరూపాన్ని దాల్చటంకూడా మొదలుపెట్టింది.

ఏదయినా ప్రభుత్వపరంగా యీ దుర్వ్యసనాన్ని అరికట్టడానికి గట్టి ప్రయత్నంచేసి సంఘానికి కొంతరక్షణ కలిగిస్తేనేకాని వీలులేకుండా పోయింది ఫలితంగా పార్లమెంటులో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపచేశారు. ఈ సంస్కరణని చేసేముందు సంఘ సమిష్టి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని దూరదృష్టితోనే కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందని చెప్పాలి. వ్యభిచార నిషేధం, మద్యపాన నిషేధం, వరకట్న నిషేధం---విడాకుల స్వేచ్ఛ, మొదలయిన అభ్యుదయకరమైన సంస్కరణలను ఒక్కుమ్మడిగా ప్రభుత్వం చేపట్టినప్పుడు తన్మూలంగా వృత్తులు కోల్పోయినవారు-యింకా ఇతరంగా యిబ్బందికి లోనైనవారూ వుండటం జరుగుతుంది. ఇవన్నీకూడా క్రమంగా సద్దుబాటు చేసే బాధ్యతను ప్రభుత్వం స్వీకరిస్తుంది - ఇవి అమలు జరిపటంలో కలుగుతున్న అవరోధాలనుకూడా ప్రజల సహకారంతో క్రమంగా సరిచేసుకోవటం జరుగుతుంది. ఈ సంస్కరణలన్నీ సంఘ సాముదాయిక శ్రేయస్సుకోసమై చేయబడినవి. వాటివల్ల కొందరికి వ్యక్తిగత యిబ్బందులు కల్గటం తథ్యం. అందుకని మొత్తం సంస్కరణలక్ష్యాలకే ఎసరుపెట్టడానికి ప్రయత్నించటం సభ్యత అనిపించుకోదు. వారివారి ఇబ్బందులను సమైక్యంగా ప్రభుత్వదృష్టికి తెచ్చి, తగిన రక్షణలను పొందటం ఒక్కటే చెయ్యవల్సినపని. మహారాజులందరూ తమ తమ రాజ్యాలని కోల్పోతున్నారని, సంస్థాన విలీకరణను కొదన్నామా?

వ్యభిచారులపార్టీ గద్దెనెక్కినప్పుడు ఆ చట్టాన్ని రద్దుచేయడమేకాదు - నిర్బంధ వ్యభిచార చట్టాన్నికూడా అమలుపరుచుకోవచ్చు. అంతవరకూ ఈ చట్టానికి తలవొగ్గక తప్పదు.

అయితే ఒకవిషయం. ప్రభుత్వం చట్టం చేసినంతమాత్రాన లక్ష్యసిద్ధి చేకూరినట్లేనా అని. అట్లా చట్టంచేసినంతమాత్రాన వ్యభిచారులదృక్పథం మారిపోయినట్లైతే అసలు ప్రభుత్వం చట్టంచెయ్యవల్సినపనేలేదు. ఈ దుర్వ్యసనము వెట్టితలలువేసి పరకాష్ఠనందుకొన్నమూలంగా, సంఘానికి తీవ్రమైన ముప్పుగలుగుతోంది. దీన్ని చూస్తూ బాధ్యతగల ఏ ప్రభుత్వమూ చేతులుముడుచుకొని కూర్చోలేదు. అట్లా కూర్చున్నట్లయితే, ఆ ప్రభుత్వం పరోక్షంగా ఆ దురాచారాన్ని ప్రోత్సహించినట్లవుతుంది. అందువల్ల చట్టంచేయవల్సిన అగత్యం ప్రభుత్వానికి కలుగుతుంది.

అయితే కేవలం అదేవృత్తిగా జీవిస్తున్న వారిగతి యేమిటనే ప్రశ్నరావచ్చు అసలు ఆ వృత్తిని విడిచిపెట్టగల మనస్తత్వం ఉన్నట్లయితే మార్గమంటూ లేకపోలేదు. ప్రజలకు వారిమీద సానుభూతివుంది. ఎటొచ్చీ, ఆ వ్యసనానికి మరిగి యితరత్రా జీవించటానికి అవకాశాలుండి దాన్ని వొదులుకొనలేక, అది దుర్వ్యసనమని ఒక చెంప అనే, దాన్ని భారతజాతి ప్రజలందరూ గాఢంగా కాంక్షిస్తున్నారని ప్రజల తరుపున వకాల్తా పుచ్చుకొన్నట్లుగా పొలికేకలుపెట్టేవారిమీదనే అసహ్యం కల్గుతోంది.

ఈ పై తరహాకు చెందిన మహనీయులే వ్యభిచార నిషేధచటంవల్ల మొత్తం దేశంలోని ప్రతియిల్లాలు వ్యభిచారిగా తయారవుతుందనే విపరీతమైన వాదాన్ని స్వార్థభూయిష్ఠమైన యిష్టసిద్ధికోసమై లేవదీయుచున్నారనిన్నీ, వీరి సవాలును సభ్యతకల సోదర సోదరీమణులందరూ యెదుర్కొంటారనీ ఆశిస్తున్నాను. ★

—దేవులపల్లి శ్రీరామమూర్తి,
గూడూరు.]

గృహ వైద్యం

తులసి ఉపయోగాలగురించి కమలాదేవి గారు వ్రాసిన వ్యాసము చదివితిని. వారికి, నా ధన్యవాదాలు. నాకు తెలిసిన మరికొన్ని వ్రాయుచున్నాను.

జ్వరమునకు:- తులసిఆకు రసము, మిరియాలు చూర్ణము కలిపి సేవించిన, జ్వరము తగును.

దగ్గులకు:- తులసి ఆకురసములో, తేనె జేర్చి సేవించినకఫము హరించి, దగ్గులు తగును.

జలుబు, రొంప:- తులసిఆకు రసము, అడ్డసరపు రసమును కలిపి సేవించిన జలుబు, రొంప తగును.

నేత్ర రోగములకు:- కంటి రెప్పలలో, చిన్న చిన్న పొక్కులు పుట్టును. వాటికి తులసిఆకు రసము, వెల్లుల్లిరసము కలిపి, రెప్పలకు తోమిన పొక్కులు పోవును.

చెవిపోటు:- తులసిఆకు రసము చెవిలో వేసిన, చెవిపోటు తగును.

చంటిపిలల దగులకు:- తేనె, తులసిఆకు రసము పట్టిన దగు తగును.

కె. ఎస్. కృత్తిక (శ్రీకాకుళం).

వనితా వాణి



విద్యవలన వినయంబు

శ్రీమతి టి. ప్రభావతిగారి వ్యాసం ప్రచురింపబడిన లగాయితు ఇప్పటివరకూ జరిగిన తర్జనభర్జనలూ 13-8-58 తేదీ పత్రికలో టి. ప్రభావతిగారి జబాబూ వనితాలోకం పత్రికకు బహు కాలక్షేపదాయకం అయ్యాయి. విమర్శక వ్యాసములు శ్రీమతులు దద్దనాల రంగనాయకమ్మగారూ, మోచర్ల సుబ్బలక్ష్మిగారూ చాలా బాగా వ్రాశారు. టి. ప్రభావతిగారు తమ వ్యాసాన్ని మరోసారి చదువుకొన్న తరువాత విమర్శనలకు జబాబుఇచ్చి వుండవలసినది కాని, తొందర పడ్డారు. విమర్శకులు తన్ను అర్థం చేసుకోకుండా విమర్శించారన్నారు, కవయిత్రీ హృదయం కొన్ని వందలమైళ్ళ దూరంలో వున్న రచయితలకు పాఠకులకూ ఎల్లా అర్థమౌతుంది, విమర్శనకి వారి రచనే ఆధారం. ప్రభావతిగారి జబాబుచూస్తే జామచెట్టు ఎందుకు ఎక్కువు అంటే కొత్తిమీర కోసం అన్నట్లుగా వుంది. ఈజబాబులో వున్న విషయాలు ఆమె మొదట వ్రాసిన వ్యాసంలో జామ మాత్రంగానైనా లేవు. ఉంటే సుబ్బలక్ష్మి రంగనాయకమ్మగార్ల విమర్శనలు వేరవిధంగా వుండేవి. విద్యవలన వినయంబు అన్నారు కాని పెద్దలు విద్యవలన విడాకులన లేదు. చాలా తమాషా జబాబు ఇచ్చారు టి. ప్రభావతిగారు.

పోలాప్రగడ కామేశ్వరి: (భీమవరం)

* * *

వింత

ప్రభావతిగారి జవాబు చదివి ఆశ్చర్యపడ్డాను. భార్య ఎక్కువ చదివినందుకు భర్త సంతోషించడము చూశాను కాని దుఃఖించడం నేను చూడలేదు. వినలేదు. అలా దుఃఖించే భర్తలు ఆమెకు ఎక్కడ గోచరిస్తున్నారో నాకు తెలియటంలేదు.

స్త్రీకి ఓర్పు ఎక్కువన్న సంగతి తెలియంది కాదేమో! ఎంత చదువు చదువుకున్నప్పటికీ భార్యకి భర్త అంటే గౌరవం, అనురాగం తప్పకుండా వుంటాయి. చదువుకున్న స్త్రీలలో భర్తని గౌరవించాలనే భావం పోయి భర్తకి ఎదురు జవాబులు చెప్పే భార్యలని నేను ఇంతదాకా చూడలేదు. కనీసం అటువంటి వాళ్ళున్నారనే సంగతి కూడా వినలేదు. రచయిత్రి బి. ఏ. చదివేరు కదా! ఆమె కూడా ఇలాగే వుంటారా? ఇలా రాసేనని ఏమీ అనుకోకండి. మరి బియ్యే చదివినవాళ్ళంతా అలాగే వుంటారు. అని రాస్తే, ఆమే కూడా బియ్యే చదివేరు కదా! అని అడుగుతున్నాను.

కె. సీత—(కాకినాడ).

* * *

"అంతా బాగానే వున్నది కాని ఆ అమ్మాయి చదువుకొన్న పిల్ల" అని 13-8-58 తారీకు పత్రికలో అబ్బరాజు ఆదిలక్ష్మిగారు వ్రాసిన వ్యాసం చాలా బాగా వచ్చినది. ఆవిడ వ్రాసినట్లుగా చదువుకొన్న పిల్ల అంటే ఆదోకరకంగా చూడటం అందరికీ సహజమైంది. చదువుకొన్నంతమాత్రాన సంఘంలోని ఆచారాలను మానివేస్తారనుకోటం పొరపాటు. ప్రస్తుతంలో చదువుకొన్న వారిలోకన్నా చదువుకోనివారిలోనే లేనిపోని భేషజాలు యెక్కువగా కన్పిస్తున్నాయి (అల్లా అందరినీ అనటంలేదు. కొంతకొంతమంది అలాంటివారువుంటారు.) చదువుకొన్న పిల్లలకు వక్క పనీ రాదని వారి వూహ. పైగా యింటికి యెవరైనా అమ్మగారి స్నేహితులు వస్తే "మా అమ్మాయి చదువు తప్ప యింకోక విషయం పట్టించుకోదు" అనేస్తారు. ఈ పిల్ల యెప్పుడైనా పనిచేసినా అది లెక్కలోకి రాదు. పాపం చదువుకోనివచ్చారు కదా వాళ్ళకి మాత్రం టైము ఎక్కడ అన్న విషయం మాత్రం వారు ఊహించరు. కాని చదువుకొంటున్నప్పుడు చదువులో సమంగా పనికూడా చేయాలంటే మాత్రం చాలా కష్టం. చదువుకొన్నంత మాత్రాన పనిరాకుండా యెందుకువుంటుంది తీరిక లేక చేయకపోవచ్చు.

డి. ఇందిర, డి. లత
—(హైదరాబాద్)

* * *

సామాన్యంగా

డాక్టర్ కోర్సు చదువుతున్న లక్ష్మిగారు అంత సామాన్యంగా అందరిలోనూ కలిసిపోవడం హర్షించతగ్గ విషయమే కానీ అందరూ ఆమెలానే వుంటారనుకోవడం పొరపాటు అలా అని చదువుకున్నవారందరూ నిర్లక్ష్యంగా తిరుగుతారని నే ననడం లేదు. లక్ష్మిగారిలాంటివారు ఏ ఇద్దరో వుంటే నిర్లక్ష్యంగలవారు ఏపదిమందో వుంటారు ఆ నిర్లక్ష్యం అనేది చదువుతో రాదు స్వభావమే కావచ్చు. కానీ నిర్లక్ష్యంగా వుండి చదువుకున్నవారయితే ఆ చదువువల్లే ఈ మిడిసిపాటుఅని అభిప్రాయపడతాము. ఉదాహరణకి చెపుతాను నేను ఒకరింటికి పేరంటానికి పిలవటానికి వెల్లాను. ఆమెకి బొటు వుంచేను అప్రక్కనే వరండాలో ఆమె మనుమరాలు బి యే చదువుకున్న ఆమె నిల్చుంది. ఒకరికి పెట్టి ఇంకొకరికి పెట్టకపోవడం తప్పుకదా అని ఆమెని పిలవమన్నాను కానీ ఆమె రాలేదు. దీనికేమంటారు. ఆమెస్వభావమే అంత అని తరువాత తెలుసుకున్నాను. కొందరుమాత్రం ఎస్.ఎస్.ఎల్.సి చదువుకునేసరికి నాపాటి వారులేరని గర్వపడతారు. కొందరు బి. యే. చదువుకున్నా చాలా నెమ్మదిగా వుంటారు.

బలభద్రుని వరలక్ష్మి (విజయనగరం)

* * *

ధరలు తగ్గితే తప్ప....

గాయత్రిగారు ఒక భార్య భర్త పిల్లవాడికి ఖర్చు వ్రాసినారు కాని అంతకన్న పెద్ద సంసారములు వున్నవారి సంగతిఏమిటి? యీమె యిచ్చిన బడ్జెటుకు ఏమీ సరిపోదు. తరువాతి యింకొకటి. తక్కువ తరగతి స్త్రీలు అందరూ కష్టపడి పని చేస్తారు. ఒకరిమీదే ఆధారపడవలసిన పనిలేదు. ఎక్కువ రకము వారికి ఏ బాధలేదు. ఈ మధ్యతరగతి స్త్రీలే ఏ పనియైనా చేయుటకు అభిమానము, గౌరవము అడ్డు వస్తవి. ఉద్యోగమేదైనా చేయుటకు చదువు వుండాలి. ఈమధ్య కుప్త విద్యా ప్రణాళిక సంక్షేమ కార్యక్రమాలు అనే వ్యాసాలు వ్రాసినారు. అవి అమలుపవస్తే ఏమో కాని లేకపోతే నలుగురు పిల్లలుకల యింట్లో స్కూలుకి వెళ్ళే పిల్లలు చంటి పిల్లలు వీరిని చక్క పెట్టుకుని ఆఫీసు టైముకి భర్తకు భోజన సదుపాయము లన్ని అమర్చి సాయంత్రము పిల్లలు భర్త యింటికి వచ్చే వేళకి

వారికి కావలసిన టిఫిను కాఫీ వగైరాలు అమర్చి బయటికివెళ్ళి ఉద్యోగముచేసే టైము ఓపిక వుండాలికదా? అందువలన యీ వుద్యోగములు స్త్రీలకు లాభములేదు. ఇంట్లోనేవుండి పిల్లలకు ట్యూషను కుట్లు, అల్లిక నేర్పడం మొదలైనవి చేస్తే లాభించవచ్చు. వాటికైనా అవకాశముకలగాలికదా? అందువలన యీ రోజులలో ఎంత సంపాదనపరుడైనా (మధ్య తరగతే సుమండీ) ఎంతో పొదుపుగా వున్నప్పటికి సుఖ సంతోషములు లేక ఎప్పటి కష్టమే ఎల్లాగా అని బాధ పడుతూ యంత్రాల మాదిరి బతుకుతున్నారు. ఏమో ఎప్పటికైన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గితేకాని యీ మధ్య తరగతి వారి యిక్కట్లు తప్పవేమోననిపిస్తున్నది.

ఆర్. వి. సుబ్బమ్మ (విజయవాడ.)

* * * *

గాయత్రిగారు వ్రాసిన వ్యాసము నాకు నచ్చినది. వారు చెప్పిన విషయాలతో నేను పూర్తిగా ఏకీభవించుచున్నాను.

జి. ఎన్. రామకృష్ణరావు (గుంటూరు)

* * *

ఐదువందలు జీతం తెచ్చుకొని ఇద్దరు పిల్లలే వున్నవాళ్ళు నెలకు ఎంత దాచుకొన్నా దాచుకోవచ్చు. కాని 2 వందలు జీతగాడికి నలుగురు పిల్లలుంటే, వారి చదువులు, ఇంట్లో నెలవారీ ఖర్చులు, వీటన్నికీటి 2వందలు చాలక ఇంకా అప్పు చేయవలసి వస్తుంది. ముఖ్యావసర వస్తువుల ధరలు రోజుకి రోజు పెరుగుచున్నవి కాని తగ్గడంలేదు. ఇదేమి ప్రభుత్వం గమనించడంలేదు. ముఖ్యావసర వస్తువులు ధరలు తగ్గితే అన్ని సర్దుకుంటాయి. పూర్వం 30 రూపాయలతో బ్రతికేవారు ఇప్పుడు 300 వందలయినా బ్రతికలేక పోతున్నారు. అందులో జీతాలు వచ్చేసరికి గవర్నమెంటు వారికి అప్పు కావాలని బలవంతంగా అప్పులు తీసుకోవడం! ఇలాంటి అవస్థలలో నెలకు ఏ మాత్రం నిలవ చెయ్యడానికి వీలు కలుగుతుందో ఆలోచించుకోవాలి. దాచుకోవడం కూడా కష్టమే.

మంగు సుభద్రమ్మ (నరసన్నపేట.)

* * *

బి. యస్. లక్ష్మి (పెడన) గారు వ్రాసిన "మనసుకు దగ్గరగా – మనిషికి దూరంగా" అనే వ్యాసం చదివాను. చాలా బాగుంది. ఈ రోజులలో మనిషికి దూరంగా వుండే వాళ్ళే చాలామంది వున్నారు. కాని నిజముగా యీ రోజులలో బంధువుల యెడ సద్భావం నశించిందనే చెప్పవచ్చు.

(జి. డేవిడ్. ద్రోణాచలం)

* * *

మనసుకు దగ్గరగా మనిషికి దూరంగా బంధువులుండాలని బి. యస్. లక్ష్మిగారు చక్కగా వ్రాశారు. అక్కరకు రాని చుట్టాలను వదలాలని సుమతి శతకంలో వ్రాశారు. అయితే గోతులు త్రవ్వేవాడైన, పాపాలు లెక్కపెట్టేవాడైన బంధువును మటుకు బంధువుగానే వుంచాలి. కాని శత్రువుగా మార్చుకోకూడదు. బంధువులుగా వున్నప్పుడే గోతులు త్రవ్వుతూంటే శత్రువుగా మారాడంటే...అంటే అటువంటి వారిని తీసుకొచ్చి యింట్లో మేపమని కాదు అర్థం. అటువంటి వారిని నేర్పుతోను చాకచక్యముతోను దగ్గరగాను కాకుండా దూరంగాను కాకుండా వుంచుట మంచిది.

గోపరాజు భారతీదేవి, (నర్సాపురం)

* * *

తప్పు లెన్నువారు

శ్రీమతి ఆర్. ఇందిరగారు రాసిన 'విశాలహృదయాలు' చదివిన తరువాత ఆవిడకి నా అభినందనలు తెలపకుండా ఉండలేకపోయాను. ఈ రోజుల్లో మగవారినిగురించి ఏవిధమైన సంకోచం లేకుండా ఉన్నది. ఉన్నట్లు బాగా అర్థమయ్యేటట్లు చాలా చక్కగా రాశారు. ఆమె రాసిన విషయాలన్ని నేనుకూడా చూచినవే. ఇంకా కొంతమంది విశాలహృదయులు భార్యని ఎవరైనా చూస్తున్నారేమో, సినిమాహాల్లో పక్కన కూర్చుంటే ఎవరైనా తనభార్యని ముట్టుకుంటారేమోనని ఇంక సినిమా చూడక తను వచ్చినపని మరచి పెళ్ళానికి కాపలా కాస్తారు. ఈ విశాలహృదయులే తాము ఒక్కరూ వెళ్ళినప్పుడు ఎవతైనా తారసపడితే సరసాలకి దిగుతారు! ఇందిరగారు రాసిన వ్యాసం చదివైనా తెలుసుకుంటే బాగుంటుందేమో? ఇటువంటి మగవారికి ఈ వ్యాసం చెంపపెట్టులాంటిది. ఆడవాళ్ళకి అనుమానాలు ఎక్కువ అనడం. వాళ్ళు చేసేపనులు ఇటువంటవి. ఎంత మంచివారైనా ఒక్కపని ఇటువంటిది చేస్తే జీవితంలో ఆ మనిషిమీద గౌరవం ఉండదు. సరిగదా ఇంకా అనుమానాలు ఎక్కువైపోతాయి. అందుచేత తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు అన్నట్లు స్త్రీలందరినీ అనుమానస్తులని నిందించక తమ నడవడిక బాగుచేసుకుంటే ఆ దాంపత్యం సుఖంగా గడుస్తుంది.

—ఈ. సరస్వతీదేవి, డెహరాడూన్.]

* * *

కుంకంవల్ల

కొంతమందికి కుంకంపెట్టుకుంటే సరిపడక చర్మం దళసరిగాఅయి విపరీతంగా దురదపెడుతుంది. అప్పుడప్పుడు నీరుకూడా జిమ్ముతుంది. అది గోకడంవల్ల ఎక్కువగా విస్తరిస్తుంది. అటువంటిదానికి అరటిపువ్వుతో చేసిన మందు వాడటంవల్ల నయం అయింది. దీనిని ఎండు గజ్జి, తామరకి కూడా వాడవచ్చును. చేసేవిధం.

ఒక అరటిపువ్వుకి డిప్పలు, దానిలోపల వున్న పువ్వులు తీసి వేయాలి. వాటినిమందుకి వాడకూడదు. అలా డిప్పలు తీయగా తీయగా లోపల చిన్న పువ్వు మిగులుతుంది. దాన్ని చాలామంది లింగం అంటారు. అది 4,5 అంగుళాలు పొడవుందనగా డిప్పలు తీయడం ఆపేసి ఆ లింగాన్ని సన్నగా తరిగి ఆముక్కలు వెడల్పు మూతఉన్న సీసాలోనైనా లేకపోతే కొబ్బరి చిప్పలోనైనా వేయవచ్చును. కొంచెం చింతపండు నీళ్ళతో నానబెట్టి చిక్కగా ఒక అరగ్లాసుడు రసంతీసి ముక్కల్లో పోయాలి. రేగుపండంత బెల్లం, ఒక ఉల్లిపాయ సన్నగా తరిగి ఆ ముక్కలు, రాగి కానులు 4 లేక పయా పైసలు ఒక ఆరు, పాతమేకులు 4 ఇవన్నీ సీసాలో పోయాలి. ఈ ముక్కలు, కానులు మేకులు అన్నీ మునిగేటట్టు చింతపండు రసముంచాలి. దాన్ని కదపకుండా మూడు, నాలుగు రోజులుంచితే పైన తెల్లని బూజు పట్టి అప్పటికి మందు (విషం) తయారవుతుంది. దాన్ని ఒకపుల్లతో బాగా అడుగు వరకు అన్నీ కలిసేటట్టు కలపాలి. ఒక పుల్లకి దూదిచుట్టి దాంతో మచ్చ ఉన్నచోట మందు వ్రాయాలి. రోజుకి రెండు సార్లు వ్రాస్తే మంచిది. ముఖ్యంగా నిద్రపోయే ముందు పెట్టుకుంటే మంచిది. అది పెట్టుకున్న కొంతసేపటికి విపరీతంగా వెర్రి దురద పెడుతుంది. అది చూచి తగ్గదేమోనని భయపడ నవసరంలేదు. విడియకుండా వ్రాయడంవల్ల త్వరలోనే గుణం కనిపిస్తుంది. నాలుగయిదు సారు యాసిడ్‌తో కాల్చినా మానని మచ్చ ఈమందుతో నయం అయింది.

ఒక్క సంగతి ఈమందు చాలా విషం అన్న సంగతి మరచిపోకూడదు. సాధ్యమైనంతవరకు చేతితో తాకకుండా, చిన్న పిల్లలకి అందనిస్థలంలో ఉంచడం శ్రేయస్కరం. నేను ఈ వైద్యాన్ని ఎవరికయినా ఉపకరిస్తుందని పత్రికకు పంపుదామనుకునే శ్రద్ధ చేశాను. తలవని తలంపుగా కృష్ణగారు అవకాశం కల్పించేరు. మందు వాడి గుణం తెలియపరుస్తారు కదూ?

బి. రంగమణి (బళ్ళారి)

★ జీవనలీల ★

మొహల్లోంచి-పచ్చివాసన నింకా వేస్తూనే ఉంది-పిన్నికి. వాటిల్లోని గుప్పెడు పుల్లలతో పరాన్ పిన్నికి తలకొరివి పెడతాడు. పిన్నికి తలమీది జుట్టు సగం ఊడిపోయింది. శరీరమంతా ముడతలు పడివున్న చర్మం అడుగున మాంసం ఉందో లేదో చెప్పలేం. అయినా పిన్ని బ్రతికే ఉంది.

"నాయనా శశీ! కాస్త పుస్తకంచూసి మరీ మందియ్యిబాబూ! మంచిమందు ఇయ్యి-ఎంత డబ్బయినాసరే. డబ్బుకోసం నువ్వేం బెంగపెట్టుకోకు. నేను కాస్త లేచి తిరగ కలిగితే నీ డబ్బంతా దమ్మిడీలతో సహా ఇచ్చేస్తా". నాదగ్గిర ఉన్నదంతా నీకిచ్చేస్తా. నువ్వుమాత్రం నాకు శ్రద్ధగా మంచిమందు లిస్తూ ఉండు-" అంటూ ఉంటుంది పిన్ని.

అయినా పిన్ని బ్రతికి ఉన్నదన్న సంగతి శశి తరచు మరిచిపోతూనే ఉంటాడు.

*   *   *

ఇంజక్షన్ ఇచ్చినప్పుడల్లా - ఇహ నీకు జ్వరంరాదని శశి మతితో అంటూనే ఉంటాడు.

శశిమాట ఫలించి మతికీ యేటికిహ మళేరియా నయమైందని చెప్పవచ్చు. అక్కడ శశి, సేన్‌దిది అని పిలిచే యామినీ కవిరాజ్ భార్య జ్వరంతో మంచంలో పడింది.

యామినీ సుప్రసిద్ధుడైన ఆయుర్వేద వైద్యుడు. చాలా దూరపు ఊళ్ళవాళ్ళు కూడా వైద్యం చేయించుకోటానికి అతడిని పిలుచుకు వెడుతూంటారు. గంజాయి ఆకు చేర్చి యామినీ తయారుచేసే చ్యవనప్రాశ లేహ్యాన్ని నియమంగా సేవిస్తే వృద్ధులకు కూడా యువకులకుండేటంతశక్తి - ఉత్సాహమూ కలుగుతుంది. చచ్చిపోయినవాళ్ళ కైనా యామినీ కవిరాజ్ మకరధ్వజం ఇస్తే శరీరంలోకి మళ్ళీ జీవాన్ని తీసుకువస్తుంది. తర్వాత ఇహ నాలుగు కాలాలపాటు బ్రతికి ఉండాలనుకుంటే యామినీ మాత్రమే ప్రత్యేకంగా కనిపెట్టిన మహాకపిలాది వటిక సేవించక తప్పదు... ఈ వటికను తయారుచేయటం మూడు రాత్రులు పడుతుంది. ఇది ఒక్కసారే తయారుచేసి ఉంచేదికాదు. ఎందుకంటే-అలా తయారుచేసి ఉంచేటట్లయితే ఈ మందులోని మహత్తర శక్తివంతా సూర్యరశ్మి ఆకర్షించేసుంది. అంచేత యామిని మకరధ్వజంవల్ల మృతశరీరంలోకి మళ్ళీ జీవం వచ్చినప్పటికీ-మహాకపిలాదివటిక ప్రభావం వల్ల ప్రాణాన్ని అలా నిలిపిచడం అనుకున్నప్పుడల్లా సాధ్యపడదు. కాని ఆ అపరాధం యామినీది ఎలా అవుతుంది? రోగి దురదృష్టం అది. మహాకపిలాది వటిక తయారుచేసేలోపుగా ఆ మృతరోగి మళ్లీ ఎలాగూ చనిపోయే వాడేనని, యామిని తన విఖ్యాతమైన—విశిష్టమైన ఆ మకరధ్వజాన్నికూడా ఉపయోగించడు. "అది ఇచ్చి మాత్రం ఏం లాభంబాబూ? మహాకపిలాది వటిక తయారై లేదుకదా! రోగిని బ్రతికించామే అనుకో. తర్వాత ఆ వటిక తయారు చేసేంతవరకూ మూడురోజులూ ఎలా ప్రాణంపోకుండా పట్టుకోవటం?" అంటూ ఉంటాడు.

చచ్చిపోయినవాణ్ణి యామిని ఒక్క క్షణమైనా బ్రతికించి ఉంచగలగటం ఎవరూ చూసియెరుగరు. అయినా లోకులకి అతడంటే చాలా విశ్వాసంకద్దు. ఒకళ్ళకీ యిద్దరికీ కాదు—అనేకమందికి... కాని యామినీ కవిరాజ్ భార్య ఎన్నడూ అతడి మందు పుచ్చుకుని యెరుగదు. ఇన్నాళ్లూ ఆమెకెప్పుడైనా ఏదైనా సుస్తీచేసినా మందు లేకుండానే తగుతూ ఉండేది. ఈ సారి మాత్రం జ్వరంగాగానే ఆమె శశికి కబురు చేసింది.

అప్పుడు గోపాల్ ఇంట్లోనే ఉన్నాడు. శశితరఫున అతడే 'వస్తానన్నాడని చెప్పు' అని వచ్చిన వ్యక్తినిపంపి — తర్వాత శశిని వెళ్లొద్దని వారించాడు.

"ఏం? ఎందుకని వెళ్లొద్దు?" అని అడిగాడు శశి.

"నీకు తెలివనేది ఎప్పుడు వస్తుందో నాకు తెలియకుండా ఉంది శశీ?" అన్నాడు గోపాల్.

అది శశికి తెలియలేదు. అంచేతనేమో అతడు మెదలకుండా ఊరుకున్నాడు.

"యామినీ బాబాయ్ అంత పెద్ద వైద్యుడుకదా, అతడుండగా నీకు కబురు

కంపటం అంతర్యం ఏమిటో గ్రహించావా?" అని అడిగాడు గోపాల్.

"చిత్రం, లేదు" అన్నాడు శశి.


"ఆమె వయసులో ఉన్న ఆవిడ, రకరకాలవాదులుకూడా ఉన్నాయి ఆమెని గురించి—"

గోపాలే ఇలా అనటమూ? సిగ్గుతో క్రుంగిపోయాడు శశి. నెమ్మదిగా "ఇవన్నీ మీ కల్పనలు నాన్నా!" అన్నాడు.

గోపాల్ ఒప్పుడలేదు. "ఇటీవల నువ్వెందుకిలా అయిపోతున్నావో నాకు అంతుపట్టకుండా ఉంది. శశీ! నీ మంచికోసం ఏదైనా చెప్పినా ఊరికే తర్కించటం, మొదలెడుతున్నావ్. ప్రపంచంలో ఎంత జాగ్రత్తగా-ఎంతదూరం ఆలోచించి మసలుకోవాలో – ఆ జ్ఞానం నీకిప్పటికీ ఇంకా రాలేదు. ఇప్పుడిప్పుడే కొస వృద్ధిలోకి వస్తున్న వాడివి నువ్వు. ఇప్పుడే ఏదైనా చెడ్డపేరు తెచ్చుకున్నావంటే – ఏమిటి అది కూడా చెప్పాలా ఇంకా నేను? ఆమెకి చికిత్స చేసే భారం నీపైన పెట్టుకుంటే – యామినీ కవిరాజ్ ఉండగా కుర్రవాడికి తనకెందు కింతలేనిపోని ఆరాటం అని లోకులు ఆడిపోసుకోరూ? వయసువచ్చిన పిలలు అందరిళ్లలోనూ ఉంటారు. ఇవాళ మళ్ళీ ఎవరైనా పిలుస్తారా నిన్నా?" అన్నాడు.

శశికి కోపంవచ్చింది, కాని చిన్నప్పుడు కొంచెం వయస్సు వచ్చాక కూడా యీ యముడికి భయపడడం అతడిలో ఓసంస్కారంగా పరిణమించింది. రెప్ప వాల్చకుండా గోపాల్ అలా తీక్ష్ణంగా చూడటంలో శశి రెప్పలు వాల్చుకున్నాడు. 'నువ్వలా వాళ్లి యింటికి వెళ్లటం యామినీ బాబాయ్ కూడా ఇష్టంలేదు' అన్నాడు గోపాల్ మళ్లీ.

శశి మెదలకుండా ఊరుకోవటంతో గోపాల్‌కి సంతోషంవేసింది. వయస్సు వచ్చిన కొడుకుని వశపరచుకోవటంకంటె – మహోత్తమమైన విజయం లేనేలేదు లోకంలో... ఇటీవల చిన్న విషయమైనా పెద్ద విషయమైనా ప్రతీదాంట్లోనూ తండ్రీ కొడుకులకు ఘర్షణవస్తోంది. తగాదాలు–విరోధాలు ఏంకావు, వాదం–అభిప్రాయభేదం, అజ్ఞ అవిధేయత, వైరుధ్యం...ప్రాపంచిక విషయాల్లో తండ్రి తనకంటె చాలా కాకలుతీరినవాడని కనుక ఇలా కేకలు వెయ్యాలనే చూస్తూఉంటాడని శశి ఇన్నాళ్ళకివాళ గ్రహించగలిగాడు. గోపాల్ ఇంకా ఏవో అన్నాడు. అన్నిటికీ శశి మెదలకుండా ఊరుకున్నాడు. చివరి కతడి ముఖంలో కాఠిన్యాన్ని చూసి ఇంక మన మేమీ మాట్లాడకూడదని ఆగాడు గోపాల్.



అమెరికాలోని పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ లెక్చరర్‌గా పనిచేయడానికై వెళ్ళిన పచ్చయప్ప కళాశాల ప్రొఫెసర్ నారాయణ నంబియార్.

భోజనాలూ అవీ అయాక శశి యామినీ కవిరాజ్ ఇంటికి వెళ్ళాడు.

శశిని చూసి యామినీ కవిరాజు పొంగిపోలేదు. వీధిచావిడిలో కూర్చుని అతడప్పుడు శిష్యులకు నోటితోనే మందులు తయారుచేసే పద్ధతులు బోధిస్తున్నాడు. ప్రక్కపాకలో ఏవో మందులు పుటం పెటినట్లున్నారు. నాలుగు వైపులా వాసన చుట్టేసింది. శశిని చూసి, యామిని కళ్ళదాలు తీసి, "ఇదేమిటి శశీ ఇలా వచ్చావ్? కూర్చో" అన్నాడు.

"సేన దీదీకి జబ్బుగా ఉందని తెలిసింది తాతాగారూ! ఓసారి చూసి పెడదామని వచ్చాను" అన్నాడు శశి.

"జబ్బా?" అంటూ నవ్వి—"యెవరు చెప్పారు? నిన్న కాస్త జ్వరంమాత్రం వచ్చినటుంది. కాదురా కుంజూ? ఇవాళింకా జబ్బెక్కడుంది?" అన్నాడు యామిని.

"అయితే ఇంకేదైనా పనిఉండి కబురు చేశారేమో!" అంటూ శశి లోపలికి వెళ్లాడు.

(ఇంకా వుంది.)

అనురాగమాలిక

(31 వ పేజీ చూడండి)

తనే చేసిందంటే చాలా ఆశ్చర్యంగానే ఉందిమరి. ఆయన చెప్పిందానికి తనేమీ సమాధానమివ్వలేదు. కాసేపువలు గురూ మూగవాళ్ళలా కూర్చున్నారు. తరువాత సుబ్రహ్మణ్యంగారే నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ, "సాయంకాలానికల్లా ఏవిషయమూ తేల్చి చెపాను" అంటూ లేచారు. లేచిందే తడవుగా తాను గబగబా ఇంట్లోకి పుడాయించాడు.

"ఏమండీ! పిల్ల నచ్చిందా?" అంది వదిన చాలా అమాయికత్వంగా నటిస్తూ. "దేన్ని గురించండీ మీరు మాట్లాడేది" అన్నాడు తాను ఆశ్చర్యం. తండ్రివచ్చి పరిసితంతా విడమర్చి చెప్పిందాకా తనకంతా అయోమయంగా కన్పించింది. అంతా విన్నాక, "ఓరి నీ! నాకు తెలియకుండానే పెళ్ళిచూపులు కానిచ్చేశావే! భలే వాడివిరా శేషూ" అని మనసులో అనుకుని, మనసులోనే బుజంమీద చరుచుకొని, పైకిమాత్రం హుందాగా "ఆలోచించి సాయంత్రం చెపాను" అన్నాడు. శేషు తన మనస్సులోనే బుజంమీద చర్చుకోడం గమనిస్తూనే ఉన్నారు సుబ్రహ్మణ్యంగారు తన మనోనేత్రంతో. తరవాత మామూలు కళ్ళతో చూసి "ఆలోచించుకో! సాంప్రదాయమైన సంబంధం. ఆ అమ్మాయికూడా నువ్వు నచ్చావుట, ఎప్పుటా" అనేసి ఆయన గదిలోకి వెళిపోయారు.

ఆరోజు తాను కాలేజీనుంచి వచ్చే సమయానికి సుశీల జగదాంబని ముద్దుల్లో ముంచేసోంది. ఈసారి పాప రాగాని ఉపక్రమించలేదు. పిన్నిగారి చేతుల్లోంచి పినతండ్రిగారి చేతుల్లోకి ఎగిరి గంతేసింది. "చూశావులే దీని చమత్కారం! ఇకనుంచీ దీన్ని అస్మదాదులు 'ప్రణయపిశాచీ' అని వ్యవహరిస్తారు" అన్నాడు. సుశీలకూడా తక్కువేం తినలేదు. "అస్మదాదులు దీని నామధేయాన్ని ప్రణయతటకీ అని మార్చేస్తారు" అంది. "అమ్మ దొంగా" అనుకుని, "ఏడిశావు. అంతకన్నా "ప్రళయతాటకి" అను. మా చక్కగావుంటుంది" అని అందుకున్నాడు. సుశీలకూడా చటుక్కున "అయితే మీరు "పిశాచీ ప్రణయం" అంటే ఇంకా భేషుగ్గా ఉంటుందేమో!" అంది మూతి తిప్పుకుంటూ.

★

బాలసాహిత్య

ఏది సత్రం? ఏది సౌధం?

సాయంకాలము సన్యాసొక్కడు
చిత్ర నగరమును చేరాడు.
రాత్రి గడుపగను సత్రము దొరకక
వెదకి వెదకి వేసారాడు.

చివర కాతడా చిత్ర నగరమున
రాజ సౌధమును చూచాడు.
లోపలి కేగీ వాకిలి లోపల
పక్కపరచుకొని పడుకొనగా

రాజభటులు కడురయమున వచ్చి
"ఓయీ తెరువరి, మతిపోయినదా!
రాచనగరులో విడిది చేసితివి!
తాత సొత్తుగా-తలపోశావా?"

అని ప్రశ్నించెడి ఆ సమయమునకె,
మహారాజు తను స్వయముగ వచ్చి
"సత్రము కాదిది, సర్వము తెలిసియు,
తప్పులు చేతుర తమబోంట్లు?"


అనగా అప్పుడు ఆ సన్యాసీ
రాజుగారితో అన్నాడు:

"హర్మ్యము నెవ్వరు-నిర్మించిరి? నే
డేరీ వారలు ఎచ్చట గలరు?
ప్రస్తుత మిచ్చట-ప్రభువులు గలరు.
ఎంతకాల మిట-తమ రుందురు, అటు
పిమ్మట నిచ్చట ప్రభువుల పుత్రులు
కొంతకాలమే గడపెదరు.

అంతకాలమూ ఎవరూ గడపరు;
కొంతకాలమే ఎవరున్నానూ;
ఇట్టి భవనమును ఏమందురు-ఇది
సత్రముగాదా? మీ దెట్లగునో?"

అనవిని పలిక సిగ్గున దిగ్గున
మన్నించుండని కోరెను సాధుని. ★

క్రొత్తపల్లి సుబ్రహ్మణ్యశర్మ



బద్ధకస్తుడు

అనగా అనగా ఒక వూళ్లో ఒక జమీందారు వుండేవాడు. ఆయన వట్టి సోమరిపోతు. రోజూ వుదయము పదిగంటలకు కాని లేచేవాడుగాదు. నౌకర్లచేత సరిగా పనిచేయించే వాడుగాదు. అసలు వాళ్ళ గొడవే పట్టదు. నౌకర్లు జమీందారుగారి అలుసు కనిపెట్టారు. పాలవాడు పాలు పితికి జమీందారు కివ్వకుండా తన ఇంటికి తీసుకుపోయి వాడుకునేవాడు. తోటమాలి పూలు, పండ్లు కావలసినన్ని వాడుకుని మిగిలినవి బజారులో అమ్ముకుని డబ్బు చేసుకుంటున్నాడు. ఇట్లా ప్రతివాడు ఎవడిఇష్టం వచ్చినట్లు వాడు పనిమాని జమీందారుగారి ఇల్లు గుల్లచేయటంతో జమీందారుగారు చివరకుబీదస్థితిలోకి రావలసి వచ్చింది. చివరకు ఆయన మంచికోరేవాళ్లు లేకుండాపోయారు. అవును మరి డబ్బంటే ఎవరికిమటుకు ఆశ ఉండదూ?

చివరకు జమీందారుగారి చిన్ననాటి స్నేహితుడొకాయన జాలిపడి ఈయనగారి బద్ధకము, దారిద్ర్యము రెండూ వొదలటానికి ఒక వుపాయము కనిపెట్టాడు. మరునటి రోజు జమీందారు దగ్గరకుపోయి, "ఏమండీ, మీస్థితి చూస్తే నాకు చాలా జాలి కలుగుతోంది, మీ డబ్బు మీకు తిరిగివచ్చి బీదతనం పోవాలంటే నేనొక చక్కని వుపాయము చెపుతాను; రేపు తెల్లవారుఝామున నాలుగు గంటలకు కనక లేచినట్లయితే మీకు రాజహంస ఒకటి మీ ఉద్యానవనంలో కనపడుతుంది. దానిని చూచినట్లయితే మీ కష్టములన్నీ తీరిపోతాయని చెప్పాడు.

జి. వి. ఎస్. శర్మ

జమీందారుగారు సంతోషపడి అట్లాగే తెల్లవారుఝామున నాలుగ్గంటలకే లేచి వుద్యానవనంలో రాజహంసకోసం బయలుదేరారు. దోవలో పాలవాడు ఆవుపాలు పితుక్కుని జమీందారుగారికి ఇవ్వటానికి బదులుగా తనఇంటికి తీసుకుపోతున్నాడు. తోటమాలి పూలు, పళ్లు తన ఇంటికి తీసుకుపోతున్నాడు. జమీందారుగారు ఇదంతా చూస్తూ, నడుస్తూ రాజహంసకోసం వుద్యానవనంలో ఎదురు చూచి చూచి విసిగిపోయాడు. అప్పటికి తొమ్మిది గంటలయినాగాని రాజహంస రాకపోయే సరికి ఇంటికి బయలుదేరి వెళ్లాడు. ఇంటికి వెళ్లేసరికి ఆయనకు చాలా ఆశ్చర్యము వేసింది. ఏమిటంటే, అప్పటికి తొమ్మిదిగంట లయినా పనులుచేసే వాళ్లెవ్వరూ రాలేదు. అప్పుడు జమీందారుగారికి వున్న నిషా అంతా దిగిపోయింది.

జమీందారుగారు అప్పటికి గ్రహిం

కొందరు సభ్యుల పేర్లు

(9-వ పేజీ తరువాయి)

రెడ్డి నిజామాబాద్ జిల్లా) 197. ఆత్మకూరు ఆనందరావు (ప్రత్తికొండ కర్నూలుజిల్లా) 198. ఆత్మకూరు విజయరావు (ప్రత్తికొండ కర్నూలుజిల్లా) 199. డి. విశాలాంధ్ర మూర్తి (హైదరాబాదు) 200. రుద్రాభట్ల స్వరాజ్యలక్ష్మి (విశాఖపట్నం).

201. రావిరాజశేఖరరావు (తెనాలి) 202 క్రావెంకటరావు (చీరాల గుంటూరు జిల్లా) 203 కె. అనంతలక్ష్మి (హైదరాబాదు) 204 మేడవరపు సుబ్రహ్మణ్య మణికుమార్ (మండపేట తూ. గో. జిల్లా) 205 గాజేపల్లి లక్ష్మి (విజయనగరం) 206 లింగమనేని శివరామకృష్ణ (పెదసనగల్లు, క్రిష్ణాజిల్లా) 207. వగరూరి సావిత్రి (విజయవాడ) 208. ఇవటూరి సూర్యకాంత్ శర్మ (ఏలేటిపాడు ప. గో. జిలా) 208 మామిడన్న శ్రీ రామలక్ష్మి (దొమ్మేరు ప. గో. జిల్లా) 210. నత్తి సత్యనారాయణరెడ్డి (కొండపలి క్రిష్ణాజిల్లా) 211. దాసులక్ష్మి సుందరి (బందరు) 212 పాటి బండ్ల లక్ష్మి నరసింహమూర్తి (వినుకొండ గుంటూరుజిల్లా) 212. కన్నెగంటి పామేశ్వరరావు (ఈమని గుంటూరుజిల్లా) 214. ఘంటసాల చలపతి రావు (విజయవాడ) 215. ఓగేటి సూర్య నారాయణమూర్తి తాడేపల్లిగూడెం ప. గో. జిల్లా) 216. ఇరుకుళ్ల నరేందర్ (వరంగల్) 217. స్వర్గం పుల్లయ్య (చిల్లకూరు క్రిష్ణాజిల్లా) 218. నూకౌ జగన్నాథ్ (వరంగల్) 219. చింతపల్లి వసంతకుమారి (చీరాల గుంటూరుజిల్లా) 220 మెండు వెంకటేశ్వరరావు (తాడేపల్లి గూడెం ప. గో. జిల్లా)

221. వీర్లపాటి సుగుణ (హైదరాబాదు) 222. తీగవరపు వెంకట సుబ్రహ్మణ్య సుధాకరరావు (చింతలపూడి ప॥ గో॥ జిల్లా) 2.3. కోడూరి పద్మారాణి (ముప్పవరపల్లి కృష్ణాజిల్లా) 224. కొత్తూరి వెంకటసుర్నాధ రావు (తెనాలి గుంటూరుజిల్లా) 225. చింతా విశ్వప్రకాశరావు (గజపతినగరం విశాఖజిల్లా) 226. కె. శ్యామసుందర్ (కర్నూలు) 227. ఆవుల రామకృష్ణ (గుంటూరు) 228. బోడిశెట్టి వెంకటేశ్వరరావు (కాకినాడ) 229. భాస్కరపంతుల జయప్రదాదేవి (పైడిపాలెం కడపజిల్లా) 220. చతుర్వేదుల నరసింహమూర్తి (చీరాల గుంటూరుజిల్లా) 231. గోగినేని రామారావు (తెన్నేరు కృష్ణాజిల్లా) 232. రుద్రజనార్దన్ (హైదరాబాద్) 233. డి. కస్తూరిబాయి (హైదరాబాదు) 234. పరిగ లీలామోహినీజ్యోతి (ఏలూరు) 235. సి. హెచ్. బాలాదేవి (ప్రొద్దుటూరు, కడపజిల్లా) 236. పోణంగి శ్రీరాం (హైదరాబాదు) 237. విరివింటి సుబ్రహ్మణ్యశర్మ (డోను, కర్నూలుజిల్లా) 238. వల్లభజోస్యుల వెంకటవీర (విశాఖపట్నం) 239, మండ ప్రభాకరరావు (విశాఖపట్నం) 240. దద్దనాల విజయనాయకమ్మ (బొమ్మిడి ప॥ గో॥ జిల్లా)

241. సురవరంసురేంద్రరెడ్డి (కర్నూలు) 242. మన్నవ రామక్రిష్ణారావు (ఇనగలు గుంటూరుజిల్లా) 243. ఆకొళం రాధారాణి (బరంపురం, గంజాంజిల్లా) 244. వారణాసి కృష్ణకుమార్ (విశాఖపట్నం) 245. కె. యాదగిరి (హనుమకొండ, వరంగల్ జిల్లా) 246. యలమర్తి సత్యనారాయణశెట్టి (గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లా) 247. గంటా గౌరీబాబు (మరడాం, శ్రీకాకుళం జిల్లా) 248. పెమ్మరాజు జయలక్ష్మి (హైదరాబాదు) 249. పోడూరి శ్రీనివాస రావు (తణుకు, ప. గో. జిల్లా) 250. గోను గుంట్ల రామకోటేశ్వరరావు (గార్ల, ఖమ్మం జిల్లా) 251. జె. గోపాలకృష్ణ (నాగనాథన హళ్ళి, కర్నూలుజిల్లా) 252. సామవేదం జయప్రద (ఏలూరు ప. గోదావరిజిల్లా) 253 గుదిమెళ్ల తిరునాల రామానుజాచారి (హైదరాబాదు) 254. వాగు సుబ్బలక్ష్మి (విశేశ్వరము, తూ. గో. జిల్లా) 255. అడపా మహాభినేశ్వరరావు (ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా) 256. నల్లా జోగారావు (కులనివలస, శ్రీకాకుళంజిల్లా) 257. పోతుల సుభాషి (సికిందరాబాదు) 158. యలపర్తి మునుస్వామిరాజు (అనంతపురం 259. రావి సూతల అరుణాచల (చిత్తూరు) 260 రాచూరి మధుసూదన్‌రావు (బొంబాయి

261. భాగానగరపు సంజీవరావు (విజయనగరం) 262. అణివిళ్లి వెంకటరమణమూర్తి (శంఖవరం తూ. గో. జిల్లా) 263. ఆకుమర్తి వీరాస్వామి (పూనపల్లి ప. గో. జిల్లా) 264. వి. ఎస్. రఘు (మదనాపురం మహబూబ్ నగర్ జిల్లా) 265. వన్నెమురెడ్డి, నిర్మలాదేవి అత్తిలి (ప. గో. జిల్లా) 266. మోచర్ల శేష. ఆంజనేయరామకృష్ణ ఆనంద్ (గుంటూరు) 267. మాధవరపు నాగేశ్వర రావు (మధిర. ఖమ్మంజిల్లా) 268. గరిమెళ్ళ సత్యనారాయణ (హైదరాబాదు) 269 శింగిరికొండ ప్రసాదరావు (సూర్యాపేట నల్లగొండజిల్లా) 270. సూరానేని జగదీపికాదేవి (విజయవాడ) 271. కొరిటాల ప్రభాకర రావు (పొనుగుపాడు గుంటూరుజిల్లా) 272. కె. జయశ్రీ (పాతూరు అనంతపురం) 273. గూడ శకుంతల (హైదరాబాదు) 274. తీగవరపు శ్రీధర్ (చింతలపూడి ప.గో.జిల్లా) 275, చింతలపూడి నాగేశ్వరరావు (పెండ్యాల కృష్ణాజిల్లా) 276. యెరికలపూడి శ్రీరామమూర్తి (భద్రాచలం, తూ.గో.జిల్లా) 277. తటవర్తి నాగేశ్వరరావు (జగన్నపేట ప. గో. జిల్లా) 278, సురవరం రవీంద్రనాథ రెడ్డి (కర్నూలు) 279. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (తాడిపత్రి అనంతపురం జిల్లా. 280. చింతలూరి వెంకట్రావు (రాజమండ్రి)

281. మద్దాలి శేఖర్ (పూనా) 282. మహాభాష్యం నరసింహ శీతారామనాథ్ (రాజాం, శ్రీకాకుళంజిల్లా) 283. మాన్యం రాజలింగం (నిజామాబాద్) 284. దశిక సుబ్రహ్మణ్యం (మచిలీపట్నం) 285. కే. టీకంచంద్ (డోర్నకల్లు, వరంగల్లుజిల్లా) 286. వై. విశేశ్వరరావు (విజయవాడ) 287. మంత్రిప్రగడ వెంకట అన్నాజీరావు (అమలాపురం, తూ. గో. జిల్లా) 288. గాయక శివప్రసాద్ (విజయవాడ) 289. అబ్బూరి అరుణకుమారి (సాంబశివపేట, గుంటూరు) 290. ఉద్దిరూప (విశాఖపట్నము) 291. అబ్బూరి పాండురంగవిఠల్ (కాకినాడ) 292. బోగిపాటీశ్వరీబాయి (ఖర్గపూర్) 293. కొమాండూరి నారాయణ (వెల్లూరు, నార్తు ఆర్కాటుజిల్లా) 294. పి. సాధు జనార్దనరావు (ఏలూరు) 295. ఆర్. గీతా రెడ్డి (విజయవాడ) 296. పెనుగొండ ప్రమీల (ముమ్మిడివరం, తూ. గో. జిల్లా) 297. పిళ్లారిశెట్టి రవిబ్రహ్మం (నూజివీడు కృష్ణాజిల్లా) 298. బాలదారి వెంకటసత్యవతి (కొవ్వూరు, ప॥ గో॥ జిల్లా) 299. తుర్లపాటి రామకుమార్ (పోలుకొండ, కృష్ణాజిల్లా) 300. మామిడన్న సుబ్బలక్ష్మి (భీమవరం, ప. గో. జిల్లా) ★

బద్ధకము

చుకో గలిగారు. తన స్నేహితుడు చెప్పిన హంసవస్తే తనకష్టాలు తీరిపోతాయన్నదానికి అర్థం. హంస వస్తుందని భ్రమించి నాలుగంటలకే లేవటంవలన తన నౌకర్లుచేసేపనులు, తనకు దారిద్ర్యము రావటానికి కారణము అన్నీ బోధపడినవి. అప్పటి నుంచి ఆయన తెల్లవారుఝామున నాలుగంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకుని నౌకర్ల చేత పనులు సక్రమంగా చేయిస్తూ మళ్ళీ తిరిగి జమీందారు ననిపించుకున్నాడు.

చూచారా, 'బద్ధకం' అన్నది ఎంతపని చేయిస్తుందో. కనుక బద్ధకం పోగొట్టుకుని మన కర్తవ్యం మనం నిర్వహించుకోవాలి. ★

★ మనిషిలో మనిషి ★

(24-వ పేజీ తరువాయి)

చెలియలి కట్ట ఎంత కాచుకూర్చుంటే మటుకు కడలి కెరటం కావలించుకుంటుందా—?

శేఖర్: 'రాణీని ఇక్కడికి రమ్మని కూడా చెప్పానే నేను.

[తలుపు తట్టిన చప్పుడు.]

అదుగో-రానే వచ్చినట్టుంది!"

[శేఖర్ వెళ్ళి తలుపు తెరుస్తాడు. గురవాచారి విభ్రమదయ్య వేషంలో వస్తాడు. మొదటి అంకంలోని దుస్తులే.]

గురవా: "సుప్రభాతం? సుప్రభాతం బాబి!"

రఘు: "నమస్కారం మావయ్యా, రా కూర్చో."

గురవా: "నిన్న అలా చెప్పకుండా వెళ్ళిపోయినందుకు ఏం అనుకోలేదు గదా నువ్వు?

[శేఖర్ తలుపు వేసి వస్తాడు]

ఏంలేదు - ఓ వేళ మీ అత్తయ్య—"

రఘు: సమస్కారం మావయ్యా రా కూర్చోముందు.

[లాకెళ్ళి కూర్చోబెడతాడు. గురవాచారి కాస్సేపు తెలబోయి చూసి మళ్ళి సాగిస్తాడు.]

గురవా: "ఓ వేళ మీ అత్తయ్య ఇంటికి తిరిగివచ్చి వుంటుందేమో ననిపించింది - (అటు తిరిగి శేఖరిని చూసి-) ఓ! సుప్రభాతం నాయనా సుప్రభాతం!

[జేబులో చెయ్యి పెట్టి తడుముకుంటూ-]

నిన్న నువ్విచ్చిన ఇరవై లక్షలూ ఇదిగో - ఉందే: నమ్మండి - నమ్మకపోండి - పర్సు ఇంటో మర్చిపోయి వచ్చేశాను. బోలెడు బజారు పనికూడావుంది...మళ్ళీ వెనక్కి వెళ్ళి రావడ మెలాగబ్బా..."

రఘు: ఎల్లాగబ్బా...గబ్బా....(నిలకడగాలేని బుద్ధిని నిలదొక్కుకుంటూ) "చ్చు చ్చు - ఎల్లాపాపం మావయ్యా? రాత్రి మాయిద్దరి జేబులూ ఎవరో కొట్టేశారు కూడానూ."

గురవా (నిస్పృహతో) ఇద్దరివీనా?"

రఘు: "ఊం."

గురవా: "ప్చ్ ప్చ్ ఎంత దారుణం జరిగిపోయింది!"

[రాణీ వేషంలో సరళ వస్తుంది]

సరళ: "గుడ్ మార్నింగ్!"

గురవా: "రా కోడలా, రా."

శేఖర్: "ఏయ్ రాణీ-నీ కిదివరకే పెళ్ళి

★ మనిషిలో మనిషి ★

యిందని నాతో ఎప్పుడూ చెప్పావు కావేం?"

[ఆమె వెనక్కి వచ్చిన రఘు ఆమె పిఱ్ఱ మీద ఒక్కటి వేస్తాడు. సరళ కెవ్వున కేక పెట్టినంతపని చేస్తుంది. రఘు టేబుల్ క్లాత్ ఎత్తి చూస్తాడు—]

గురవా: "పెళ్ళయిందా? [సరళ తల వూపుతుంది] ఓరేయ్ బాబీ విన్నావట్రా విన్నావట్రా—కొంప మునిగింది. నీ పెళ్ళాని కిదివరకే పెళ్లయిందటరా!"

రఘు: "అవునూ."

గురువా: "నీకు తెలుసా ఈ సంగతి? ఐతే నిన్నటినుంచీ నాతో నాటక మాడుతున్నారన్నమాట! నన్నాడిస్తున్నారన్న మాట! (సరళతో) అవునా?"

సరళ: "అవును భద్రయ్యగారూ! అసలు నేనూ బాబీ పెళ్ళిచేసుకుందామని కూడా అనుకోలేదు."

గురవా: "ఏమిటో మీ గొడవంతా ఓ గంద్రగోళంగా వుంది. పోన్లే గాని—నీతో చెప్పడం మరిచిపోయారా బాబీ. మీ అత్తయ్య మళ్ళీ వచ్చింది రాత్రింభ లేచిత్రం జరిగిందిలే. అసలది లేచిపోలేదురా. దాని చీటీ చూసుకుని అనవసరంగా నేనే..."

రఘు: (స్టేజిమధ్యకు వనూ మనిషి లేచి పోయి) వండరి ఫుల్! వండర్ ఫుల్! చిత్రం చిత్రం మహాచిత్రం! కదూ? నీ భార్య లేచి పోయింది...కాని లేచిపోలేదు!

[అంతా భయావిష్టులై అతనివరకే తేరి పార జూస్తూంటారు—]

నిన్ను వదిలి పెట్టి వెళ్ళిపోతున్నానని చీటీముక్క రాసిపోతుంది - అంతలో నే తిరిగి వొస్తుంది.

అంతా నాటకం! నాటకమే! అద్భుం నాటకంలోలాగే!— ఈ నాటకాలంటే నాకు వొళ్లు మండిపోతోంది. అంతా అబద్ధాలు—కలబొల్లి కథలు! వాటితో నాకేం పని లేదు. చెప్తున్నాను—అర్థమైందా? నాకూ వాటికీ ఏ సంబంధం లేదు! ఇహనైనా ముగించండి ఈ బూటక నాటకం! దింపండి తెర! [కుడిపక్క సైడ్ వింగ్ లోకి చూసి—] కర్టెన్!

శేఖర్: (గబగబా ఫుట్ లైట్స్ దగ్గరకు వెళ్ళి (పేక్షకులతో) అయ్యా! క్షమించాలి—ఇవ్వాళ మా రఘుపతికి కాస్త—


రఘు: నీ ఉపన్యాసం ఏం అక్కర్లేదు లేవోయ్! నీ ఉపన్యాసం ఏం అక్కర్లేదు లేవోయ్! (బిగ్గరగా) కర్టెన్!

[అంతర్యవనిక జారుతుంది. శేఖర్ దానికి అవతల వుంటాడు]

అది కావాల్సింది — తెర! తెరలోపల భాగోతం వాళ్ళకెందుకు!?

[వెళ్ళి స్టూలుమీద కూర్చుంటాడు. సరళ, గురవాచారి లేస్తారు. శేఖర్ విహ్వలంగా వెనక్కి చూసి తాను తెరకి ఇవతల వున్నానని గ్రహించి దోవకోసం అటూ యిటూ చూసి చివరికి అంతర్యవనిక ఎత్తి దానికిందనుంచి దూరి రంగస్థలంలోకి పోతాడు].

(ఇంకా వుంది)



మామిడిగుత్తి

(20 వ పేజీ తరువాయి)

వచ్చేకాం— రేపు పౌర్ణమివెళ్ళిన పంచమికి ముహూర్తం. సిగండయ్య ఖాయంచేశాడు" అన్నాడు.

శేకిని ఇకేమీ మాట్లాడలేదు.

పౌర్ణమి వెళ్ళింది. దిగుడుబావి, మామిడి తోపు, ఊరుమధ్య ఆటస్థలం, దూరాన్ని బుఱ్ఱకథ అన్నీ ఏడుపు తెప్పిస్తున్నాయ్ శేకినికి. ఓరోజున నర్సిగాడు తాంబూలం, వక్కలు, సున్నంఉన్న భరిణి తెచ్చి, దిగుడి బావి దగ్గిర అన్నీ శేకిని ముందుపెటాడు.

"లేసుకో. రెండు రోజుల్లో మనమనువు. ఆపైన నాచేతే ఏయింపిస్తావ్"

అన్నాడు.

శేకిని లేచి వెళ్ళిపోతోంది. నరిసిగాడు చెయ్యటుకులాగి దగ్గిరకు తీసుకొన్నాడు. శేకిని పలకలేదు.

తారయ్య వెతుక్కుంటూవచ్చి,

"ఇంకేం బాగానే ఉంది జోడీ, రెండు

రోజులాగండీ" అంటూ కూతుర్ని కూక లేసి పట్టు చూసి లాక్కుపోయాడు.

పెళ్ళయింది—సరిగ్గా ఆ దేరాత్రికి ఆ ఉద యాన విడుదలై పట్నంనుండి—చావుదప్పి కన్నులొట్టబోయి—'నా కేకినికి, నా కేకినికి' అంటూ జైల్లోగడించిన డబ్బుల్తో అవీయివీ కొనుక్కొని వచ్చేశాడు సీతయ్య. పాపం డస్సిపోయి వడపీనుగులా ఉన్నాడు.

అంతదూరంలో వెన్నెలలో నర్సిగాడు కేకినీని దగ్గరగా కూచోబెట్టుకొని, పొగాకు పీలుస్తున్నాడు. సీతయ్య చూస్తున్నాడు... కేకిని తలని నర్సిగాడు తన ఒళ్లో పెట్టుకుని ముంగురులు రాస్తున్నాడు... సీతయలి చూస్తున్నాడు... కేకిని ఆధంగిమంలో అంతకుముందే నర్సిగాడు తన చేతిలో ఉంచిన మామిడపు తిని నేలనుజారవిడచింది. అదిచూస్తూ సీతయ్య కొయ్యబారిపోయాడు. అతనిలో ఏడుపూ, నవ్వూ, కోపం, శాంతం, వేగమూ, మాంద్యమూ ఏమీ లేవు. ★

కుక్క బుద్ధి

"లోపలికి రావోయ్" అని సుబ్బారావు తన స్నేహితుణ్ణి ఆహ్వానించాడు.

"నాకేసేచూస్తోంది నీ కుక్క. ఏం చెయ్యదు గదా కొత్త వాళ్లని?" అడిగాడు స్నేహితుడు.

"ఏం చేస్తుందో చూద్దామనే నిన్ను పిలుస్తున్నాను. ఇవ్వాళే కొన్నాన్లే దీన్ని," అన్నాడు సుబ్బారావు.

* * *

ఏం తెలివి?

సుబ్బారావు:—మా అబ్బాయి భాగారాలు నేర్చుకున్నప్పటినుంచీ మనుషుల్ని లెక్కపెట్టటానికి కొత్త పద్ధతి కని పెట్టాడు.

రామ్మూర్తి:—ఏమిటది ?

సుబ్బారావు:—ముందు కాళ్లన్నీ లెక్కపెట్టి తరవాత రెండు పెట్టి భాగిస్తున్నాడు.

* * *

అపరాజితుడు

ఊరంతా మునిగిపోయింది. పొలాలన్నీ మునిగిపోయి మహా సముద్రంలా తయారైంది. రామయ్య అనే రైతు చాల వరకు మునిగిపోయిన తన ఇంటి నడికొప్పున కూర్చుని చుట్ట కాల్చుకుంటున్నాడు. ఇంతలో ఇంకో రైతు పడవలో ఆ వేపు వచ్చాడు.


"ఏమయ్యోవ్ రామయ్యా"

"ఏమిటివి శేషాలుకిష్టయ్యా?"

"పాపం నీ గొడ్లన్నీ కొట్టుకు పోయినట్లున్నాయే."

"గేదెలు బాగా ఈదగలవుగా."

"నీ పొలాలు మునిగిపోయాయిగదూ."





సినిమా

'అపరాధ' చిత్రాలకు అన్యాయం!

సినీ మార్కు దుష్టులకు చివరి రీలులో కీడు మూడును అని సినీ స్మృతి చెబుతోంది. ఎటొచ్చీ ఈ ఆయుర్దాయం హాలీవుడ్ గాంగ్‌స్టర్‌కు తొమ్మిదిరీళ్ళు అయితే బొంబే వాడికి పదమూడున్నూ, మదరాసీకి పద్దెనిమిదిరీళ్ళున్నూ ఉంటుంది. దోపిడీలూ, జేబు దొంగతనాలూ, పిస్తోలు పట్టుకోడం, కాల్చడం, పోలీసులకు టోకరా యివ్వడం, ఓవర్ కోటు తొడుక్కు తిరగడం ఇవన్నీ సాగినన్నాళ్లు బాగానే ఉంటాయని, 'అపరాధ' చిత్ర ప్రేక్షకులలో కొందరు అనుకుంటున్నా "ఆఖరిరీలులో ప్రమాదం ఉంటుంది సుమీ" అని హెచ్చరిస్తాయి యీ చిత్రాలు. ఈ విధంగా సినీధర్మశాస్త్రం ఈ మహాసత్యాలను ఆర్కెస్ట్రా పెట్టుకుని మరీ ఘోషిస్తూన్నప్పటికీన్నీ మహాక్రూరులు అయిన సెన్సారువారూ, మరికొందరు పెద్దమనుషులూ మటుకు ఈ చిత్రాలకు జోహార్లు అర్పించటం లేదు. ఈ అపరాధ చిత్రాలు సాక్షాత్తూ మారువేషంలో వచ్చిన మహాప్రవక్తలనీన్నీ, ధర్మదేవత నాలుగుకాళ్లా నడుచుకుంటు ఉంటూ పోవడానికి ఇవి కాంక్రీటురోడ్డు వేయిస్తున్నాయనీ పెద్దలు గ్రహించటం లేదు. వీటికి బహుమతులు ఇప్పించటం లేదు. ఈ అపరాధచిత్రాలు జాతిజీవితాన్ని, సంస్కృతినీ ప్రతిబింబించే బెల్జియం అద్దాలేనని పసిగట్టడం లేదు.

ఇలా చలనచిత్ర కళకు అన్యాయం చేస్తున్నవారు ఒక్క భరతవర్షంలోనే కాదు; 'అపరాధ చిత్రాల' పుట్టిల్లు అయిన హాలీవుడ్ చుట్టుపక్కలకూడా ఉన్నారు.

'ఈ క్రయిమ్‌థ్రిల్లర్‌లు చూపే జీవితం, అమెరికాని ప్రతిబింబించదు. దానికీ వీటికీ సంబంధం లేదు' అని అమెరికన్ ప్రముఖులు అపహాతడపా అనేస్తూవుంటారు.

మనదేశంలో మరీ అన్యాయం. కొందరు వీటిని మరీ ఘాటుగా విమర్శిస్తున్నారు. చేతిలో అధికారంవున్న సెన్సారువారు ఈ రకం చిత్రాలలో కొన్ని భాగాలు తీయించేస్తున్నారు.

ఈ 'సెన్సారం'తో వేగలేకుండా వున్నామని, ఇటీవల కొందరు చిత్రనిర్మాతలు పబ్లికున విసుక్కున్నారు.

"వీరికి సినిమా సాధక బాధకాలు ఏమీ తెలియవు. ఏవో కొన్ని ఊహాలుంటాయి. వాటిని పట్టుకొని, చిత్రాలనుచూసి, 'అది కూడదు, ఇది కూడదు' అని శాసిస్తున్నారు" అని విమర్శించారు. వీటన్నిటికీ డా॥ కేస్కర్‌గారు కారణం అని కూడా ఈ నిర్మాతలు అభిప్రాయపడ్డారు. ఈ విధంగా కేస్కారుగారు, ఆయన వెనక ఉన్న కేంద్ర ప్రభుత్వం (దాని వెనక ఉన్న ప్రజలూ) చలన చిత్రాల వాక్స్వాతంత్ర్యాన్ని (దృశ్య ప్రధానమైనవి కాబట్టి ప్రదర్శన స్వాతంత్ర్యాన్నీ) హరించి వేస్తున్నట్లు ప్రకటించారు.


పుస్తకాలూ, పత్రికలూ అనుభవిస్తున్న స్వేచ్ఛని సినిమాలకు మాత్రం ఎందుకు కాదనడం? అని వీరి సరికొత్త వాదనవాదం.

నిజానికి ఇలాటి విషయంలో పత్రికయూ పుస్తకాలకూ, సినిమాలకూ (వాటి వాటి అవధులదృష్ట్యా) పక్షపాతం అనేది లభ్యం అవుతున్నదనుకో దానికి వీలు లేదు. ఏ కాస్తో ఉందని సినిమా కారులు ఆరోపించినా, అది ఎందుకో వారికీ తెలుసు. ఆ సవాలుకి జవాబు చాలు. ★

సినీ టెక్నీషియన్ల సంఘం

దక్షిణ భారత సినీ టెక్నీషియన్లసంఘం సర్వసభ్యవార్షిక సభ ఆగస్టు 24 న జరిగింది. పరిశ్రమలో పనిచేసేవారంతా ఇందులో చేరి ఈసంఘాన్ని బలపరచాలని 1957 అధ్యక్షులు శ్రీ ముదిగొండ లింగమూర్తి విజ్ఞప్తి చేశారు.

కొత్త సంవత్సరానికి ఈ క్రింది పాలకవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు – శ్రీ నిమాయిఘోష్, ఉపాధ్యక్షుడు – శ్రీ కె. ఎస్. గోపాలకృష్ణన్, కోశాధికారి – శ్రీ ఎం. నటరాజన్, కార్యదర్శి – శ్రీ ఎం. వి. రాజన్, కార్యవర్గసభ్యులు – శ్రీయుతులు వి. శ్రీనివాసన్, ఎం. లింగమూర్తి, ఇంటూరి వెంకటేశ్వరరావు, ఎన్. కృష్ణస్వామి, హరిపాదచంద్ర, ఎస్. బాలచందర్.



భాస్కర్ ప్రొడక్షన్స్ వారి 'పార్వతీ కల్యాణం'లో కృష్ణకుమారి, రమణారెడ్డి.



యాకూబ్ స్మృతి

'ఆబ్ దిల్లీ దూర్ నహీఁ' చిత్రం నిర్మాణంలో ఉన్నపుడు, విడుదలఅయిన తరువాత కూడా. అందులో యాకూబ్ భూమికను, దాని నిర్వహించడంలో అతని ప్రౌఢ్యసాంగమైన పోకడలను చాలకాలం తరువాత చూచి ఆనందించిన వారంతా 'యాకూబ్ మళ్ళీ పుంజుకుంటున్నాడు. మళ్ళీ కొన్నాళ్ళు చిత్రసీమని పాలిస్తాడు' అన్నారు ఉత్సాహంగా.

అమధ్య కొంతకాలంపాటు అజ్ఞాతవాసం చేసిన యాకూబ్ తిరిగి ఉచ్ఛస్థాయిని అందుకొంటూ ఉండడానికి సూచనగా ఏడెనమండుగురు నిర్మాతలు అతన్ని బుక్ చేసుకున్నారు.

పరిశ్రమలో యాకూబ్ అసంఖ్యాక మిత్రులూ, అభిమానులూ మొన్న యాకూబ్ హఠాన్మరణవార్త విని విస్తుపోయారు. యాకూబ్ కొంతకాలంగా అస్వస్థతతో తీసుకొంటున్నా, మొన్న మొన్నటి వరకూ సెట్ మీదకువెళ్ళి పని చేస్తూనే ఉన్నాడు. మిత్రుల ఇళ్ళకువెళ్లి కబుర్లుచెప్పి వస్తూనే ఉన్నాడు. చాలమందికి, అతడు ఆస్పత్రిలో చేరిన వార్త కూడా తెలియదు. చేరినమర్నాడే మరణించినట్లు తరవాత తెలిసింది.

సర్దార్ చందులాల్ షా, పృథ్వీ రాజ్ కపూర్, రాజ్ కపూర్, దిలీప్‌కుమార్, జైరాజ్, డేవిడ్. గజానన్ జాగిర్దార్, మొదలగువారంతా ఉత్తరక్రియల తరువాత ప్రార్థనలో పాల్గొన్నారు.

54 సంవత్సరాల యాకూబ్ 1923 లో సాగర్ మూవిటోన్‌లో ప్రవేశించి, నాటి నుండీ నేటివరకూ మూకీలూ, టాకీలూ కలిపి 300 పైచిలుకు చిత్రాలలో నటించి అపారమైన అనుభవం, పేరు ప్రతిష్ఠలూ సంపాదించుకొన్నాడు. పదేళ్ళక్రితం, యాకూబ్ లేని చిత్రం అంటూ ఉండేది కాదు. హాస్య నటుడుగా, దుష్టుడుగా, సజ్జనుడుగా, రకరకాల పాత్రలు ధరించి ప్రశంస లందుకొన్నాడు. పేచీపూచీలు లేని బేఖాతరీ వ్యక్తి పాత్రను నటించడం యాకూబ్ ప్రత్యేక ప్రజ్ఞ. తన సంభాషణలు-దాదాపు పూర్తిగా అతనే వ్రాసుకునేవాడు. అతని ఛలోక్తులు పాత్రకు అలంకారప్రాయాలుగా ఉండేవి. జరీనా, జాగీర్దార్, నతీజా, జీనత్, నాజ్నీన్, పతంగా, జిదర్, మా బాప్ మొదలైనవి యాకూబ్ చిత్రాలలో ఎన్నతగినవి. ★

ముడిఫిలిం ఫ్యాక్టరీ

తూర్పు జర్మనీలోని 'అగ్‌ఫా' సంస్థ సహాయ సహకారాలతో, ఉదకమండలంలో ముడిఫిలిం ఫ్యాక్టరీ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇంతవరకూ జరిగిన సంప్రతింపులు, పరిశీలనలూ, అంచనాలూ ఆధారంగా జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఇందుకై ఒక పథకం రూపొందించింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎనిమిదికోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

మన దేశంలో సినిమాకోసం 1957 లో దిగుమతి అయిన ముడిఫిలిం 27 కోట్ల 18 లక్షల అడుగులు. ఈ యేడాది మొదటి పాదంలో దిగుమతి అయినది 7 కోట్ల 94 లక్షల 80 వేల అడుగులు. కావలసినంది సవ్యంగా దొరికి ఉంటే, దాదాపు 30 కోట్ల అడుగులు ఖర్చయేదన్నమాట. అలా అయి ఉన్నట్లయితే ఈనాడు నిర్మాతలు పడుతున్న దురవస్థలు, వాటివల్ల దళన చిత్రకారుల మధ్య పరస్పరం పెరుగుతున్న అపార్థాలూ మొదలైనవి తప్పేవి.

అయితే ఇలా అనుకోవడంలో అర్థంలేదు. భావన మొత్తంమీద చాలా దిగులు కలిగించే వాక్యార్థం, ఊహలన్నిటిలోను చాలా దిగులు కలిగించే ఊహ, — "అలా అయి ఉన్నట్లయితే—" అనేదే. అంత నిరుపయోగకరమైన ఊహ అదే...

లలిత కళానికేతన్ నాటకోత్సవాలు

రాజమహేంద్రవరంలోని లలితకళా సమితివారు అక్టోబరు తొలివారంలో నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ఔత్సాహిక నాటక సంఘాల వారూ, ఇతరరాష్ట్రాలలోని ఆంధ్ర సంఘాల వారూ పాల్గొంటున్నారని ఈ సమితి కార్యదర్శి శ్రీ జి. చక్రవర్తి తెలియచేస్తున్నారు. నాటకాలలోను, నాటికలలోను, పోటీలు ఉంటాయి. ఇవికాక, ఈ ఉత్సవం ప్రత్యేకత, ఒకే నాటికను కొన్ని బృందాలచే ప్రదర్శింపచేసి ప్రదర్శన, నిర్వహణలలో ప్రజ్ఞ చూపిన బృందానికి బహుమతినిచ్చి గౌరవించడం. ఆ నాటిక పేరు 'మనోవ్యథ'. శ్రీ గొర్రపాటి గంగాధరరావుగారు వ్రాశారు.

పోటీలలో బహుమతులకు, శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, రేలంగి, వెంకటరామయ్య, వి. నాగయ్య, రమణారెడ్డి, శ్రీమతులు సావిత్రి, జమున, జానకి మొదలగు సినీనటులు రోలింగ్ కప్‌లను విరాళం ఇస్తున్నారు. వివరాలకు కార్యదర్శి పేరిట లలితకళానికేతన్ (రాజమండ్రి)కు వ్రాయవచ్చును.

మద్రాసులో కొత్త స్టుడియో

కోడంబాకంలో లేచిన కొత్త ఫిలిం స్టుడియోకు మద్రాసు హోంమంత్రి శ్రీ భక్తవత్సలం ఆగస్టు 29 న ప్రారంభోత్సవం జరిపారు. పేరు: అరుణాచలం స్టుడియో

'తయ్ పిరందాల్ వళి పిరక్కుం' అనే తమిళ చిత్రం ('మంచి మనసుకు మంచిరోజులు' చిత్రానికి మాతృక)తో ఘనవిజయం సాధించి పెద్ద ఎత్తున చిత్రనిర్మాణానికి ఉపక్రమించిన తమిళనిర్మాత శ్రీ ఎ. కె. వేలన్ ఈ స్టుడియోను నెలకొల్పారు. శ్రీయుతులు బి. నాగిరెడ్డి, ఎ. వి. మెయ్యప్పన్, టి. కె. షణ్ముఖం, ఎం. ఆర్. రాధ మొదలగువారంతా శ్రీ వేలన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

"అశోకవనమున సీత-శోకించె వియోగము చేత—" — అనుపమావారి 'అత్తా ఒకింటి కోడలే' చిత్రంలో పుట్టింటఉండి భర్త వియోగం అనుభవిస్తున్న లక్ష్మిగా ప్రమీల.





రాజ్యం చాలా బావుంటుంది.. ఆమె ప్రేమకోసం పరితపించే లోకల్ రోమియోలు ఎందరో ఉన్నారు.

* * * *

గోపికి నాగన్న కుటుంబం అంటే చాలా అభిమానం. అయితే కుటుంబం అంటే అతని మనసులో అర్థం, రాజ్యం అనే



చలనచిత్ర కథ

ఊరిలో సర్కస్ కంపెనీ దిగిందని తెలియగానే నాగన్న, చెల్లప్పా మానేజరును పలకరించి మచ్చిక చేసుకోడానికి పరుగెత్తారు. ఆ యిద్దరికీ చెరో హోటలూ ఉంది. అంచేత, సర్కస్ జట్టుకి భోజన ఫలహారాదులు సరఫరా చేసే బేరం దక్కించుకోవాలని వాళ్ళ తాపత్రయం. అంతలో, 'సర్కస్ మనిషి' ఒకతడు 'మామా' అని పలుకరించాడు నాగన్నను. ఎవరీ మేనల్లుడని నాగన్న తేరిపార చూశాడు. అతని పేరు చంద్రం. చిన్నప్పుడు నాగన్న ఇంట పెరిగిన వాడు. ఈ సర్కసు బాంధవుడి ధర్మమా అని బేరం నాగన్నకే దొరికింది. చంద్రం, నాగన్న యింటికి వచ్చి, తన బాల్య స్నేహితురాలు రాజ్యాన్ని చూశాడు. రాజ్యం నాగన్న కూతురు. ఊళ్ళో రోమియోలెందరికో దేవత. చంద్రం, రాజ్యంల బాల్యస్నేహం ప్రేమగా రూపు ధరించింది. రాజ్యాన్ని ప్రేమిస్తున్న మిగతా జనాభాకి ఇదేం నచ్చలేదు. సంగీతం, వాదస్త్రం వెరిపగంగా ఉన్న పోటీ హోటలు యువరాజు (చెల్లప్ప కొడుకు) శేఖర్‌కు రాజ్యం అంటే గుండె పగిలే ప్రేమట! ఆ తరవాత, గోపి ఉన్నాడు. అతనికి రౌడీ అని పేరుండి అయినా నాగన్న కుటుంబం అంటే చాలా అభిమానంట. నిలదీసి అడిగితే 'కుటుంబం అంటే' కాదు; రాజ్యంఅంటే, అని ఒప్పుకుంటాడు.

సర్కస్ వాళ్ళ భోజనాల బేరంతో నాగన్న బాగుపడుతున్నాడు; అది చూస్తూ పోటీ హోటలు యజమాని చెల్లప్ప బాధపడుతున్నాడు. పడి పడి, ఒకనాడు రౌడీ గోపిని పిలిచి, పుష్కలంగా డబ్బు, కొన్ని అయిడియాలూ ఇస్తాడు. ఆ రెండూ కూడా గోపికి వచ్చాయి. తిన్నగా వెళ్ళి, చంద్రాన్ని కవ్వించి పోట్లాట వేసుకొని, అతని చెయ్యి విరిచేస్తాడు. దానివల్ల, చంద్రం ట్రపీస్ ఫీట్సు చెయ్యడం మానెయ్యవలసి వస్తుంది. అక్కడితో సర్కస్ వసూళ్ళు తగ్గిపోతాయి; అందువల్ల నాగన్న హోటలుకు సర్కస్ వారి బకాయీలు పెరిగిపోతాయి. సర్కస్ ఎత్తేసి మరో ఊరు

'పులిచేసిన పెళ్లి'


పోతామని చెబుతాడు మానేజరు. కాని, నాగన్న, అతనికన్న ఎక్కువగా అతని గయ్యాళి భార్య కల్యాణి మొండిపట్టుపట్టి, తమ బాకీ చెల్లించేదాకా సర్కస్ జంతువులను తాకట్టుఉంచి మరీవెళ్ళమంటారు... అంటారుగాని, ఆ మర్నాటినించి సింహాలను, పులులను మేపలేక అవస్థపడతారు. జంతువులవల్ల ఊరు గగ్గోలవుతుంది. అప్పులవాళ్లు, పోలీసులూ అడ్డమైనవాళ్ళూ కొంపమీదకి దండెత్తివస్తారు.

ఆస్థితిలో నాగన్న దిక్కుతోచక గోపీ కాళ్ళావేళ్ళా పడతాడు. ఈ అవస్థ తప్పించమని. రాజ్యాన్నిచ్చి పెళ్లిచేస్తే, చూస్తానని షరతు పెట్టి, మాట తీసుకుని, గొడవలు తప్పిస్తాడు గోపి.

మాటప్రకారం నాగన్న పెళ్ళికిఏర్పాట్లు చేశాడు. ఆస్థితిలో పొరుగుళ్లో ఉన్న చంద్రానికి కబురంపుతుంది రాజ్యం. వచ్చి తన్ను దక్కించుకోమని. మంగళసూత్రం కట్టేవేళ అయినా కథానాయకుడు చంద్రం రాలేదు. నాగన్న యింటి గుమ్మంలోకటి వదేసిఉన్న సర్కస్ జంతుజాలంలోని పెద్దమనిషిలాంటి పెద్దపులి ఒకటి, ఇక ఈ 'సస్పెన్సు' భరించలేక, అన్యాయం జరుగుతుందన్న భయంకొద్దీ పుంజుకుని, బోనుయినతల తోచ్చేసింది. ఆ ధాటీకైన పెళ్ళి రసాభాసం చేసిపెట్టింది. ఆ క దుర్మార్గుడైన గోపిని ఒకగదిలో ఉంచి సన్మానించి సమస్యను సర్దుబాటు చేయవ యుంది. ఆవేళకి చంద్రంవచ్చి గంద్రగోళాన్ని, విజృంభించిన పెదపులినీ సర్దుబాటుచేసివేసి, నిమితంగా పెళ్ళిపీటలమీద కూర్చున్నాడు.

స్వీకారం

సినిమా పక్షపత్రిక 'మధురవాణి' స్వాతంత్ర్యదిన సంచిక మా కార్యాలయానికి చేరింది. క్రౌన్ అక్టేవ్ సైజులో అర్ధ [illegible] త్రివర్ణ ముఖచిత్రంతో ఆకర్షణీయంగాఉన్న ఈ పత్రికలో, తెలుగు నటీనటుల చిత్రాలు, సముద్రాల జూనియర్ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మొదలగు వారి వ్యాసాలూ, చిత్ర సమీక్షలూ, ప్రశ్నోత్తరాలూ పొందుపరచారు. సంపాదకుడు గొట్టేటి శ్రీరామారావు. వెల 60 నయాపైసలు.



చంద్రం ఫీట్లు సర్కస్‌లో ప్రత్యేక ఆకర్షణ. ... దుష్టుడు గోపీదృష్టి అందుకే అతనిమీద పడింది. పనిమల్లెవెల్లి పోట్లాడి చంద్రం చెయి విరగ్గొట్టాడు.

* * * *

రాజ్యం, చంద్రం చాలకాలంతరువాత కలుసుకొన్నారు. కలుసుకోగానే ప్రేమ అనే ఇంద్రజాలంలో పడ్డారు.





ఖయస్, లైలాలు కూర్చుని కమ్మగా కబుర్లు చెప్పుకుంటూ ఉండగా ముక్కామల కృష్ణమూర్తి 'యింతిలేసి' కళ్లు చేసుకుని, కొరడా ఝుళిపిస్తూ వచ్చిపడినప్పుడు ప్రేమికుల గుండెలు ఏమయ్యాయో, వాళ్ళు ఎంత ఆశ్చర్యపడ్డారో, ఎంత దుఃఖించారో, భయపడ్డారో, కోప్పడ్డారో, పడ్డారో, ఆ ఘట్టంలో వాళ్ల భావాలమీద సుబ్బరామన్‌గారు ఎన్ని వాయిద్యాలతో ఎలాటి స్వరాలతో సానుభూతి పలికించారో వరహాలరాజుకీ, లక్ష్మీనరసుకీ గుర్తుండిఉండదు. కాని, ఆ క్షణంలో— వారం రోజులక్రితం ఆంధ్రవారపత్రిక 12వ పుట చివర ఘనీభవించిపోయిన ఆ క్షణంతో పాటు వారూ కొయ్యబారిపోయారు. లైలా మజ్నూ చూడకపోయినా పైన చెప్పిన ఘట్టాన్ని అనుభవించిఉంటారు.

ఈ వాక్యాలన్నీ, మన సినిమాలలో జరగబోయే ప్రమాదానికి సూచనగా ముందే వినిపించే సంగీతంలా ఉన్నా, ముక్కామల కృష్ణమూర్తి వరహాలరాజుని కొట్టే ప్రమాదం మటుకు లేదు.

ఆ గదిలోకి వచ్చిన మనిషి నరసు బాబాయి. అతని చేతిలో కొరడా లేదు. దీపం వెలగగానే లేచి నించుని 'ఎవరూ' అన్న నరసు వెంటనే కొయ్యబారిపోలేదు. 'నువ్వా బాబాయ్' అంది. అంతవరకూ మగతలో ఉన్న రాజు కూడా మెల్లిగా కళ్ళు తెరచి, రెపరెపలాడించి 'మీరా' అన్నాడు.

'షటప్. రాస్కెల్. గెరౌట్. చీట్' అన్నాడు బాబాయి తక్కువ మాటలలో ఎక్కువ భావాలు పొదిగి.

రాజు నవ్వాడు. తనవెనక ఎవరో ఉన్నట్టున్నారన్న దురభిప్రాయంతో, ఆ వెనక ఉన్న మనిషిని వెనకేసుకొస్తూ 'కోప్పడకండి సార్. పూర్ ఫెలో' అన్నాడు పెద్దమనిషిగా. 'షటప్! గెరౌట్' అన్నాడు బాబాయిమళ్ళీ. తెలుగుసినిమాకారులు, తీసిన కథనే తీసినట్టు, వేసిన అయిడియానే వేసినట్టు, ఆయనా కొన్ని మాటలు తటక పాతవే వాడాడు. పాతకథల సినిమాలలాగే అవీ కొంత పనిచేశాయి.

'ఎవరూ నన్నా?' అన్నాడు సూక్ష్మబుద్ధి రాజు చటుక్కున వెనక్కి తిరిగి చూసుకుని.

చంద్రలేఖలో సెట్టింగులలా భారీ ఎత్తున ఉన్న ఒక పెద్దమనిషి, అతని బుద్ధిలా సన్నగా పొట్టిగా, చూటానికి చుంచులా కనిపించు ఇంకో బుల్లిమనిషీ బాబాయి వెనకాల బాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌లా నిల్చుని వున్నారు. కోపంలో మునిగి తేలున్న బాబాయికి భాష అందటంలేదని వాళ్ళకు తట్టగానే ఇద్దరూ పుంజుకున్నారు.

"అఆ మా ఉణ్ణోతాన్... ఏన్ కుడాదు? ఉణ్ణయ్‌నంబి తిణ్ పాణాయ్ కుడుక్కసిత్తి మాణ నంబ అణావుక్కు వంజగెనె సెయ్యలా మంద్ర యోజనై ఎణ తిల్ ఇణ్ణేరముం వైత్తిక్కొండిరింద కుట్రవాలియే! ఉణ్ణెయ్‌తాన్ ...ఏన్‌కుడాదు?" అన్నాడు పెద్దవాడు గుక్కపట్టి.

"అమ్ ఏన్ కుడాదు?" అని వంతపాడాడు చిన్నవాడు క్రింది షడ్జమం నించి పై షడ్జమానికి షికారొచ్చి.

నరసు ఝడుసుకుంది. రాజు ఆమె వీపు తట్టాడు.

"అల" అని మళ్ళీ పుంజుకున్నాడు పెద్దవాడు. "అల్లే...ఇరండు లక్షం రూబా నోటు, ఉరుండురిండియూహా పిట్టిల్ ఇరింది రిక్కరదంద్రు, మూంద్రు నాళా మోసం పణ్ణి పోణోడ అణావిణ్ పణత్తైయుం వాంగప్పార్ త-యన్ సిన్నికణ్ణే...ఉణ్ణయ్‌తాన్! ఏన్‌కుడాదు?" అన్నాడు.

"ఆమ్...ఏన్‌కుడాదు" అన్నాడు చిన్నవాడు.

నరసు రెండు చెవులూ మూసుకుని 'బాబోయ్ వాళ్ళని ఆగమను బాబాయ్' అంది. అప్పటికి బాబాయి కోపంలోంచి తేరుకుని, మానవుడి స్థాయిని అందేసుకున్నాడు. అయితే తన కూడా వచ్చిన మిత్రులు పుంజుకుంటే, వాళ్ళని ఆపడం ఓ పట్టాన తెమలదని తెలుసు. వాళ్ళు. శివాజీ గణేశన్ భక్తులు గణేశన్, ఎం. జి. ఆర్. నిత్యజీవితంలో కూడా అలా గుక్క తిప్పుకోకుండా రీలుపొడుగు డైలాగులు మాట్లాడుతారని వాళ్ళకి గట్టినమ్మకం. అందుకని అవి సాధకంచేసుకు మరీ వచ్చారు చెన్నపట్నం. నరసు బాబాయి తీయబోయే డబుల్ వర్షన్ పిక్చరులో తమిళ చిత్రంలో వాళ్ళు వేషాలువేసే ప్రమాదం ఏర్పడింది. రెండు జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు వీళ్ళంటే డబ్బిస్తామన్నారు.

"లాభంలేదు తల్లీ, వాళ్ళు ఆగరు..."

"అల్లె..." అంటున్నాడు పెద్దవాడు మళ్ళీ.

వాళ్ళ గోల అణచడానికి బాబాయి కూడా అరిచాడు "వీళు ఆగరమ్మాయ్" అని.

లక్ష్మీనరసుకి ఒళ్ళు మండిపోయింది. చెంగు బిగించింది. దగ్గరున్న పళ్లెంతీసి విసిరింది. దెబ్బతగిలిన అరనిమిషానికి డైలాగు పూర్తిచేసి ఆగి, "అప్పా...కణ్మణీ!.. ఎణ్ణయ్ ఏన్ అడిత్తాయ్ తాయే!" అన్నాడు.

"నోరుముయ్. మళ్లీ మాటాడితే మక్కెలిరగదంతా యదవ గోల యదవ యదవ గోలాని." అందినరసు.

"అయితే ఏమి టంటారు వాళ్లు మావగారూ?" అన్నాడు రాజు సిగరెట్లు తీస్తూ.

"ఛప్ గెరౌట్" అన్నాడు బాబాయి.

ఆయనకింకా కోపం పోలేదనడానికి భాషణలో పునరుక్తిదోషం నిదర్శనం:

"నీగురించే. నువ్వేదో టోకరాయిచ్చినావంటున్నారు. రెండు లక్షల డబ్బుయింటికాడుందని అబద్ధాలుసెప్పి మా బాబాయిని మోసంసేసినావంట. నన్నూ, మా బాబాయికాడ డబ్బునీ తీసుకు లగెత్తాలని సూత్తున్నావంట...అంతేనా బాబాయ్!" అంది నరసు.

"ఔను. దొంగవెధవ...మోసకారి. దగాకోరు. నాకే టోకరాయిసాడూ. ఎవడనుకుంటున్నాడో సుబ్బన్నంటే" అన్నాడు బాబాయి.

* * *

"థాంక్యూసార్" అన్నాడు పాసార్థి.

సుబ్బన్న వెనక్కి చూసి "నువ్వెవడవోయి" అన్నాడు విసుగా.

"మీరు ముందర ఆశ్చర్యపోవాలండి. అర్థరాత్రిపూట ఎలా, ఎందుకువచ్చావుఅని. తరువాత నాచిరునామా అడగాలి...పోన్లెండి నాపేరు పాసార్థి. ఈకథ రాసున్నాను. మీ పేరు తెలీక బాబాయిఅనీ, నరసు నాన్న అనీ రాయలేక అవస్థపడుతున్నాను. పేరు చెప్పారు. అందుకు థాంక్సు" అన్నాడు పార్థసారథి.

"సంతోషించాంగాని గెటవుట్."

"సార్. మీకు యింత ఉపకారం చేస్తున్నా కృతజ్ఞత చూపకుండా పొమ్మంటున్నారు గదూ?" అని వెళ్ళిపోయాడు పార్థసారథి.

కృతజ్ఞత అన్నమాట వినగానే సుబ్బన్న వీరభద్రుడై పోయాడు. (అందుకే పాసార్థి ఫేడౌట్ అయిపోయాడు.)

సుబ్బన్న ఒక్కసారిగా వరహాలరాజు మీదకి విరుచుకపడ్డాడు.

"ఇంకా ఏం నించున్నావురా. లక్షన్నర ఆస్తి వుందని, ఫిలిం తీస్తాననీ బుకాయించి తిష్ట వేస్తావా? డబ్బు తింటావా? విశ్వాసం లేకుండా. నీగుట్టు తెలిసిపోయిందిలే. బికారి వెధవా. దగాకోర్. పో" అన్నాడు.

"ఏదో ఒకటి తేల్చుకోండి. అతను దగాకోరు అయితే బికారి వెధవగా ఎలా ఉండగలడు?" అన్నాడు పాసార్థి నేపథ్యంలోంచి.

నరసుకికూడా తండ్రి తరహా నచ్చలేదు. ఆమె మనసుకి కష్టం వేసింది.

"అలా తిట్టకు బాబాయి. ఆడు నా మొగోడు..." అంది.

"నీకూ వాడికీ ఋణం తీరిపోయింది. వాడితో మాటాడితే చంపేస్తా... బయటికి పోరా" అంటూ రాజు మెడమీద చెయ్యి వేసి గెంటేశాడు సుబ్బన్న.

ఈ గొడవకి అప్పుడే నిద్రలేచి వచ్చి అంతా చూస్తూన్న రాయుడికి ఢీకొట్టాడు తూలిపడ్డ రాజు.

ఆప్తమిత్రుడిని చూడగానే దుఃఖం పొంగి వచ్చింది రాజుకి. "మూశావా రాయుడూ. మావగారు ఎంత అన్యాయం చేస్తున్నారో" అన్నాడు.

రాయుడు తమాషాగా నవ్వి, "సార్ మీరు పొరబడుతున్నారు. నన్ను ఫ్రెండో ఎవరో అనుకుని. సారీ...నా పేరు ఆంజనేయులు" అన్నాడు మర్యాదగానే.

రాజు తుళ్ళిపడి మిత్రుడి మొహంలోకి తేరిపారచూశాడు.

"నా మిత్రుడే! రాయుడే ఈమాటలన్నది!" అన్నాడు.

"కాదయ్యా, ఆంజనేయుల్నంటూ ఉంటే!" అన్నాడు రాయుడు.

నరసు రాజుదగరకి వెళ్ళబోయింది.

రాజు 'నరసూ,' అన్నాడు. నరసు 'రాజా' అంది.

సుబ్బన హూంకరించి, ఒక గెంతువేసి రాయుడినీ రాజునీకూడా కలిపి తలుపవతలకి తోసేసి, తలుపేసి హుంకరించాడు మళ్లీ.

బయట హోరున వానకురుస్తోంది.

రాజూ, రాయుడూ వరండాలో ఓమూల కూర్చున్నారు.

"నిజంగానే నీకు డబ్బులేదా రాజా?" అన్నాడు రాయుడు.

'ఉంది' అంది ఆకాశవాణి పాసార్థి గొంతు వేషంవేసుకుని.

"ఉందిట. లేకేం" అన్నాడు రాజు.

"చూశారా రాజుగారూ...ఇదేప్రపంచం. విశ్వాసం ఉండదు." అన్నాడు రాయుడు వగౌరవంగా.

రాజు మాటాడలేదు.

"యూసెన్సర్. కృతజ్ఞత అనేది ఎక్కడా లేదు. చూడండి. మీ ప్రేయసి నరుసు... మీ మావగారు...వీళ్లంతా తమరు పరమ దరిద్రులని తెలియగానే ఎలా వదిలేశారో.. కృతజ్ఞత అంటే ఓ కథ జ్ఞాపకంవచ్చింది... పాపం జమన్‌లాల్ టోక్రానీ, దిలుబాలా ఇంకా నాకళ్లముందు మెదుల్తునే ఉన్నారు...నేనప్పుడు బొంబాయిలో ఉండేవాణ్ణి. టోక్రానీ సింధీవాడు లెండి...

—(మరోవారం వచ్చేకథ)

★ సమీక్ష: వర్మా ఫిలింస్‌వారి 'నైట్‌క్లబ్' ★

బొంబాయిలో నైట్‌క్లబ్‌లనిఉంథాయిట. అక్కడి జీవితాన్ని మక్కికి మక్కిగా కాపీ కొట్టేసి వారికష్టసుఖాలను, ధర్మస్వరూపాన్ని హాలీవుడ్ ఓవర్ కోట్ లోంచి ఆవిష్కరించే మహాయజ్ఞానికి అంకితం అవుతున్న అపరాధ చిత్రాలలో ఇటీవలిది వర్మ ఫిలింస్ వారి 'నైట్‌క్లబ్' పేరూ, తీరూ, సంగీతం కొన్ని సన్నివేశాలూ. మేడిన్ హాలీవుడ్ మార్కువే. ఇందులో అశోక్‌కుమార్, కామినీకౌశల్, ముబారక్, మారుతి, ధుమల్, నిషి, హెలెన్, కె॥ శే॥ గోప్ నటించారు. దర్శకుడు నరేష్ సైగల్.

దేశకాల పరిస్థితిగతులకు అతీతమైన ఈ చిత్రాలను ఆధునిక కాశీమజిలీ అని కొందరన్నారు కానిఅదిసరికాదు. కాశీమజిలీ కథలు మనకిఅర్థం అవుతాయి. మనవిఅనిపిస్తాయి...

పూర్వము, లేదా — భవిష్యత్తులో బొంబాయి అను నగరమందలి శ్రీ సొందు అను స్టుడియోలో 'నైట్‌క్లబ్' అను ఫిలింసెట్ గలదు......అనికథ మొదలు పెట్టవచ్చును. ఆ క్లబ్ యజమాని ప్రాణ్ దుష్టుడు. పైగా ఉక్కపోస్తున్నా సరేనని ఓవర్‌కోటు తొడుక్కుంటాడు. అంతేకాక దోపిడీలూ, ఖూనీలూ చేయిస్తూ ఉంటాడు. ఒకసారి, అర్జెంటుగా అవసరమై, తన పనివారిలో అజయ్ అనే యువకుడిని ఖర్చు రాయించేస్తాడు. అపుడు విజయ్ చెల్లెలు బిందు—అమాయిక, బాలిక అన్నను చంపిన వాడిమీద పగపట్టి జేబు దొంగతనాలు, సిగరెట్లు కాల్చడం (కామినీ కౌశల్ అభిమానులకు ప్రత్యేకాకర్షణ.) నేర్చుకుని, లాగుచొక్కా తొడిగి నైట్‌క్లబ్‌లో ఉద్యోగం సంపాదిస్తుంది. అక్కడి వాళ్ళతో కలసి హుషారుగాదొంగతనాలూఅవీ చేస్తుంది. ఇక ఇన్స్పెక్టర్ కపూర్ కూడా విదారు మారువేషాలలో ఈ క్లబ్‌కివెళ్లి హంతకుడి భవనంలో భూగర్భమందిరాలూ, రహస్య ద్వారాలూ తెలుసుకుంటాడు. చివరకి ఇద్దరూకలసి దండెత్తి దుష్టుడిని దండించి డ్యూయెట్ పాడేస్తారు. ఈ లోగా మనం ఏడెనిమిది 'రాక్ ఎండ్ రోల్' బాణీపాటలు, వినవచ్చు. చాతనైతే ఆనందించి, మైమరచిపోవడానికి కృషి చేయవచ్చు... ఎప్పుడూ మంచిసంగీతం వినిపించే మదనమోహన్ ఈ సారి కథావస్తువుమీద గౌరవంకొద్దీ అన్నీ ఇవే పెట్టారు.

వీటిలో హెలెన్ డాన్సుకి ఉపయోగించినపాట (గీతా దత్ పాడినది) మటుకు బాగుంది. అలాగే హెలెనూ, ఆమె విన్యాసాలుకూడా ఆకర్షణీయంగా కనిపించవచ్చుననడానికి సందేహం లేదు. ఛాయాగ్రహణంకూడా బాగుంది.

ఈ చిత్రం మొత్తంమీదచాలాబాగున్నది అశోక్‌కుమార్ నటన. అతనిని ఎలాటి కథలోపడేసినా బాగుంటాడు.

కీ. శే. గోప్‌కు బహుశా ఇది ఆఖరు చిత్రం అయిఉండాలి. అయితేట్లయితే ఇది అతని ప్రజ్ఞకి మంచి నిదర్శనం అనతగ్గ చిత్రం. ఇందులో మితిదాటిన జేబుదొంగకు గోప్‌రూపకల్పన, నటన అద్భుతంగా, పరికొత్తగా ఉన్నాయి.

ఈ చిత్రం గతవారం మద్రాసు ప్లాజా టాకీస్‌లో విడుదల అయింది. ★

ఆంధ్రరాజధానిలో నాటక ప్రదర్శనలు

(6-వ పేజీ తరువాయి)

లో వారి నాటికలు, నాటకాలు ప్రదర్శించ బడుతూంటాయి. తరుచు బహుమతులు సంపాదిస్తుంటాయి. వారు ఖ్యాతి గన్న రచయితలు. ఆచార్యులు రచించిన 'భయం' నాటకం చదువుతూంటే, చూస్తూంటే భయం కలుగుతుంది. కాని ఈ భయం కల్పన రచయిత ఉద్దేశించిన విధంగా మాత్రం కాదు. తెలుగు నాటకరంగ భవిష్యత్తును గురించి భయం. ఆచార్య ఆత్రేయ కల్పనకి సాధ్యమైన విధంగా వాక్యనిర్మాణం చేయగలిగిన వారు తెలుగు నాటకకర్తల్లో, నాకు తెలిసినంతవరకు, బహుకొద్ది మంది ఉన్నారు. ఈ వాక్య నిర్మాణం నాటకానికి ప్రధానమైనది. కాని అదొక్కటే కాదు ప్రధానమైనది.

నాటకానికి ప్రాతిపదిక సంఘర్షణ అంటారు పెద్దలు. నిజమే కావచ్చు. సంఘటనల సంఘర్షణ వల్ల పాత్రల మనస్తత్వాలపై శాశ్వత ప్రభావం పడకపోతే, నాటక కథాగమనంవల్ల పాత్రల మనస్తత్వాలలో మార్పులు లేకపోతే నాటకంలో పాత్రలు కీలుబొమ్మలుగా నిలిచిపోతాయి: పాత్రలకు జీవం ఉండదు. భోరున వర్షం కురిసిందనుకోండి. పేను బలహీనుడై, ఊపిరితిత్తుల్లో బలం లేకపోవడంవల్ల ఏ న్యూమోనియాకో గురియైతే అతను పాత్రగా గల నాటకం విషాదాంతం అవుతుంది. చాకలి తెచ్చినబట్టలు లేకపోవడం వల్ల, వారినివారే కొంగుకట్టిన మరదను, తెరతోనో చాపతోనో గడపవలసిన పరిస్థితి మాత్రం ఏర్పడితే — అది కామెడీ! కాని దున్నపోతుపై వర్షం కురిసిందనుకోండి. దున్నపోతుకి న్యూమోనియా రాదు; చాకలాడు బట్టలు తెచ్చినా, తేకపోయినా ఫరవాలేదు. దున్నపోతుపై వర్షం ఒక సంఘటనైనా, అది నాటకానికి వస్తువు కాలేదు. 'భయం' నాటకంలో సంఘటన లేకం. సంఘటనలఘర్షణకూడా లేకపోలేదు. కాని పాత్రలకు ప్రాణం లేదు. అవి చలించవు. నాటకకర్త నిర్దేశించిన పనులుచేసి, తిరిగి తమ యధాస్థానంలో నిలబడతాయి. నాటక ప్రారంభంలో పాత్రల మనస్తత్వాలు ఎటువంటివో తుదిని అంతే. పాశ్చాత్యుల ఇతివృత్తాలు తీసుకొని తెలుగుదనం పోయటానికి ప్రయత్నాలు చేయడంవల్ల ఫలితం, ఇది.

ఇటువంటి నాటకాన్ని, పాత్రలను స్వీకరించి, రాజారావు బృందం వాటికి ప్రాణాలు పోసింది. నేటి సాంఘిక వ్యవస్థలో అంతర్గతమై, క్షణక్షణం తల చూపుతూవున్న 'భయం' అనే భావానికి శ్రీ జి. రాజారావు, ఆయన అనుయాయులు ప్రాణం పోశారు. 'ప్రొప్రయిటర్' పాత్ర ధారణలో నటన అతిశయించకుండా నటించిన శ్రీ రాజారావు నటనాసామర్థ్యానికి నేను నివాళు లందచేస్తున్నాను. మిగిలిన పాత్రధారులుకూడా ప్రశంసనీయంగా నటించారు. ప్రధానంగా పిచ్చిదానివేషంలో కుమారి లక్ష్మి. నటన అత్యద్భుతం. కేషియర్ గా శ్రీ నాగేంద్రజీ నటన బాగుంది. ముసలయ్యగా శ్రీ వెంకటరావు చక్కగా నటించారు. మిగిలినవారు శ్రీయుతులు అంకరాజు శంకర్రావు, సత్యనారాయణ, వై. సత్యనారాయణప్రభృతులు కూడా బాగా నటించారు.


'భయం' నాటక ప్రస్తావన ముగించే ముందు ఒకటి రెండు విషయాలు. భయం నేటి సాంఘిక వ్యవస్థకు చిహ్నమాత్రంగా వ్యక్తీకరించారు రచయిత. దుష్టశిక్షణ, శిష్టరక్షణచేస్తూ పరిపాలించేభగవంతుడిలో విశ్వాసం ఈరచనాదృక్పథానికి విరుద్ధం. ఇదేవిధంగా నక్షత్రాల పరిస్థితులనుబట్టి, చలనాన్నిబట్టి మానవుల జీవిత చరిత్రలు తయారవుతాయన్న విశ్వాసం కూడా. నాయకురాలు గర్భవతి ఐన విషయం జ్యోతిష ప్రభావంవల్ల కేషియర్ బయట పెడతాడు. రచయితకి, ప్రేక్షకులకి జ్యోతిష శాస్త్రంలో విశ్వాసం ఉందా అన్నది వేరే విషయం. ఈ పాత్రవల్ల నాటకంలో వ్యక్తం కావలసిన జీవితసత్యం పునాదులతో కూలిపోయిందని రచయిత ఎలా గ్రహించలేకపోయాడు?

నాటకం జీవితానికి ప్రతిబింబంగా మనం స్వీకరించినా, జీవితంలోని అనవసర పాత్రలను, సంఘటనలను నాటకంలో ప్రవేశపెట్టడంవల్ల నాటకం కళాఖండంగా నిలవకుండా పోతుంది. 'పి. ఏ.' పాత్ర నాటక కథాగమనానికి అనవసరం. ఈ విషయంలో చర్చకు స్వస్తిచెప్పి, ప్రదర్శనలో 'పి. ఏ.' పాత్రను పరిశీలిద్దాం. ఈ పాత్ర ప్రొప్రయిటర్ పాత్రకి ప్రతిబింబంగా చిత్రించడంలో ప్రయోక్త పాత్ర ధారునికి అన్యాయం చేశారనిపిస్తుంది. ఇంగ్లీషులో '[illegible]' అంటారే ఆ విధంగా చిత్రిస్తే ఇంకా బాగుండేది. ఆ పాత్ర ధరించిన శ్రీ పట్టాభి సునాయాస గమనంవల్ల, నటన వెనక దాగివున్న పరిశ్రమ గోచరించకుండా నటించడంవల్ల ప్రేక్షకుల మన్ననల నందుకొన్నారు.

'పౌరాణిక నాటకం అభివృద్ధికి సిద్ధాంతాలు అడ్డం తగులుతూంటే, సిద్ధాంతాలతో సంబంధం లేకుండా నటించి, పౌరాణిక నటీనటులు అసంతృప్తి కలిగిస్తున్నారు. పద్యం చదవడంలో మాధుర్యాన్ని ఆనందించడానికి ప్రేక్షకులు గుమిగూడుతున్నారు. పద్యాలు మినహాయించి, ప్రదర్శన విషయంలో నటీనటులు ఎంత అశ్రద్ధ కనపరుస్తున్నారంటే, 'పాండవోద్యోగ విజయాల' నాటకంలో కృష్ణుడిని ఇటు కర్ణుడు అటు దుర్యోధనుడు కట్టివేస్తూంటే, ఆ ప్రాటిని మనోనేత్రాలతో ఊహించుకోవలసిన దుర్గతి ప్రేక్షకులకు పట్టింది. ఈ బాధలన్నీ ఉన్నా, 16, 18 వ తేదీలలో ప్రదర్శించిన నాటకాలలో శ్రీ కృష్ణుడిగా శ్రీ పీసుపాటి నరసింహామూర్తి పద్య పఠనంలోను, విలాసంలోను ప్రతిభ ప్రదర్శించారు. వాక్య పఠనంలో వేగాన్ని తగ్గిస్తే వీరి నటన ఉత్తమ స్థాయికి చేరుకొంటుంది. వయస్సు మళ్ళినా, శక్తి సామర్థ్యాలు తగ్గలేదని నిరూపించారు. అర్జునుడుగా శ్రీ పులిపాటి వెంకటేశ్వరులు, కర్ణుడుగా శ్రీ మల్లాది సూర్యనారాయణ, దుర్యోధనుడుగా శ్రీ పెమ్మారి శేషగిరిరావు చక్కగా నటించారు. ధృతరాష్ట్ర పాత్రధారి శ్రీ ఆంజనేయులు; చిత్రరేఖ. సుభద్ర, ద్రౌపతి పాత్రలు ధరించిన శ్రీమతి సరస్వతి ఉచితరీతిని నటించారు. గయ పాత్రను హాస్య ప్రధాన పాత్రగా చిత్రించడంవల్ల, ఆ పాత్రకు రాణింపు లేకపోయింది. నట పితామహుడుగా పేరు గాంచిన శ్రీ అద్దంకికి విలువ కట్టడానికి నేను సమర్థుడను కాను. కాని గయోపాఖ్యాన ప్రదర్శనలో వారు ప్రదర్శించిన నటనాసామర్థ్యం పాండవోద్యోగ విజయాలలో కనపడలేదని మాత్రం చెప్పగలను.

ఆధునిక నాటకాలలో మనం పొంద దలచుకున్నవన్నీ పౌరాణిక నాటకాలలో కూడా కనపడాలని మనం కోరటం ప్రయోజనం లేదు. కాని "రాఘవాచారిగారు మళ్ళీ ఒక జన్మమెత్తి, పౌరాణిక నాటకాల పునరుద్ధరించి, ఆంధ్రుల ప్రత్యేకతను నిలబెడితే ఎంత బాగుండును?" అనిపిస్తుంది. అలా అనుకోడం వ్యర్థమే కదా! ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad



ప్లాట్‌ఫారం చదువు

ఫొటో: జి. రామమూర్తి—తంజావూరు.

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

